దేశిశాఖలోని వ్యాకరణములు - అనఁగా తెనుఁగున రచితములైనవి, కాలనిర్ణయ విషయమున చిక్కులులేక నిర్ధారితములై యున్నవి. మఱియుఁ బ్రాచీనాంధ్ర భాషాలక్షణములను స్పష్టముగాఁ దెలుపుచున్నవి. ఆ వ్యాకరణములలో నిరూపితములైన, భాషా సంప్రదాయములు ప్రాచీనకవి ప్రయోగములతో సమన్వయముఁ జెందుచున్నవి.

మార్గపద్ధతి ననుసరించిన వ్యాకరణములు - అనఁగా సంస్కృత భాషలో వ్రాయబడిన శాఖలో ప్రధానములైనవి, మొదటి రెండు గ్రంథములునైయున్నవి. అవి "ఆంధ్రశబ్ద చింతామణి," "అధర్వణ కారికావళి" అనునవి. ఈ రెండింటిని గూర్చియు తొలినుండి వివాదములే! వాని నీ క్రిందిరీతి వివరింపనగును.

౧. గ్రంథకర్తృత్వము.

౨. కాలనిర్ణయము.

3. గ్రంథస్థ విషయవిమర్శ.

గ్రంథ కర్తృత్వము.

మార్గపద్ధతి ననుసరించి వ్రాయఁబడిన పై వ్యాకరణములు క్రీ. శ. 1600 ప్రాంతమునకు ముందుఁబుట్టిన తెలుఁగు వ్యాకరణ గ్రంథముల యందుగాని, ప్రసిద్ధములగు, నులక్షణసారాది లక్షణగ్రంథముల యందుగాని, వీని ప్రస్తుతియే గానరాదు. ఏ లక్షణకర్తయు వీని నుదాహరింపలేదు. 1600 ప్రాంతములకు ముందుగా వెలసిన రాఘవపాండవీయ హరిశ్చంద్ర నలోపాఖ్యాన వ్యాఖ్యానముల యందు కవి ప్రయోగములు సమర్థింపవలసి వచ్చినపుడు తెలుఁగుభాషలో రచితమైన వ్యాకరణ గ్రంథ

ములు పేర్కొనబడినవిగాని సంస్కృతములో రచితములైన తెలుగు వ్యాకరణములు పేర్కొనబడి యుండలేదు.

ఇక గ్రంథకర్తృత్వ విషయము వివరింతును. ఆంధ్రశబ్దచింతామణి ఇది యెనుబది రెండార్యావృత్తముల లఘుకృతి. ఇందు 1. సంజ్ఞా 2. సంధి 3. అజంత 4. హలంత 5. క్రియాపరిచ్ఛేదములను నైదు విభాగములు గలవు. ప్రతి పరిచ్ఛేదాంతమున

> "ఇతి శ్రీ సకలభాషా వాగనుశాసన నన్నయభట్ట విరచితాంధ్ర శబ్దచింతామణౌ ప్రథమ పరిచ్ఛేదః"[1]

అను గద్య కలదు. మహాభారత కవిత్రయములో ప్రథముఁడగు నన్నయ భట్టారకుఁడే, చింతామణిని రచియించెనని వాదించువారిలో [1]ప్రధానుల కిదియే ముఖ్యాధారము. పై గద్యయందుగల "వాగనుశాసన" పదమును భారతమందున్న "శబ్దశాసన" పదమును సమానార్థకములును, పర్యాయ పదములును కావున, రెండింటికి కర్త యొకఁడే యనియు, మఱియు శబ్ద శాసనుఁడనునది యొక బిరుదమనియు నన్నయ కర్తృత్వవాదు లిట్లు వ్రాసిరి.

> "సరస కవితా సామ్రాజ్య పట్టభద్రుండును, "శబ్దశాసన బిరుద" విభూషితుండును నగు నన్నయ భట్టారకుండు"

> "చింతామణి రూపమున నట్టి నియమములను వెల్లడించుటచేతనే యాతఁడు "శబ్దశాసన బిరుద" భూషితుండయ్యెనని చెప్పుటకు సందియము లేదు."

> నన్నయభట్టారకుఁడు తన భారత భాగరచనమునకు ముందే యాంధ్ర శబ్ద చింతామణిని రచించి "శబ్దశాసన బిరుదము" ను గాంచెను.

---

1. వీరు బ్రహ్మశ్రీయుత కళాప్రపూర్ణ బిరుదుల చిన వీరాస్వామి శాస్త్రుల వారు.

సీ. తపకుల బ్రాహ్మణు ననురక్తు నవిరళ
జపహోమ తత్పరు విపుల శబ్ద
శాసను సంహితాభ్యాసు (భార ఆది. ౧. ౯. ప.)
(చింతామణి విషయపరిశోధనము పుటలు. 1, 2, 3)

శబ్దశాసనుఁడనునది నన్నయభట్టునకు బిరుదము అను నిర్ణయము నిరాధారమేగాక, యీ క్రింది యుపపత్తుచేత నప్రామాణికమునై యున్నది.

1. కవులు తమబిరుదములను నాశ్వాసాంత గద్యలయందు చెప్పుకొనుట యాంధ్రకవితా సంప్రదాయము. తెలుఁగున నన్నిచోడ, తిక్కన, కేతన, శ్రీనాథ, పెద్దనాది మహాకవులందఱు నట్లు గద్యల యందు నియతముగ తమ బిరుదమునుదెల్పిరి. భారతమున 'శబ్దశాసన' పదమాశ్వాసాంత గద్యయందు లేదు. (ఇది సకలజన విసుత నన్నయభట్ట ప్రణీతంబైన మహాభారతంబున అని మాత్రమే గద్యకలదు.) తన్ను గూర్చి చెప్పుకొనిన సందర్భమున నన్నయ "కులబ్రాహ్మణుఁడు; అను రక్తుఁడు జపహోమతత్పరుఁడు" అని వివరించుచు నా వెనుక "శబ్దశాసనుఁడు, సంహితాభ్యాసుఁడు" అను విశేషణములను దెలిపియున్నాఁడు. కావున శబ్దశాసనుఁడనునది విశేషణ వాచకమేగాని బిరుదవాచకము కాదు.

2. నన్నయ కీశబ్దశాసనుఁడను బిరుదమున్నట్లుగా కవిత్రయము వారిలో తిక్కన ఎఱ్ఱనలుగాని, కేతన, మారనలుగాని, శ్రీనాథయుగము నందలి కవులుగాని, పెద్దనాది కవులుగాని, వేయేల? క్రీ. శ. 1650 ప్రాంతము వఱకు కవులెవ్వరునుగాని, వ్యాకరణ రచయితలుగాని లక్షణ గ్రంథకర్తలుగాని పేర్కొన లేదు.

3. చింతామణియందున్న వాగనుశాసన పదము, భారత మందున్న శబ్దశాసన పదము, బిరుదవాచకమైన యెడల బిరుదములకు పర్యాయపదము లుండుట భాషాసంప్రదాయ విరుద్ధము.

4. నన్నయభట్టునకు 'వాగనుశాసనుఁడు' అన్న యపర నామము క్రీ. శ. 1572 ప్రాంతమున రచితమైన వసుచరిత్రయందు తొలుత

"మహిమున్ వాగనుశాసనుండు సృజియింపన్" అను పద్యమున గానవచ్చుచున్నది. అంతకుముందు "వాగనుశాసనుడు" అను పదమే వాఙ్మయ ప్రపంచమున గన్పట్టలేదు. కావున వాగను శాసనుడగు నన్నయభట్టు క్రీ. శ. 1600 ప్రాంతమునకు తదుపరి వాడగుచున్నాడు. శబ్దశాసనుడగు నన్నయ క్రీ. శ. 1050 ప్రాంతమువాడగుచున్నాడు.

5. పై యుపపత్తులను[1] బట్టి ఆంధ్రశబ్ద శబ్దచింతామణి రచనము క్రీ. శ. 1600 ప్రాంతమునకు పెనుక రచితమై భారత రచనాప్రారంభకుడగు పదునొండశతాబ్ది నన్నయభట్టారకునకు కర్తృత్వమారోపితమైనది కాని యాతని కృతముకాదు.

2. బాలసరస్వతి టీక

ఎలకూచి బాలసరస్వతి (ఆతని పేరు వేంకటకృష్ణయ్య[2]) చింతామణికి తెలుగున నొక టీక రచించెను. దానికి బాలసర్వతీయ మని పేరు ఆ రచనా కాలము క్రీ. శ. 1608 ప్రాంతమని అప్పకవి చెప్పియున్నాడు. ఈ టీకకు ముందునను, పెనుకను పద్యములు గలవు. బాలసరస్వతి యొక్క చింతామణి టీకా రచనము సందేహాములఁ కెడమిచ్చుచున్నది, బాల సరస్వతి యీ గ్రంథావతారికలో తాను కొముదీనాటకము, భాషావివరణము. బొహోటము చంద్రికాపరిణయము, వామనపురాణము, భ్రమర గీతలు రాఘవ యాదవపాండవీయము అను కృతులు రచించినట్లుగా నీ క్రిందిరీతిని చెప్పికొనియున్నాడు.

---

1. ఈ విషయమునుగూర్చి యింతకన్నను విపులముగా నారచించిన తెలుగు కవుల చరిత్ర – నన్నయభట్టు వ్యాకరణము అను శీర్షికక్రింద (136 – 143) పుటలలో జర్చించితిని. అది మదరాసు విశ్వవిద్యాలయ ప్రకటితము. (ముద్రణము 1953, పున ర్ముద్రణము 1956)

2. ఈ పేరు, ముద్రితప్రతులందు లేదు. ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగార ప్రతులలో గలదు. సంఖ్య 1248. "వేంకటకృష్ణ యాఖ్యుండనే నాంధ్రశబ్ద చింతామణి తెలిగించెద"

సీ. భాస్యాదికగ్రంథ పరిచయోదాత్తుఁడఁ
గౌముదీనాటక కావ్యకవిని
భాషావివరణాఖ్య భవ్యశాస్త్ర కర్తుండ
బాహాటస్థాన నిబంధనుండఁ
జంద్రాపరిణయాది సత్కృతిష్టను
దీప్తవామన పురాణప్రబంధ
భ్రామరగీత ప్రబంధౌఘ కర్తను
దక్షిణ కాళికా (తంత్ర) చణుఁడఁ

గీ. ప్రకట యాదవరాఘవ పాండవీయ
నాటకశ్లేష కవితాప్రణాయకుండ
నలఘు కౌండిన్యగోత్రుండ నఖిలసుకవి
తా స్వతంత్రుండ బహుకళాధరుఁడ నేను

దీనిని బట్టి పై గ్రంథములు రచించిన తరువాతనే, ఆంధ్రశబ్ద చింతామణీ టీక రచించినటుల స్పష్టము. వాస్తవిక స్థితి యిట్లుండగా, బాల సరస్వతియే తన చంద్రికాపరిణయమునను యాదవ రాఘవపాండవీయమునను నెట్లు వ్రాసికొనెనో చూడుఁడు.

[1]చంద్రికా పరిణయమున – గ్రంథావతారిక

సీ. కడుఁజాలి చెప్పెద కార్తికేయాభ్యుద
యాది కావ్యములు గుణాధికములు
సల్పితిఁ దగ "నాంధ్రశబ్ద చింతామణీ
వ్యాఖ్యాన" మఖిల బుధానుమతము
చెలువుగఁ జెలుఁగునేసితి వామనపురాణ
బాహాటాది మహాప్రబంధ చయము
లాచరించితి.....

---

1. చంద్రికాపరిణయ ముద్రితము. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున నసమగ్రప్రతి (అవతారికాదికతో నున్నది) యొకటియు, ఆంధ్రసాహిత్య పరిషత్కార్యాలయమున నొకప్రతియు గలదు.

గీ. .....షడ్భాషావిభూషణ నామ
శాస్త్రములు రంగశాయిది సంజ్ఞికంబు ''

ఆంధ్ర శబ్దచింతామణి వ్యాఖ్యలో తానంతకుముందు రచించితినని చెప్పిన చంద్రికాపరిణయమున చింతామణి వ్యాఖ్య ప్రవక్తి యెందునకు గలిగినది దురూహ్యముగ నున్నది.

[1]రాఘవయాదవ పాండవీయమున

వీ కవి సమీహిత రంగశాయిదీనామ నా
టక విధానప్రతిష్టా ఘనుండ
పారపారస్య సచ్చంద్రికా పరిణయ
ప్రముఖ శతాగ్ర ప్రబంధకర్త
'' నాంధ్ర చింతామణీ '' వ్యాఖ్యాన భాసవి
వరణాది బహుతంత్ర కరణ చణుండ
వేదశాస్త్ర పురాణ వివిధసంగీత సా
హిత్యాది విద్యోప బృంహణుండ

గీ. ననఘు కౌండిన్యగోత్రుండ హరిపదాబ్జ
భక్తిశీలుండ నెలకూచి వైరవార్య
కృష్ణదేవు తనూజుండ నే విచిత్ర
కావ్యమొక్కటి నిర్మింప గాఁగడంగి

అని ఆంధ్ర శబ్దచింతామణి వ్యాఖ్యను వేరొక్కన్నాడు. చింతామణీ వ్యాఖ్యానమున రాఘవయాదవ పాండవీయము, నంతకుముందు రచించినట్లు చూపితిని. ఏకవియు తన గ్రంథ రచనా సందర్భములను, పూర్వాపరములను నింత యసందర్భముగాఁ దెలుపలేదు. ఇంతకు బాల సరస్వతి యాంధ్ర శబ్దచింతామణి వ్యాఖ్య రచించిన కాలమేదియో తెలియదు. చింతామణిలో వేరొక్కన్న గ్రంథములకు ముందుగానది రచితమైనదని యూహింతమన్న ఆ వేరొక్కన్న గ్రంథములలో చింతా

1. ఇది తెలుఁగున గల త్ర్యర్థి (మూఁడర్థములు) కావ్యములలో మొదటిది. ఆ ముద్రిత ము. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములో నున్నది. సంఖ్య. 687.

మణి వాఖ్యప్రవక్త యెట్లు వచ్చినది? లేక తక్కిన రచనములన్నియు చింతామణి వ్యాఖ్యతో సమకాలికములా? అంతయు నానుమానికమే; నందిగ్ధమే! [1]బాలసరస్వతీయమునకు వివుల పీఠికను వెలయించి ఆంధ్రశబ్ద చింతామణి నన్నయకృతమను సిద్ధాంతమును నిలువఁబెట్టుటకు దీక్షవహించిన వర్ధులవారింత ముఖ్యమగు గ్రంథరచనా సందర్భమును నెవ్వటను తలపెట్టలేదు. సంస్కృతములో వ్రాయఁబడిన యాంధ్రవ్యాకరణముల స్థితిగతులను దెలుపుట కెంతగా వ్రాయవలసి వచ్చినది.

అధర్వణ కారికావళి

ఇది ప్రాచీనాంధ్రకవులలో పండ్రెండవ శతాబ్దినాటి వాఁడును తెలుఁగున భారత రచనము కావించినవాడునునగు నధర్వణుని పేర నారోపితమైనది. ఈ గ్రంథమున విశేషమేమనఁగా, కారికావళీ గ్రంథమంతయుఁ బూర్తిగ లభింపలేదట! అయిన నిది నన్నయభట్ట విరచిత ఆంధ్ర శబ్దచింతామణికి వివరణగ్రంథమనియు యందులేని విశేషలక్షణములను దెలుపునని, నన్నయ ప్రథమాచార్యుఁడనియు, అధర్వణుఁడు ద్వితీయాచార్యుఁడని "అధర్వణ కారికావళీ విమర్శనము" నందు సిద్ధాంతీకరింపబడినది. మఱియు నందే యధర్వణకారికావళియను గ్రంథము ప్రత్యేకముగా నుపలబ్ధముకాలేదయు క్రీ. శ. 1750 ప్రాంతమున నహోబలపతి రచియించిన యహోబలపండితీయమునుండియే వానిని సంగ్రహింప వలయుననియు నట్లు సంగ్రహింపఁబడిన కారికలకే, కవిజనమండనమను వ్యాఖ్య రచియింపఁబడినదనియు స్పష్టముగాఁగలదు. కాని యాంధ్ర శబ్దచింతామణికి నధర్వణకారికావళి శేషగ్రంథమేయైన యెడల, నది ప్రచారములోనే నున్న యెడల, నన్నయాధర్వణులగు తరువాతివాఁడును, నాంధ్రశబ్ద చింతామణికిఁ దొలుత వ్యాఖ్యవ్రాసిన బాలసరస్వతి కర్వధణ కారికలనుఁగూర్చి తెలియవలయునుగదా! చింతామణ్య ధర్వణకారికల పరస్పరసంబంధమాతనికి గోచరించినదని పై గ్రంథ [2]పీఠికాకారులు

---

1. బాలసరస్వతీయము – వావిళ్ల ముద్రణము. 1931.

2. పీఠికాకారులు :– వర్ధుల చిన సీతారామస్వామి శాస్త్రులుగారు. వావిళ్ల ముద్రణము. 1955.

నిరూపింపఁగలరా? ఇఁక నథర్వణకారికల యందలి లక్షణము లీ గ్రంథము పదునాఱవ శతాబ్దితర్వాత రచితమైనట్లు తెలుపుచున్నవి. అథర్వణుఁడు "శ్లేషేనఖండ నిర్బంధోశ్లేషం కుత్ర చిన్మతమ్" అని శ్లేషకావ్యములలో సబంధుక నిర్బంధుక ప్రాసమైత్రి నంగీకరించినాఁడు. ఇట్టి ప్రయోగము తొలుత పింగళిసూరన రాఘవపాండవీయమునఁ గాన వచ్చుచున్నది గావున, నీ లక్షణమును సమర్థించిన యథర్వణ కారికావళి పదునాఱవ శతాబ్దినాఁటిది యగుచున్నది.

[1]అప్పకవీయము

ఇది యాంధ్రశబ్ద చింతామణికి గద్యపద్యమయ వివరణగ్రంథము. కాకునూరి యప్పకవి రచితము. గ్రంథరచనా కాలము - క్రీ. శ. 1656. ఇది యైదాశ్వాసముల గ్రంథము. చింతామణియందలి సంజ్ఞానంధి పరి చ్ఛేదములు రెండింటికిమాత్రమే యిందు వివరణము గలదు. ఆంధ్రశబ్ద చింతామణి, నన్నయభట్టారక కృతమను కృతకవాదమును ప్రచారము లోనికి దెచ్చినవాఁడప్పకవి. సంస్కృత మూలగ్రంథరచనకు, నొక పెద్దకథ కల్పించినాఁడు. చింతామణిలోని భాషాలక్షణములకు, నన్నయ భారత భాషాలక్షణములకు విరుద్ధమగు పట్టుల, కృతకమగు చింతామణి భాషా లక్షణముల ననుసరించి, భారత పాఠములను దిద్ది, ప్రాచీనాంధ్ర భాషా లక్షణ సంప్రదాయమును మఱుఁగుపఱచి యున్నాఁడు. ఇందు ఛందో విషయము విపులముగ నుండుటచేతను, బహుళప్రచారము బడయుట చేతను, చింతామణి నన్నయకృతమను వారి వాదమునకుఁ జాలవఱకుఁ దోడ్పడినది. ఈ గ్రంథమునందలి విషయము లీవెనుకజరిగిన భాషాపరి శోధన మూలమున, ప్రాచీనాంధ్ర శైవ కావ్యపరిష్కరణముల మూల మునను పరాస్తములైనవి.

---

1. అప్పకవీయమునకు క్రీ. శ. 1859 నుండి ముద్రితప్రతులు గలవు. దీనిని తొలుత పరిష్కరించి ముద్రించినవారు, పరవస్తు చిన్నయసూరి విద్యాంకులగు శ్రీశేకము రామానుజసూరిగారు. వీరు చిన్నయసూరి వెనుక, చెన్నపురి రాజధాని కళాశాలలో నాంధ్రపండితపదవి నధిష్ఠించినవారు. శ్రీశేకమువారి ముద్రణమునుగూర్చి కే. శే. గిడుగు రామమూర్తి పంతులుగారు వ్రాసిన అప్పకవీయ విమర్శనమునఁ జూడనగును.

[1]అహోబల పండితీయము

గాలి నరనయ్యయను పండితుఁడాంధ్రశబ్ద చింతామణికి బృహత్ వ్యాఖ్యరచించి, తన నామధేయముగూడ బృహద్రూపమున వెలయవలె ననని (గాలి - ప్రభంజనము నరనయ్య - అహోబలపతి) ప్రభంజనము అహోబలపతిగా సంస్కృతీకరించి యున్నాఁడు. తానభినవ భట్ట చార్యుఁడనని ప్రకటించుకొన్నాఁడు. అప్పకవి తెలుఁగులో నాంధ్రశబ్ద చింతామణి యుత్పత్తినిఁగూర్చి చెప్పిన కథయంతయు సంస్కృతీకరించి యున్నాఁడు. దీనికి సమగ్రమగు తెలుఁగు వ్యాఖ్యానము లేకపోవుటచేత దీనినిగూర్చి పరిశోధనముచేసిన యొకరిద్దఱికిది, నన్నయ చింతామణిని రచించెనను వాగమునకు నాలంబమైనది.

[2]బాలవ్యాకరణము

నన్నయ భారత రచనాకాలమునకు వెనుక నై దాఱువందల యేండ్ల పిమ్మట రచితమై, నన్నయకారోపితమైన యాంధ్రశబ్ద చింతా

---

1. అహోబల పండితీయము 'మంజువాణి' అను పత్రికలో క్రీ. శ. 1908 లో ముద్రితమైనది. దానికి తెనుగు వ్యాఖ్యానము రచించినవారు కే. శే. కొంకిభద్రాద్రి రామశాస్త్రులుగారు. ఈసంస్కృత ముద్రణము శాకపోయినను, సంపూర్ణముగ తెలుఁగు వ్యాఖ్యానముతో ముద్రితమైన కారణముచేత నిదియే ప్రచారమునందినది. ఆ కాలమునసే విజయనగరమున 'శ్రీపాహిత్రి' అను పత్రికయందు సుప్రసిద్ధ వైయాకరణులు కే. శే. శ్రీపేరి కాశీనాథశాస్త్రులవారిచేత పరిష్కృతమైన అహోబల పండితీయము కొంతభాగము ప్రకటితమైనది. వారిచే పరిష్కృతమైన గ్రంథమును మనమీ నాఁడు సంపాదింపవలసి యున్నది. నేఁడాంధ్ర విశ్వకళాపరిషత్తువారి యహోబల పండితీయమును సుపరిష్కృతముగ వెలయింప నున్నారని తెలియవచ్చెడివి. అట్లయిన దేశమునందు లభ్యమగు ప్రతులన్నింటిని సేకరించి, పాఠపరిశీలనము గావించుట వారి పరమధర్మము.

2. బాలవ్యాకరణము తొలుత క్రీ. శ. 1858 లో ప్రకటితమైనది. దానికి చిన్న యమూరిగారి సమకాలికులగు కే. శే. వింజమూరి వేంకట కృష్ణమాచార్యులవారు వ్యాఖ్యానము వ్రాయ నుద్యమించిరి. కాని వారు క్రీ. శ. 1865 లో కీర్తిశేషులైరి. ఆ పెనుక నేఁబదేండ్లకు కే. శే. కల్లూరి వేంకటరామశాస్త్రిగారి సుస్థార ప్రకాశిక, వెలసినది. క్రీ.శ. 1937 కే. శే. దూసి రామమూర్తిశాస్త్రిగారి బాలవ్యాకరణ సారస్య సర్వస్వదీపిక ప్రకటితమైనది. ప్రసిద్ధ విద్వాంసులు శ్రీ బుఱ్ఱు వేంకటరమణయ్య

మణి, భారతాంధ్రీ కర్తయగు నన్నయయే రచించెనను వమ్మకము గల వాఁడగుటచేత చిన్నయసూరి చింతామణి ననుసరించి బాలవ్యాకరణము రచించెను. కాని, చిన్నయసూరి యూధారముగా గ్రహించిన చింతామణి భారతకర్తయగు నన్నయరచితము కాకపోవుటచేత, బాలవ్యాకరణము ప్రాచీన భాషాసంప్రదాయములనే కాక, కవిత్రయ, శ్రీనాథాది మహాకవుల భాషాసంప్రదాయములను చారిత్రక రీతిని తెలిసికొనుటకు ననుపయోగమైనది. మార్గపద్ధతిని రచితమైన సంస్కృత వ్యాకరణముల యందే చిన్నయసూరి పరిశ్రమ చేసెను. కాని, పండ్రెండవ శతాబ్దినుండి తెలుఁగులో రచితములై సజీవమగు భాషాసంప్రదాయములను, లక్షణములను దెలుపు నాంధ్రభాషాభూషణాది వ్యాకరణములను, లక్షణ గ్రంథములను బరిశీలింపకయే వ్యాకరణరచన గావించుటచేత భాషాపరిణామ క్రమమునుఁగూర్చి పరిశ్రమ చేయుటకంతకన్న సుపయోగకరము కాలేదు. సంస్కృతమున సిద్ధాంత కౌముదివలె, తెలుఁగుభాషకుఁ దత్తుల్యమగు వ్యాకరణమును నిర్మించుటచేత బాలవ్యాకరణము తెలుఁగు భాషాసంప్రదాయము లెఱుఁగని పండితులకు పరమప్రమాణమైనది.

దీనిపై వ్యాఖ్యానములు, – కల్లూరి – దూసి – బులుసు – వారలవి గలవు. అవి యన్నియు మార్గసాహితికిఁ జెందినవియే. కాని వాని యన్నింటికన్న మించినది వఝులవారి "ఆంధ్ర వ్యాకరణ సంహితా సర్వస్వము." వాని వివరములు ముందుపుటలో నీయఁబడినవి.

గారు దీని కొక సమీచీనమగు టీక రచియించియున్నారు. పైనుదాహరించిన 'ప్రకాశిక', 'పేటిక' చిన్నయసూరి బాలవ్యాకరణ విశేషములను సరిగా తెలుప లేదని కళాప్రపూర్ణ వఝుల చిన సీతారామస్వామి శాస్త్రిగారు "ఆంధ్ర వ్యాకరణ సంహితాసర్వస్వము" అను మహావ్యాఖ్యానగ్రంథము రచించిరి. ప్రకాశిక, పేటికలు రెండును రెండు భిన్నపథములను ద్రొక్కఁగా "మూరిణాశ్వస్తృతీయపంథా" అను న్యాయమున సర్వస్వకర్తలు మూఁడవమార్గముఁ ద్రొక్కిరి. అందుచే నిదియును విమర్శనకు నవకాశమొసగినది. బాలవ్యాకరణమునకు పరియైన వ్యాఖ్యానము లేదని సారాంశము.

పై విషయములు బరిశీలించిన పదునాఱవ శతాబ్దినుండి యిట్టి వానినిఁగూర్చి ప్రచారము జరిగినదని గ్రహింపనగును.

కాలనిర్ణయ విషయము-పై వివరములలో కాలనిర్ణయాదికములు సృష్టమైనవి గాన దీనిఁగూర్చి చర్చ యనవసరము.

గ్రంథస్థ విషయవిమర్శ

ఇఁక గ్రంథస్థ విషయములు కూలంకషముగఁ బరిశీలించిన, సంస్కృత భాషలోనున్న తెలుఁగు వ్యాకరణములు - ఆంధ్రశబ్ద చింతామణియు నధర్వణ కారికలును, నన్నయా ధర్వణులు రచియింపలేదను నభిప్రాయమే దృఢమగునని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

౧. ఈ రెండింటియందు, భాషకు నేటివఱకు నిత్యవ్యవహారములో నున్న "తెలుఁగు" అను పదముగాని, "తెనుగు" అను పదముగాని ప్రయుక్తము కాలేదు.

వికృతి

ఈ రెండింటి యందు, తెలుఁగునకు బదులుగా, "వికృతి" యని పేరున్నది. ఈ "వికృతి" పదమును పై రెండు వ్యాకరణ గ్రంథములు ప్రచారమునందిన వెనుకనైన, తెలుఁగు లక్షణగ్రంథ కర్తలుగాని, కవులుగాని భాషాపరముగ వాడియుండలేదు. క్రీ. శ. 1670 ప్రాంతమున గణపవరపు వేంకటకవి రచించిన "అంధ్రకౌముది" యందీ 'వికృతి' పదములేదు.

క్రీ. శ. 1740 లో రచితమైన కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణ సార సంగ్రహమున - చింతామణి సూత్రములుదాహృతములైనను "తెలుఁగునకు మున్ను లక్షణంబులు మహాకవీశ్వరులు పెక్కు రచియించి యిడిరి" అని తెలుఁగు పదమునే భాషకుపయోగించి యున్నాఁడు.

క్రీ. శ. 1760 లో రచితమైన - కస్తూరి రంగకవి అనందరంగ రాట్ ఛందమున 'వికృతి' పదము లేనేలేదు.

చిన్నయసూరికి బాలవ్యాకరణ రచనమునకు (క్రీ. శ. 1858) ముందుపుట్టిన తెలుఁగు [1]వ్యాకరణములో వికృతి పదమే ప్రయుక్తము కాలేదు.

1. పట్టాభిరామ పండితీయము (క్రీ. శ. 1820)	వేదము పట్టాభిరామశాస్త్రి
2. ప్రశ్నోత్తరాంధ్ర వ్యాకరణము (క్రీ. శ. 1834)	పుదూరి సీతారామశాస్త్రి
3. తెనుఁగు వ్యాకరణము (క్రీ. శ. 1836)	రావిపాటి గురుమూర్తి
4. తెనుఁగు వ్యాకరణము (క్రీ. శ. 1856)	శేషయ్యశాస్త్రి
5. లఘు వ్యాకరణము (క్రీ. శ. 1857)	వేదము వేంకటరమణశాస్త్రి

ఆంధ్రభాషలో నే కావ్యమునందుగాని, ఏ వ్యాకరణ చ్ఛందో లక్షణములనుగాని గానరాని "వికృతి" పదమును ప్రచారమునకుఁ దెచ్చిన చింతామణ్యధర్వణ కారికావళియుఁ దదనుయాయులగు బాల వ్యాకరణాది గ్రంథములును నెట్టి యవ్యవస్థకుఁ బాల్పడినవో తెలుపు చున్నాను.

చింతామణి

వికృతిపదము :

1. లోకే బహుమన్యంతే వైకృత కావ్యాని చాన్యదపహాయ (సంజ్ఞా. 5)

ఇచట "వైకృత కావ్యాని" అనఁగా న్వదేశ భాషాకావ్యములని వ్యాఖ్యాత – ఆంధ్ర భాషామయాని – అని అహోబలపతి – ఆంధ్రభాషా మయ కావ్యములని – వర్ణులవారు. కాగా నీ సూత్రార్థము ననుసరించి, వికృతి = ఆంధ్రభాషయని యర్థము. ఆంధ్రభాష యనఁగా తత్సమ తద్భవ దేశ్యగ్రామ్య విభాగములగల భాషయనుట నిర్వివాదము.

---

1. ఈ వ్యాకరణము లన్నింటిని సంపాదించి వావిళ్ల వారికీయఁగా వారు వానినన్నింటిని చక్కఁని పీఠికలతో తిరిగి ముద్రించిరి. ఆయా వ్యాకరణముల క్రింద నీయఁబడిన సంవత్సరముల ప్రథమముద్రణ కాలముఁ దెలుపును.

2. ఆద్యప్రకృతి ప్రకృతిశ్చాద్యే ఏపాతయోద్భవే ద్వికృతిః (సంజ్ఞా. 12)

ఇచట వ్యాఖ్యాత, "వికృతిః - వికారముగా, భవేత్ అగును" అని వ్రాసియున్నాఁడు. అనగా నీ యాంధ్రభాషలోఁ జేరిన తత్సమ తద్భవములు సంస్కృత ప్రాకృతముల వలనఁ బుట్టినవి యని యర్థము. వికారమును బొందిన శబ్దములు తద్భవములే కాపున వికృతి యనఁగా నిచ్చట 'తద్భవము' అనుసర్థము చెప్పక తప్పదు.

3. "నవికృతిశబ్దాత్పరతః సాంస్కృతికానాం భవతి గసడదవాః" (సంధి. 24)

వికృతి శబ్దాత్ = తెనుఁగు శబ్దములకంటె; పరతః = పరములైన అని వికృతి శబ్దమునకు నర్థము 'తెనుఁగు శబ్దము' అని వ్రాసినాఁడు. కాని యాతఁడిచ్చిన వాఁడు, ఆతఁడు, తండ్రి మొదలగు నుదాహరణములను బట్టి స్పష్టముగా వికృతిశబ్దము 'దేశ్యపద' మను నర్థము లభించుచున్నది. పై విధముగాఁ బంతులమణిలోనే వికృతిపదమునకు నాంధ్రమని, తద్భవమని, ఆచ్చికమని పరస్పర విరుద్ధార్థములు గల్పించుచున్నవిఁ

అథర్వణ కారికావళి :

"వికృతానత్రలోపః స్యాత్ సంబుద్ధ్యోయిపదేతు యోః"

అనుచోట వికృతిశబ్దము ఆంధ్రపద పరముగ ప్రయుక్తమైనది. ఉదా :- ఓ రాముఁడ. "బిందుర్వైకృత మధ్యేతు" అను సూత్రమున వైకృత మనగా నచ్చ తెనుఁగని యర్థము.

"వికృతాపయపాళ్యస్యాః ప్రాయశోవైకృతపదే"

ఇట్లు వచ్చినప్పుడెల్ల దేశ్యమని మనమర్థము చేసికొనవలెను. పై యుదాహరణములను బట్టి యథర్వణునికి, వికృతపదమును గూర్చి సరియైన యభిప్రాయము లేదనుట స్పష్టము.

అప్పకవీయమున :

వైకృతమనఁగా నచ్చ తెలుఁగు, దేశిపదములకు పర్యాయముగాఁ బ్రయుక్తమైనది.

ఉ. అరయ వైకృతోక్తుల బదాదులయందు యుకారముండదా
తీరున..... (వ. అ. 40. ప)

వైకృతోక్తులు అనగా తెలుగుపదములు. తెలుగు పదములనాది యందు 'య' కారముండనేరదని యప్పకవి చెప్పుచున్నాడు. సంస్కృత పదములు యకారముతో మొదలిడుట సహజమే.

అహోబల పండితీయమున :

"వికృతౌ క్వచిచ్చలో పోమోర్ధిర్ఘశ్చాత"

సూత్రమునకు వికృతి పదమునకాంధ్రమని యర్థము చేయబడినది. ఉదాహరణము:- "ప్రాణాన, జొంపాలు" అని తత్సమ దోష్యములు రెండీయ బడినవి. "వికృతౌ చ స్త్రీలింగాః స్త్రీలింగక సర్వనామధేయాన్యుః" అను స్థలమున సహోబలపతి "పంట చెలివట్టి లోకైక భద్రచరిత" అను నుదాహృతివలన నిచ్చట వికృతి కచ్చ తెలుగని యర్థము. ఇందును నేకాభిప్రాయము లేదు.

బాలవ్యాకరణమున :

ఇక చిన్నయసూరి వికృతిపదము నొక్కసారియే యుపయోగించెను. కాని తెనుగుకావ్యములలో, కవి వ్యవహారములో వికృతిపదము కానరాక పోవుటచేత, నాతడు దానిని ప్రత్యేకముగ నిట్లు వివరింపవలసి వచ్చెను.

"వికృతి యందికారాంతముల యుపోత్తమే క్వంబునకు బహువచనము పరంబగు నపుడుత్వంబగు"

అను సూత్రము చేసినమెనుక సూరియే మెనుబెంటనే "ఇచట 'వికృతి' శబ్దముచే సంస్కృత సమేతరంబు గ్రహింపవలయును" అని వివరణను వ్రాసెను. (చూ. తత్సమ. రఉ. సూ)

నిత్య వ్యవహారమునను, కవిప్రయోగములను ధారాళముగ సుగ్రాహ్యమగుచున్న తెలుగు పదమునకు బదులుగా నర్థభేదమునకు తావొసంగునట్టియు కవిప్రయుక్తము కానట్టియు వికృతిపదము, కల్పితము

గాక, మఱియొక రీతిగా నెట్లు సమర్థింపనగును? మధురాతి మధురమును, మనోహారమునగు తెలుఁగుభాషకు 'వికృతి' అనుపేర వికృతరూపమును గల్పించిన, లక్షణములు కృతకములనియు, నట్టి ప్రయోగములను, పరమ ప్రామాణికులగు నన్నయ భట్టారకాది మహాకవులకు నారోపించుట మహాపరాధమనియు గ్రహింపనగును. 'వికృతి' అనుపేరు తెలుఁగు భాషకు 'కల్పితము' అని సిద్ధాంతము. వికృతి పదముతోఁగూడ నీ వ్యాకరణములలో ప్రయుక్తమైన "ఆంధ్ర"పద ప్రయోగమును విమర్శింతును.

ఆంధ్రపదము :

ఆంధ్రశబ్ద చింతామణియందు ప్రయుక్తమైన "ఆంధ్ర" శబ్దమును పరిశీలించిన, చింతామణి రచయిత, భారతకవియగు నన్నయభట్టు కాఁడనియు, వేఱొక రచయిత యనియు నిర్వివాదముగాఁ జెప్పవచ్చును. ఆంధ్రశబ్ద చింతామయను గ్రంథనామమునందలి ఆంధ్రపదము, తత్సమ తద్భవ దేశ్యగ్రామ్యభేద చతుష్టయ విశిష్టమగు భాషను సూచించునది యని స్పష్టము. ఏలననఁగా, చింతామణియందు, ౪౬ సూత్రమున "తజ్జా సమాచ్చదేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి" అని తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్యములని నాలుగు విధములుగా నాంధ్రభాష విభక్తము చేయబడి, వాని లక్షణములు వివరింపఁ బడినవి. కావున గ్రంథనామమునందలి ఆంధ్రశబ్దమునకు, తత్సమ, తద్భవ, దేశ్య, గ్రామ్య విశిష్టమగు భాషయని యర్థము.

గ్రంథనామమునందలి 'ఆంధ్ర' శబ్దార్థమునకు విరుద్ధముగా, చింతామణియందే, హాలంతపరిచ్ఛేదము. ౮౮ సూత్రమున "సంస్కృతపదేన పరిమిత మాంధ్రపదం కర్మధారయో భవతి" అని ఆంధ్ర పదముప యుక్తమైనది.

వ్యాఖ్యానమున పరిమితమ్ = స్వల్పమైన; ఆంధ్రపదము = తెనుఁగు పదము; సంస్కృతపదేన = సంస్కృత పదముతోఁగూడి; కర్మధారయః = కర్మధారయ సమాసముగా; భవతి = అగుచున్నది. అనఁగా

స్వల్పమైన తెనుఁగుపదము సంస్కృతపదముతో సమసించి, కర్మధారయమగునని తాత్పర్యము. ఉదా:- వాఁడిమయూఖములు, వేఁడి పయోధారలు, ఇత్యాదులు" అనికలదు. పై యుదాహరణములలో, వాఁడి, వేఁడి, శబ్దములు దేశితెనుఁగుశబ్దములు, అనఁగా సంస్కృత సంబంధములేనివి. సంస్కృతేతరశబ్దములు, సంస్కృతశబ్దములతో సమసించిన నది కర్మధారయసమానమని సూత్రించుటకేకదా యీ సూత్రము రచితమైనది? అప్పుడు సూత్రమునందలి, 'ఆంధ్ర' శబ్దమునకు తత్సమాది భేదచతుష్టయ విశిష్టమగుభాషయని యర్థము చెప్పవలను పడదుగదా! అట్లు చెప్పిన 'సంస్కృతపదేన' అను సూత్రమందలి సంస్కృతపదమున కర్థములేదు. తెనుఁగునఁగల సంస్కృతపదములు తత్సమములు గావున నిచ్చట తత్సమపదములని యర్థము చెప్పక తప్పదు. తత్సమములని చెప్పినపుడు, తత్సమాది చతుష్టయ విశిష్టమగు భాషకే నింతకుముందు నాంధ్రపదముపయుక్తమైనది కావున నిచ్చట 'ఆంధ్ర' పదమునకు 'తత్సమమని' యర్థము చెప్పవలెను. అప్పుడు సూత్రమునకు, "తత్సమపదములతో పరిమిత వర్ణములుగలిగిన తత్సమపదములు సమసించిన కర్మధారయమగును అసునర్థము వచ్చును. సూత్రమునకిది యర్థముకాదని యేసూత్రము భాషాపరిజ్ఞానము గలవారలకుఁ దెలియునుగదా! ఈ సూత్రమున "నాంధ్ర" పదమునకు, తత్సమరహిత మైన భాషయనియే యర్థము చెప్పవలయును; తత్సమ, తద్భవ, దేశ్య గ్రామ్యములలో, గ్రామ్యము పరిహరణీయము గావున, తత్సమ రహితమైన దనఁగా, తద్భనదేశ్యయుక్తమైనభాషయనియే యర్థముచేయవలెను. కాని సూత్రమున కుదాహరణముగా చూపిన 'వాఁడి', 'వేఁడి' పదములు (ఇవి నన్నయ ప్రయుక్తములే) దేశివపదములుగాని తద్భవములు గావు. అప్పుడు సూత్రమునందలి అంధ్ర పదమునకు "దేశితెనుఁగు" అని యర్థమగుట నిర్వివాదము. దీనినిబట్టి చింతామణికర్తయే 'ఆంధ్ర' శబ్దమును విరుద్ధార్థములఁ బ్రయోగించి, స్వవచోవ్యాఘాతము గావించు కొనెననుట స్పష్టము.

తన భారతభాగమున నెచ్చటను 'తెనుఁగు' శబ్దమునేతప్ప 'ఆంధ్ర' శబ్దమును భాషాపరముగా నుపయోగింపని నన్నయభట్టారకుఁడు, ఆంధ్ర శబ్దమును, నిట్టియప్రామాణిక విరుద్ధార్థములతో నందును నొక శాస్త్రగ్రంథమునఁ బ్రయోగించెననుట దురూహ్యము.

ఆంధ్రశబ్దచింతామణికి, నన్నయరచితభారతమునకుఁ బ్రాథమిక ముగ నాంధ్రభాషానిర్వచనమునందే యిట్టి పరస్పరవిరుద్ధవిషయములు కన్పట్టుచుండుటచేత, భారతకర్తయగు నన్నయయే చింతామణి కర్తయని నిరూపించినవారి వాదము పరాస్తమైనది. ఇఁక నట్టి చింతామణినాధారముగాఁగొని రచితమైన బాలవ్యాకరణమునకు, "ఆంధ్రవ్యాకరణసంహితా సర్వస్వము" అను బృహత్ భాష్యమును రచించి, నన్నయనుండి చిన్నయవఱకుఁ గల యాంధ్రభాషాసంప్రదాయమంతయు, నా రెండింటి ననుసరించి యున్నదని నిరూపించుటకుఁ బ్రయత్నించిన, సంహితాకర్తల పరిశ్రమయు సఫలము కాలేదనుట నిర్వివాదాంశము. కాఁగా నిట్టియార్వాచీన వైయాకరణ సంప్రదాయము ననుసరించి, ప్రాచీనాంధ్రభాషామహాకవి ప్రయోగములను, సవరింపఁబూనుట విశేషించి సాహసమనుటలో విప్రతిపత్తిలేదు.

కవిప్రయోగ విశిష్టతలేని "వికృతి" శబ్దమును సృష్టించి, కవి ప్రయోగ విశిష్టత కలిగిన "ఆంధ్ర" శబ్దమును భిన్నార్థములలో ప్రయోగించిన, సంస్కృతభాషామయాంధ్రవ్యాకరణములు ప్రామాణికము లెంతమాత్రమును కావని సారాంశము.

చిన్నయసూరిబాలవ్యాకరణము వైసంస్కృతవ్యాకరణముల ననుసరించి రచితమైనది కావున "వికృతి" పదము తెనుఁగునకు ప్రయుక్తమైనది. ఆవెనుక ప్రౌఢవ్యాకరణమును రచించిన బహుజనపల్లి సీతారామాచార్యులవారును నాపైని బాలవ్యాకరణమునకు వ్యాఖ్యానములు రచించిన వారలందఱును, తెనుఁగునకుఁ బర్యాయపదముగా 'వికృతి' పదమును వాడిరి.

పై వానినిబట్టి క్రీ. శ. 1608 నుండి క్రీ. శ. 1858 వఱకు నెవ్వరును "వికృతి" పదమును వాడలేదని వివరించితిని. ఇఁక క్రీ. శ. 1608 కి ముందుగా, క్రీ. శ. 1250 నుండి వెలువడిన, తెలుఁగు వ్యాకరణగ్రంథ భాగములందుఁగాని లక్షణగ్రంథములయందుఁగాని "వికృతి" అనుపదము, మచ్చునకైనను గానరాలేదు. అది "తెలుఁగు" నకు పర్యాయపదముగా నుపయుక్తమును గాలేదు. ఇఁక కేతన, పెద్దన, అనంతుఁడు, తాతంభట్టు మొదలగువారెవ్వరును దీనిని వాడలేదు. 'వికృతి' పదమునకు, నాఁటినుండి నేఁటి వరకు కవిప్రయోగమేలేదు. ఇట్టి సందర్భములో 'వికృతి' అనుపదము భాషకుఁ బర్యాయపదముగా ప్రయుక్త మగుట సంస్కృత వ్యాకరణకర్తలచేఁ గల్పితమనుట విస్పష్టము కదా!

వ్యాకరణ పరిభాష

ఆంధ్రశబ్దచింతామణి, - అథర్వణకారికావళి - వీనియందుఁ బ్రయుక్తమైన యాంధ్రవ్యాకరణ పారిభాషికపదములు, తెలుఁగు భాషలోఁ దెలుఁగుభాష వివృతిలొఁకే వ్రాయఁబడిన, తెలుఁగు వ్యాకరణములలోఁ గానరాకపోవుట వింతలలో వింత! కళ, ద్రుతము, ద్రుతప్రకృతికము, వర్తమానార్థకము, క్త్వార్థకము, తద్ధర్మార్థకము, మహద్వాచకము, మహతీవాచకము, పరుషములు, సరళములు మొదలగు పారిభాషిక పదములు భాషాభూషణమునుండి, బాలవ్యాకరణము పూర్వముగల నేవ్యాకరణగ్రంథములందును లక్షణగ్రంథములందును ప్రయుక్తములు కాలేదు.

వర్ణసమామ్నాయమును వివరించుసందర్భమున సంస్కృతమున కేఁబది వర్ణములని, ప్రాకృతమునకు నలువది యని, తెలుఁగునకు ముప్పదియాఱని (షట్త్రింశత్ ఇచ్చట నష్టత్రింశత్ అని పాఠభేదము) చింతామణి యిట్లు తెలిపినది.

అద్యాయాః పఞ్చాశద్వర్ణాః (సంజ్ఞాపరిచ్ఛేదము - ౫)
ప్రకృతే స్తుతేదశోనా స్యుః ,,
షట్త్రింశదత్రతేఽన్యే చానుప్రవిశన్తి ,,
శబ్దయోగబలాత్

దీని ననుసరించి బాలవ్యాకరణమున నిట్లు సూత్రింపఁబడినవి.

సంస్కృతభాషకు వర్ణంబులేఁబది సంజ్ఞా. ౧.
ప్రాకృతమునకు వర్ణంబులు నలువది ,, ౨.
తెనుఁగునకు వర్ణములు ముప్పదియాఱు ,, 3.

కాని వర్ణసమామ్నాయమున - నిట్టి భాషావిభజనముగాని, సంఖ్యా విభజనముగాని కేతన, పెద్దనలు చేయలేదు. వారిరువురు "ఆదులు, కాదులు" అని యొక్క_ తెలుఁగు భాషావర్ణసమామ్నాయమునే సంఖ్యా నియమము లేక, యిట్లు వివరించిరి.

ఆంధ్రభాషాభూషణము : కేతన —

క. ఆదులు స్వరములు నచ్చులు
కాదులలోగిన్ వ్యంజనములు హల్లులు ననఁగా
మేదిని నెల్లెడఁ జెల్లును
కాదుల నైదైదు గూర్పనగు వర్గంబుల్ ౧౫ వ పద్యము

క. యరలవలును, శషసహలును
నరయఁగ నంతస్థ లూష్మలనఁగాఁ జెల్లున్
సరవి నివి పేర్లు పెట్టుదుఁ
దిరముగఁదల్లక్షణములు దెలిపెడిచోటన్ ౧౬ వ పద్యము

కావ్యాలంకార చూడామణి : పెద్దన (నవమోల్లాసము)

క. స్వరములు నచ్చులు ననఁగా
నరయ నకారాది సంజ్ఞ నయ్యక్కరముల్
ధిరముగ హల్ వ్యంజనములు
వరుసఁ గకారాది పంచవర్గాక్షరముల్ ౯ వ పద్యము

క. యరలవలు నంతస్థలునా
నురవగు శషసహలు పొల్చు నూష్మలనంగాఁ
బరువడి ప్రయోగములయెడ
నిరచింపుదుఁ దెలియవలయు వీనితెఱంగుల్ ౧౦ వ పద్యము

అనంతుఁడుమాత్రము తన ఛందోదర్పణమున "పంచాశద్వర్ణంబులు" అని సంఖ్యాపూర్వకముగ వానిని దెలిపినాఁడు. కాని యీ పంచాశద్వర్ణములును సంస్కృతభాషకు తెలుఁగుభాషకు సమానమనియు, తెలుఁగున 'ఱ, ళ' అను రెండు వర్ణము లధికమనియు, నిట్లు చెప్పి యున్నాఁడు.

క. భూమిఁబదాఱచ్చులనాఁ
గా మెఱసి అ కారమాదిగా స్వరములగున్
కా మొదలు హ్ కారము తుద
యై మప్పదినాల్గు హల్లులగు వ్యంజనముల్ (4 - 123)

క. తగు హ్రస్వంబులు దీర్ఘము
లగు అ ఇ ఉ ఋ ఌ లును గొండి హ్రస్వాభావం
బగు ఏ ఐ ఓ ఔ లుంగె
సగు అం అః యనఁగ పోడశ స్వరములగున్ (4 - 124)

క. క చ ట త ప వర్గ వర్ణము
లెచటన్ స్పర్శలగు నిరువదేనై మతియం
దుచితగతిన్ బ ఘ ణ న మ
ప్రచయం బనునాసికాఖ్యఁ బ్రస్తుతినొందున్ (4 - 125)

క. యరలవ లంతస్థలు నాఁ
బరగును శ ష స హ లు తేటపడు నూష్మలనన్
సారిది హ్ కారము గూడఁగ
సరినేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్ (4 - 126)

క. శలలకు భేదము లేదను
పలుకున రొదొలఁగి యైదుపదులగు వర్ణం
బులు సంస్కృత భాషకుమతి
తెలుఁగున ఱ ళ లనఁగ రెండధికమండ్రుహరి! (4 - 127)

కవిచింతామణిలో తాతంభట్టును నీ విధముగాఁ జెప్పియున్నాఁడు.

క. స్వరములు నచ్చులు ననఁగా
నరయ నకారాదిగఁగల యక్షరములుసొ
యరలవ లంతస్థళం భా
స్వరముగనై యొఱలు వృద్ధి శ ష స హ లూష్మల్ (ప్రారంభము)

24854

ఆంధ్రకౌముదిలో గణపవరపు వేంకటకవి యిట్లు చెప్పియున్నాడు.

సీ. అదులు స్వరములు నచ్చులనఁగ నొప్పుఁ
గాదులు హల్ వ్యంజనాఖ్యలఁదగు ఒక పాదము

పైని యుదాహరించిన వానినిబట్టి తెలుఁగున వ్యాకరణము ప్రాసిన వారందఱును నాంధ్రవర్ణసమామ్నాయమువిషయమున నేకాభిప్రాయము గలవారనుట కేమాత్రము సందేహములేదు. ఈ సందర్భమున నింకొక విషయము నిచ్చట తెలుపఁ దగియున్నది.

సంస్కృతభాషలో ప్రాసిన వ్యాకరణములలో సంస్కృతమునకే కాక, ప్రాకృతమునకును వర్ణసమామ్నాయము ప్రత్యేకముగా చెప్పఁబడి యుండుట పై యుదాహృతివలన స్పష్టమగుచున్నది. కాని విశేష మేమనఁగా, తెలుఁగులో వ్యాకరణభాగమునుప్రాసి, ప్రాకృత వ్యాకరణా చార్యులగు హేమచంద్ర, త్రివిక్రములను పేర్కొని, "ఆంధ్రభాషయుఁ బ్రాకృతాహ్వయమె కాన" అని ప్రకటించిన విన్నకోట పెద్దన, తన వ్యాకరణమున వర్ణసమామ్నాయమున, ప్రాకృత భాషావర్ణముల పేరైనను తలపెట్టలేదు!

పెద్దనతరువాతివారుకూడ, తమ వ్యాకరణరచనలలో నీ 'ప్రాకృతము' మాట తలపెట్టలేదనికూడ పై కవి చింతామణి, ఆంధ్ర కౌముది రచనలవలన విశదమగుచున్నది. ఇక చిన్నయసూరికి ముందు పుట్టిన తెలుఁగు వ్యాకరణములయందును, నిట్టి విభాగములేదు. ఈ విషయములను పర్యాలోచింపఁగా సంస్కృతభాషయందు ప్రాయఁబడిన చింతామణి గ్రంథరచనము, తెలుఁగుభాషామయవ్యాకరణరచనకనంతర కాలమునసే జరిగినదని నిస్సంశయముగఁ జెప్పవచ్చును.

మున్ముందు "ఆంధ్ర - తెలుఁగు" శబ్దముల కవిప్రయోగ ములనుగూర్చి విపులముగఁ జర్చించెదను.

ఈ సందర్భమున తెలుఁగు భాషవలెనే, ద్రావిడ భాషాశాఖకుఁ జెంది, సంస్కృతపదములను, విశేషముగ గ్రహించిన, కర్ణాటభాష

యుండుఁగల వ్యాకరణములలో పై వర్ణసమామ్నాయ వివరణమెట్లున్నదో చూచిన, తెలుఁగుభాషలో ప్రాసిన వ్యాకరణములే తొలుత పుట్టినవి యని నిర్ధారణచేయవచ్చును. "కర్ణాటభాషాభూషణము." (రెండవ నాగవర్మ కృతము క్రీ. శ. ౧౧౪౫) అను ప్రాథమిక వ్యాకరణ గ్రంథము నందు సంస్కృత కర్ణాటభాషలకు వర్ణసమామ్నాయము వేఱు వేఱుగా చెప్పఁబడలేదు. సంస్కృత కర్ణాటముల రెండింటికి, మిశ్రముగా నొకే వర్ణసమామ్నాయము చెప్పఁబడినది.

చూడుఁ డీక్రింది సూత్రములు.

౨. సూ. "అకారాదయః ప్రసిద్ధా వర్ణాః"

(అకారము మొదలు హకారము వఱకుఁగల వర్ణములు ప్రసిద్ధములు.)

3. సూ. "తేష్వాద్యా చతుర్దశ స్వరాః"

(వానిలో మొదటి పదునాల్గును నచ్చులు)

౪. సూ. "ఏదో తౌహ్రస్వౌచ"

(ఎ, ఒ హ్రస్వములు. సంస్కృతమున ఏ, ఓ అను దీర్ఘములే గాని హ్రస్వములు లేవు.)

౫. సూ. "కాదయ హ్యయస్త్రింశత్ వ్యంజనాని"

(కకారాదులు ముప్పదిమూడు వ్యంజనములు.)

క - ఖ - గ - ఘ - ఙ	క వర్గము.
చ - ఛ - జ - ఝ - ఞ	చ వర్గము.
ట - ఠ - డ - ఢ - ణ	ట వర్గము.
త - థ - ద - ధ - న	త వర్గము.
ప - ఫ - బ - భ - మ	ప వర్గము.
య - ర - ల - వ -	అంతస్థములు.
శ - ష - స - హ -	ఊష్మములు.

ఇవి ముప్పదిమూఁడు.

పై సూత్రవివరణమునుబట్టి హల్లులయందు, సంస్కృతవర్ణములగు మహాప్రాణములును, అంతస్థములును, ఊష్మములను నన్నియును కలిపియే కర్ణాట భాషకు వర్ణసమామ్నాయముగా వివరింపఁబడినట్లు తెలియ వచ్చుచున్నది. అట్టి పద్ధతి ననుసరించియే, తెలుఁగు భాషలో తొలుత వ్యాకరణము వ్రాసిన కేతన, పెద్దనలు సంస్కృతాంధ్రభాషలవర్ణసమామ్నాయము నొకటిగానే "ఆదులు, కాదులు" అని తెలిపియున్నారు. అనంతుఁడు మొదలగువారు కేతనాదుల మతము ననుసరించి "రెండింటికి" సమానమని పై రీతిని తెలిపియున్నారు.

తెలుఁగుభాష ద్రావిడభాషాకుటుంబమునకు సంబంధించినది. ద్రావిడభాషలు, నవీన భాషాతత్త్వశాస్త్ర సిద్ధాంతము ననుసరించి ప్రత్యయాత్మక భాషలు (Agglutinative languages) గా పరిగణితము లైనవి. ప్రత్యయములు చేర్చుటమూలముగా సంస్కృత భాషాపద ములను గ్రహించిన తెలుఁగుభాషలో తత్సమములగు సంస్కృత భాషా పదములును 'తెలుఁగు' గా పరిగణితమై, తెలుఁగు భాషలో నొక వర్గ భేదముగా నేర్పడినవి. రామశబ్దము సంస్కృతమైనను, తెలుఁగు 'డు, ప్రత్యయముచేర్చి 'రాముఁడు' అనునపు డది తెలుఁగు పదమని యందుముగాని సంస్కృతపదమని వ్యవహరింపముగదా! ఇట్టి భాషా తత్త్వ పరిజ్ఞానము గలిగినవారు గావుననే తెలుఁగు వైయాకరణులు సంస్కృతాంధ్ర వర్ణసమామ్నాయము నొకటిగా వ్యవహరించిరి. పైని వివేచించిన భాషాతత్త్వ శాస్త్రసిద్ధాంతమును బట్టి, సంస్కృత, ప్రాకృత, ఆంధ్రభాషా వర్ణసమామ్నాయ విభజనము చేసిన, ఆంధ్రశబ్ద చింతా మణ్యాదులు నర్వాచీనములనియు, తదనుసారియగు బాలవ్యాకరణమును భాషాతత్త్వ శాస్త్రపరిణామ వికాసమునకు విరుద్ధమనియు, కావుననే ప్రాచీనాంధ్ర కవిప్రయుక్త భాషా సంప్రదాయములను ప్రమాణీకరించు టకు సమర్థము కాఁజాలదనియు, విచక్షణు లెఱుంగుదురుగాక!

'చ జ' ల దంత్యతాలవ్యవిషయము

తెలుఁగుభాషకు ప్రత్యేకవిశిష్టత నాపాదించిన దంత్యతాలవ్యోచ్చారణ విషయము (చ-జ-), రేఫళకటరేఫవైవిధ్యము - (ర-ఱ) - సంస్కృతభాషలో వ్రాయఁబడిన తెలుఁగువ్యాకరణములలోఁ జెప్పబడినవే కాని తెలుఁగుభాషలో రచితమైన వ్యాకరణములలో నెంతమాత్రము స్పృశింపఁబడి యుండలేదు. పెనిలో నొక్క- 'చ జ' ల దంత్యతాలవ్య విషయముఁగూర్చి తొలుత తెలుపుచున్నాను.

చింతామణియందు "దంత్యమగు 'చ' వర్గము అనఁగా 'చ, జ' లు మాత్రమే, అకారయుక్తముగ నుండును. తాలవ్యమగు 'చ' వర్గము 'చ, జ' లు ఎ కారవిశిష్టమై యుండును." అనియు, వికృతివివేకమున, "దేశ్యపదములయందును, తద్భవములయందును 'చ' కార 'జ' కారములు దంత్యములుగ నుండుననియుఁ దెలుపఁబడినవి. దీని ననుసరించి బాలవ్యాకరణమున,

ఇ - ఈ - ఎ - ఏ లం గూడిన చ జ లు తాలవ్యంబులు.
చిలుక - చీమ - చెవి - చేమ - జిల - జీడి - జెట్టి - జేజే
అ - ఆ - ఉ - ఊ - ఒ - ఓ - ఔ లం గూడిన చ జ లు దంత్యంబులు.
చలి, చావ, చుక్క - చూపు - చొక్కు - చోటు - చౌక
జమడు, జాతర, జొన్న - జూలు జొన్న జోలి, జౌకు
ఐదంతములైన చ, జ లు సమేతరములందు లేవు. (సంజ్ఞా 8 సూత్రము)

అని సూత్రింపఁబడినది.

పై వానికి మూలసూత్రముల నీక్రింద వివరించుచున్నాను:

ఆంధ్రళబ్దచింతామణి

"ఆద్దన్త్య స్తాలవ్యశ్చుర్వక్ర స్యాన్మిథస్సవర్ణశ్చ"

ఆత్ = ఆకారము గలది; దన్త్యః = దంత్యవర్గమైన; చుః = చ వర్గము (అనఁగా చ జ లు) తాలవ్యః = తాలవ్యమైన; చుః = చ వర్గము (అనఁగా చ జ లు) వక్రః = ఏ కారము గలవి; స్యాత్ = ఆగును; మిథః = పరస్పరము; సవర్ణశ్చ = సవర్ణమైనదియును; స్యాత్ = ఆగును; (సంజ్ఞాపరిచ్ఛేదము -౫౭-వ సూత్రము)

వికృతి వివేకమున – "ప్రాకృతే తద్భవేచాపి చజౌ
దంతభవౌ స్మృతౌ" అని (సంజ్ఞాపరిచ్ఛేదము 8 – వ
సూత్రము) కలదు. దీని తాత్పర్యమేమనఁగా – ప్రాకృతసమభందును, తద్భవము
నందును చ జ లు దంత్యములగును. ఉదా :— జడలు, కంచు, చందురుఁడు, జవ్వని
ఇత్యాదులు. ఇందులకు సధోక్తుఁడు "చజా తజ్జే ప్రాకృతే చ దంత్యా భవ
సంభయాః" అని చెప్పెను. ప్రాకృతే = ప్రాకృత సమభయమందు అని యర్థము.

అథర్వణకారికావళి – వర్ధుల వినసీతారామస్వామిశాస్త్రి వివరణసమేతము
వావిళ్ల ముద్రణము – 1921.

పైదానిని బట్టి దంత్య 'చ జ' ల యుచ్చారణ సంప్రదాయము అచ్చ తెలుఁగుభాషకు ప్రత్యేకముగా సంబంధించిన ముఖ్యవిషయమని స్పష్టమగుచున్నది. అయిన, నచ్చ తెలుఁగున కీంతప్రత్యేకతయు, స్వర విశిష్టతయు గలదని చింతామణి, వికృతివివేకవ్యాకరణకర్తలును, బాలవ్యాకరణకర్తయుఁ దెలిపిన యీ దంత్య 'చ జ' ల విషయము; తెలుఁగులో తెలుఁగుభాషా సంప్రదాయము ననుసరించి వ్యాకరణములు వ్రాసిన కేతన, పెద్దన, తాతంభట్టు, గణపవరపు వేంకటకవి మొదలగు వ్యాకర్తలుగాని, లక్షణగ్రంథకర్తలుగాని తెలుపకపోవుట యతిచిత్రముగ నున్నది.

చింతామణి ననుసరించి లక్షణగ్రంథమును రచించినయప్పకవి, తన గ్రంథమున 'చ జ' ల దంత్యతాలవ్య విషయమును దెలుపునపుడు "పింగళిసూరనకృత రాఘవపాండవీయమునందలి (1-31) ఎందు వేట రారె...అను పద్యమున "ఆకట పాండురాజ యశమెన్నవైతి" అను పాదమున "పాండురాజయశము" అనుచోట రామాయణార్థమున పాండుర + అజయశము అను సమాసమున 'జ' కారము తాలవ్యమనియు, భారతార్థమున పాండురాజ యశము అను సంబుద్ధిని 'జ' కారము దంత్యమయ్యె ననియు, సంస్కృతమున దంత్య 'చ జ' లు లేవుగావున పాండురాజ శబ్దమున 'జ' కారము తాలవ్యమే యనియు, నాంధ్రులు దానిని దంత్యముగా 'రాజె' అని యుచ్చరించుట లాక్షణికసమ్మతము గాదనియు" వ్రాసెను. (ద్వితీయాశ్వాసము 136 పద్య వివరణము)

అప్పకవి పైతీతిని రాఘవపాండవీయపద్యము నుదాహరించి వ్రాసినను, నతనికన్న సుమారు నూఱ్ఱేండకు ముందు ముద్దరాజు పెద రామధీమణి, రాఘవపాండవీయమునకు నొక ప్రశస్తవ్యాఖ్యానము రచించియున్నాఁడు. కాని పై నుదాహరించిన "అకట పాండురాజ యశము" అను పాదముగల పద్యవ్యాఖ్యలో నా శబ్దమునొద్ద నిట్టి దంత్యతాలవ్య 'చ జ'ల విషయమేమియు నెత్తుకొనలేదు. పెద రామన, తన వ్యాఖ్యానమున, కేతన, పెద్దన, తాతంభట్టు మొదలగు తెలుఁగు వ్యాకర్తల రచనలనే పేర్కొనెనుగాని తక్కిన చింతామణ్యాదులను పేర్కొనలేదు. శబ్దములనుగూర్చి విశేషములున్నప్పుడు, శాస్త్రీయముగ సంప్రదాయానుసారము చర్చచేసి యపూర్వవిషయము లనేకములు దెలిపిన పెదరామన, తెలుఁగు భాషకు ముఖ్యమైన యిట్టి యుచ్చారణ సంప్రదాయమున్న నది తెలిపియేయుండును. అప్పకవీయమునకు తరు వాతి యాంధ్రలక్షణగ్రంథములయందైన నిది తెలుపఁబడక పోవుటచేత చింతామణి గ్రంథప్రచారమునకై పై యుదాహరణము నప్పకవి యిచ్చె ననియు, చింతామణి నన్నయనాఁటిది కాదనియు గ్రహింపనగును.

ఇక బాలవ్యాకరణ వ్యాఖ్యాతలందఱును, ప్రౌఢవ్యాకరణకర్తయు వ్యాకరణ సంహితాసర్వస్వ గ్రంథకర్తలును, పైని యప్పకవి చూపిన యుదాహరణమునే, పూర్వపక్ష ప్రతిపక్షములు చేసి, చింతామణ్యభి ప్రాయమును సమర్థించుటకు పూనుకొనిరిగాని వేఱొక ప్రయోగమును నెవ్వరు చూపలేదు. దీనిని బట్టి దంత్య 'చ జ'ల విషయము కల్పితమని తేలుచున్నది.

ఇంకొక ముఖ్యవిషయము - ఉచ్చారణమును బట్టియే లిపి యేర్పడును. 'చ జ' లకు తెలుఁగున నిట్టి ప్రత్యేకోచ్చారణమునకు నే చిహ్నమును శాసనములలోఁ గాని, తాళపత్ర ప్రతులయందుఁగాని గాన రాదు. గ్రంథముద్రణము ప్రారంభమైన వెనుక "ˇ"అను నొక చిహ్నము 'ఛ్‌జ్‌' అని కొంతకాలము వ్యాప్తిలో నుండెడిది. కాని నేఁడు దానిని పాటించుటయే లేదు. నన్నయాథర్వణీయ సంప్రదాయ ప్రవర్తకులగు

కళాప్రపూర్ణ వఝులవారు, తమ "వైయాకరణపారిజాతమున" నొక ప్రత్యేకప్రకరణ మీవిషయమై వ్రాసియున్నారు. కాని యందులో తెలుఁగు వ్యాకరణముల వ్రస్తావనయే లేదు. కావున నిదియు చింతామణి గ్రంథము కల్పితమనియే నిరూపించుచున్నది.

'చ జ' ల దంత్యతాలవ్యోచ్చారణములఁ గూర్చి ప్రత్యేకముగ వివరించుట చేతనే, సంస్కృత భాషలో నున్న చింతామణ్యాది వ్యాకరణములర్వాచీనములని నిరూపింప వచ్చును. ఏలయనఁగా, సంస్కృతమునందును, ప్రాకృతమునందును, చ వర్గమును, జ వర్గమును తాలవ్యములే గాని, దంత్యములు గావు. దేశితెలుఁగులో "ఇ - ఈ ఎ - ఏ" లం గూడిన చ జ లు తప్ప తక్కినవి దంతోచ్చారణము గలవి. తెలుఁగులో రచితమైన వ్యాకరణములలో సంస్కృతాంధ్ర వర్ణసమామ్నాయ మంతయును నొకటిగానే వ్యవహృతమగుటచేతను, దంత్య తాలవ్యములకు సంస్కృతాంధ్ర పదములలో నుచ్చారణ భేదమేగాని స్వరభేదము లేకుండుటచేతను, యతిప్రాసములయందు విపర్యాసము గలుగకుండుటచేతను, వారిట్లు ప్రత్యేకముగ 'చ జ' ల దంత్యతాలవ్యములను గూర్చి సూత్రింప వలసిన యావశ్యకము లేకపోయినది.

వై విషయము స్పష్టపడుటకై కొన్ని యుదాహరణములను జూపుచున్నాను.

సంస్కృత పదము - "చా" తకము. ఇది తాలవ్య చ కారము. కాని యిది సంస్కృత భవపదమును దంత్యమును నగు జముఁడు భ్రాతర - అను వానితో యతి మైత్రినందును.

ఇట్లే ప్రాసములయందు దంత్యతాలవ్యములకు మైత్రిగలదు.

ఉ. "ఆ చంద్ర మండలంబును
నా చుక్కల గమియు"

ఇచట సంస్కృతపదమగు చంద్రమండలపదములోని 'చ' కారము తాలవ్యము. తెలుగుపదమగు చుక్కలగమిలో 'చు' దంత్యము.

కవిప్రయోగస్థితి యిట్లున్నను, సంస్కృతభాషలో వ్యాకరణ ములు వ్రాసినవారు సంస్కృతాంధ్రపదములను విడఁదీసి, వర్ణసమా మ్నాయమును వివరించుటచేతను, వానిలో తత్సమపదములకే ప్రాధాన్య మొసఁగుటచేతను, వానికిట్టి దంత్యతాలవ్యవిషయమై సూత్రము వ్రాయ వలసివచ్చెను. ఏలయనఁగా, చేతము మొదలైన సంస్కృతపదముల మొదల నున్న 'చే' కారము తెలుఁగులో దంత్య సంప్రదాయముననుసరించి చాత ముగా నుచ్చరించి వ్రాయుదురనియు, దానివలన సంస్కృతభాషా శాబ్దిక మర్యాద నడలిపోవుననియు వారిభావము. అందుచేతనే వారు దంత్యతాల వ్యోచ్చారణ విషయము ప్రత్యేకముగ సూత్రించిరి. కాని సంస్కృత శబ్ద విషయమున యతిప్రాసలయందు ప్రాచీనకవులు కడు జాగరూకతతో వ్యవహరించుటచేత, నాంధ్రలాక్షణికులకు వైయాకరణులకు నిట్టిసూత్రము వ్రాయవలసిన యావశ్యకము లేకపోయినది.

మఱియు తెలుఁగున నీ దంత్యతాలవ్య విధానము, క్రీ. శ. పదు నైదవ శతాబ్దినుండి నడలినది.

చెన్నమల్లేశ శివలింగశరణు శరణు - అని చెన్నమల్లేశ శబ్దము చన్నమల్లేశ.....శరణు - అని చకారము యతిస్థానమున నిలిపి, విరూ పాక్షకవి (క్రీ. శ. 1450) యొక శతకము రచించియున్నాఁడు.

చన్నులపై జాఱు - చమటమై దొరగ - అని చెమటశబ్దమును అకా రాదిగాను, చాయనేర్చినరీతి - సరసమై తనర - అని చేయశబ్దమును అకా రాదిగాను యతిస్థానమున గౌరన నవనాథచరిత్రమున నుపయోగించి యున్నాఁడు.

"ఐదంతములైన చ జ లు నమేతరంబుల లేవు" అనఁగా అచ్చు తెలుఁగునందు లేవు. అని చిన్నయసూరి వివరించినను నట్టివి కవి ప్రయోగములందుఁ గలవు.

చైవులసాకిరి ఛాయమగఁడు - ఆంధ్రనామ సంగ్రహము దేవవర్గ ౧౬ పద్యము.

చక్కెర బొమ్మ మార్మలయు చైవులకున్ - శుక ం. ౨౧౩
పద్యము.

పై విషయములను సమగ్రముగఁ బరిశీలింపఁగా దంత్యతాలవ్య విషయమును సూత్రించిన సంస్కృతవ్యాకరణములు పై ప్రయోగములను చూచియే రచించిరన్ననమ్మకము తప్పక కలుగును. ఇదియును వాని యర్వాచీనతకు నిదర్శనము.

రేఫ - 'అ' కారములు

సంస్కృతభాషలో నున్న రేఫముకన్న విలక్షణమగు 'అ' అను నక్షరము తెలుఁగుభాషలో నున్నట్లు అందఱు సంగీకరించిరి. సంస్కృత భాషకు తెలుఁగుభాషకు సంబంధములేదని నిరూపించుటకు నిర్వివాదముగా నున్న సాధనములలోనిదియు నొకటి. కాఁబట్టియే దీనికి ప్రత్యేక 'అ' అను లిపి యేర్పడినది.

ఈ సందర్భమున తెలుఁగువైయాకరణులు వర్ణసమామ్నాయముగూర్చి తెలిపిన విషయము శాస్త్రీయమై, తెలుఁగు లిపి పరిణామ చరిత్ర కనుకూలమైయున్నది. ఏలయనఁగా తెలుఁగువారు సంస్కృత వర్ణసమామ్నాయము నంతటిని గ్రహించిన వెనుకనే లిపి యేర్పడినది. అందు సంస్కృత వర్ణములన్నియు నుండుటచేత తెలుఁగువారికి సంస్కృతమునకు తక్కిన భాషలవలెఁ బ్రత్యేకముగ లిపి కల్పించుకొను నావశ్యకము లేకపోయినది - ప్రాచీనలిపిస్వరూపము తెలియఁజేయు శాసనములు సంస్కృతభాషలో వ్రాయఁబడినను మనుష్యుల పేళ్లు, ఊళ్ల పేళ్లు, సరిహద్దులు దేశభాషలో తెలుపఁబడవలెను గావున, తెనుఁగున స్వభావసిద్ధమై, సంస్కృతభాషలోలేని శకటరేఫ - 'ఱ' ఆ లిపితోనే వ్రాయఁబడుచుండెడిది. (ఎట్టన, పట్టు - మట్టి - చెఱువు మొదలగునవి) దీనినిబట్టి అనంతుఁడు పైనితెలుఁగు వర్ణసమామ్నాయమున 'ఱ'ను గూర్చి చెప్పినది సరియైనదియైఁ బ్రామాణికమగుచున్నది.

సంస్కృతమునందుఁ గల 'ర' కారము ఖొన్ని దేశితెలుఁగు పదములందు నున్నది. కాని దేశియందు ప్రత్యేకముగ నున్న 'ఱ' కార

మును ప్రాచీనకవులు గు ర్తించి, యతిప్రాసములయందు వీని నుపయోగించు నపుడు కడు జాగరూకతతో ప్రవ ర్తించిరి. నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథాది మహాకవులు, రేఫమునకు 'ఱ' కారమునకు సాంకర్యము చేయక కవితారచనను గావించిరి. కావునసే కేవల కవితారచనా దృష్టి చేతనేగాక, భాషాశాస్త్ర పరిణామదృష్టిని వారిగ్రంథములు మనకు పరమప్రామాణికములగుచున్నవి. కవిత్రయమువారి వెనుక ననఁగా క్రీ. శ. 15 - వ శతాబ్దివఱకు నీ రేఫ 'ఱ' కార సాంకర్యము కవి ప్రయోగములయందు కానరాకపోవుటచేత, కేతన, పెద్దన, తాతన మొదలగు ప్రాచీనాంధ్ర వైయాకరణులెవ్వరును తమ వ్యాకరణములలో నీ రేఫద్వయమునుఁగూర్చి తెలుపలేదు.

ఆ వెనుక పదములయందలి శకట రేఫమును వ్యవహారములో సాధురేఫమువలె పలుకుట సంభవించినది కావున, కవితారచనయందీ నియమము కొంత నడలినది. కాని దేశిభాషలో బహుప్రాచీనమైన యీ 'ఱ' కారములోఁగల పదములను, ఆ యక్షరసంప్రదాయమును నంర క్షించుటకై, తరువాతివారు ప్రాచీనకవిప్రయోగములను పరిశీలించి, రేఫ 'ఱ' కార ఘటితశబ్దములను నిర్ణయించి, వానికి వేఱు వేఱుగా పట్టికల నొనంగిరి. 'రేఫ ఱకారయుతపదము'లను పరిశోధించిన వారిలో ప్రథములు తిరుపతి దేవస్థానమున సంకీర్తనాచార్యులగు తాళ్ళపాక పెద తిరుమలయ్యగారు. వీరు క్రీ. శ. 1560 - 70 ప్రాంతమున రేఫ ఱ కారపద నిర్ణయమాలికను రచించిరి. అప్పకవి తనగ్రంథమున తిరుమలయ్యగారిని రేఫ ఱ కారములనుగూర్చి చెప్పినపుడు వేరొకనినాఁడు.

ఇట్లు క్రీ. శ. 16 - వ శతాబ్దివఱకును నీ రేఫ ఱకారములకు సాంకర్యము కలుగలేదనియు, నందుచేత తెలుగు వ్యాకరణరచయితలకు వానిని గూర్చి సూత్రింపవలసిన యావశ్యకము లేదనియుఁదెలిపితిని. వా స్తవికస్థితి యిట్లుండఁగా, సంస్కృతభాషలో తెనుఁగుభాషనుగూర్చి వ్రాయఁ బడిన వ్యాకరణములలో వీనినిగూర్చి యెట్లు సూత్రింపఁబడినవో చూతముఁగాక.

ఆంధ్రశబ్ద చింతామణిలో "నాఽన్యేషాం వైధర్మ్యం లఘ్వ్ లఘూనాం రయోఽస్తు నిత్యంస్యాత్" అని రేఫ ఱ కారములకు వైధర్మ్యము చెప్పఁబడినది. (సూత్రము ౧౮) "రేఫ శకట రేఫముల కెల్లప్పుడును వైధర్మ్యముకలదు. ప్రాసస్థానమందును, యతిస్థానమందును వానికి మైత్రిలేదు" అను నీ నిషేధసూత్రము, శకట రేఫ సాధు రేఫముల సాంకర్యము నరికట్టుటకు నారబ్ధమైనది. కాని కేతన, పెద్దన, యనం తుఁడు ఈ విషయమునే స్మరింపలేదనియు, పదుమూఁడు, పదునాల్లు పదు నైదు శతాబ్దముల వఱకును నిట్టి సాంకర్యములు కవులు చేయలేదనియు శాసనములయందును స్పష్టముగా రేఫ శకట రేఫములకు ప్రత్యేకత పాటింపబడియున్నదనియు ముందు వివరించితిని. ఫై కారణములచే నీ నిషేధసూత్రము కావించిన చింతామణి పదునొకొండవ శతాబ్దినాఁటిది కాదనియు, పదునైదవ శతాబ్దికిఁ దరువాతిది యనియు నిశ్చయముగాఁ జెప్పనగును.

విభక్తిప్రత్యయములు

ఈ విషయమున చింతామణిని, ఆంధ్రభాషాభూషణమును పరిశీలించిన, చింతామణి రచన యూనాఁటిదికాదని నిర్వివాదముగ నేర్పడును.

	చింతామణి		ఆంధ్రభాషాభూషణము
ప్రథమా	విభక్తి	– డు, ము, వు, లు	డు, ము, లు
ద్వితీయా	,,	– కూర్చి, ల, ను, ని	ని
తృతీయా	,,	– తో, చేత, తోడ, చే	చేత
చతుర్థీ	,,	– కొఱకు, కై	కై
పంచమీ	,,	– పట్టి, వలన, కంటె	వలన
షష్ఠీ	,,	– లోపల, కి, కు, యొక్క	కు, కి, యొక్క
సప్తమీ	,,	– అందు, ఇందు, న	అందు
సంబోధనప్రథమా	,,	– ఓయి	ఓ

వీనిని గూర్చి ప్రత్యేక పరిశీలన మావశ్యకము, పై పట్టికను చూచిన తోడనే, చింతామణి యందుఁగల కొన్ని ప్రత్యయములు కల్పితములని, స్పష్టమగును.

నన్నయభట్టరచిత భారతభాగమున చింతామణిలో నిచ్చిన విభక్తిప్రత్యయములను పరిశీలించినయెడల చింతామణి నన్నయ కృతముగాదని నిరూపింపవచ్చును.

౧. ద్వితీయావిభక్తిలో 'కూర్చి' అనునది 'గుఱిచి' అను రూప ముతో నున్నది.

౨. తృతీయావిభక్తిలో 'తోడ' అనునది విభక్తి ప్రత్యయముకాదు. చూడుఁ డీ క్రింది ప్రయోగములు:

ఆఖిల బాంధవులయు బ్రాహ్మణులయుతోడ భానునిభుఁడు ఆది. ౪. ౨౧౩.

ఆగ్నిహోత్రంబులయు నపార పుష్పఫల తరునదీ రమ్య తపోవనంబులయుతోడ నదృశ్యులై నంజూచి } ఆర. ౨. ౧౧౧

బాహుదండంబులయు.....దంష్ట్రిలయు,..... దళనంబులయు, ... నయనంబులయు .... శరీరంబునం దోడ } ఆర. ౩. ౧౯౩

బాలకులయు నధిక శ్రీదర్పితులయు .....) లబ్ధులయు లఘు జనంబులయుం దోడ } ఆర. ౩. ౩౧౯

'తోడ' అనునది వ్యవహితముగనుండుటచేత నిది విభక్తి ప్రత్యయము కాదు గదా! పై నుదాహరింపఁబడినవన్నియు నన్నయ ప్రయోగములు.

౩. చతుర్థీవిభక్తి 'కొఱకు' అను ప్రత్యయము కేతన చూపలేదు. నన్నయ రచనములో ప్రయోగములు లేవు.

౪. పంచమీవిభక్తి – 'పట్టి' యుపయుక్తము కాలేదు.

౫. షష్ఠీవిభక్తి – 'యొక్క' ప్రయోగము లేదు.

౬. సంబోధనలో 'ఓయి' అని నన్నయ రచనమున లేదు.

ఆంధ్ర భాషాభూషణము నందలి విభక్తులతో, పై చింతామణిలో నిచ్చిన విభక్తులను సరిపోల్చి చూచినయెడల నది క్రీ. శ. 16-వ శతాబ్ది నాఁటి గ్రంథమని నిర్వివాదముగా నేర్పడును.

భాషాశాస్త్రపద్ధతి ననుసరించి మనము పరిశీలించిన తెలుఁగున విభక్తులు, కొన్ని శబ్దములుగా తొలుతరూపొంది, ఆ పెనుక వ్యవహార వశమున వానిలో వర్ణలోపాది వికారములవలన నవి విభక్తులైనవని గ్రహింపఁగలము.

ద్వితీయావిభక్తి - కూర్చి - ఇది 'కూర్చు' ధాతువునకు క్త్వార్థక రూపము.

పంచమీ ,, - పట్టి - 'పట్టు' ధాతువుయొక్క క్త్వార్థక రూపము.

పంచమీ ,, - కన్నన్ 'కంటెన్' అనునది.

'కు' ప్రత్యయమునకు అన్న - అంటే అను పదములు చేరునపుడేర్పడినవి.

కు+అన్న=కన్న
కు+అంటే=కంటె

'కంటె' అను విభక్తి ప్రత్యయములో 'టె' అను 'ఎ' త్వ రూపమే తప్ప వేఱొక రూపములేదు. దీనినిఁబట్టి తొలుత వ్యవహారములో వానికి + అంట్రే అని దీర్ఘస్వర యుక్తమై యుండెడిదనియు నవి రెండును కలిసిన పెనుక, వానికంటేనూ అను నముచ్చయార్థక 'ను' దీర్ఘస్వరముచ్చారణలో నుండెడిదని గ్రహింపనగును. క్రమముగా నా 'ను' లోని స్వరము పోయి పొల్లయి, 'న్' స్వరూపముతో వ్యవహృతమై 'కంటేన్', 'కంటెన్' అయినది. పై కారణముచేతనే, 'కంటె' అను విభక్తి ప్రత్యయము ద్రుతాంతమైనది యని సిద్ధాంతము.

'కు' షష్ఠీవిభక్తి ప్రత్యయముపై 'అగు' ధాతువు క్త్వార్థక రూపమగు 'అయి' చేరుటచే కు+అయి=కయి 'కై' అను రూప

మేర్పడినది. కాని 'కై' అనునది షష్ఠీవిభక్తి ప్రత్యయముగాక, చతుర్థీ విభక్తిప్రత్యయమైనది.

తృతీయావిభక్తి ప్రత్యయములగు, చేతన్, తోడన్ అనువానిఁ బరిశీలింతము.

చేతన్ - అనునది - చేయుశబ్దముయొక్క- తృతీయావిభక్త్యర్థక రూపము.

తోడన్ - అనునది - తోడు శబ్దముయొక్క- సప్తమీ విభక్త్యర్థక రూపము.

సప్తమీ విభక్త్యర్థకమగు 'అన్' ప్రత్యయము చేరుటచే నేర్పడినది.

తోడు+అన్=తోడన్.

పంచమి - వలనన్ - ఇది వలను శబ్దముయొక్క- సప్తమీ విభక్త్యర్థకము.

వలను+అన్=వలనన్.

షష్ఠీ - లోపల - లోపల+అన్ - సప్తమీ విభక్త్యర్థకము.

సప్తమి - 'అందు' - అనునది ప్రత్యేకముగా ప్రయుక్తమగుచున్నది.

ఒక్క- 'అందు' విభక్తి ప్రత్యయమేగాక, పైని చెప్పిన చేత, తోడ, వలన - అను వానికిఁగూడ ప్రత్యేక ప్రయోగములు గలవు.

పై వివరణమువలన 'తోడ' అనునది విభక్తి ప్రత్యయము కాదని స్పష్టముగాఁ దెలియుచున్నది గదా.

తెలుఁగున విభక్తి ప్రత్యయముల చరిత్ర చెప్పఁబూనిన నదియొక "మహాపెద్ద" గ్రంథమగును. దిఙ్మాత్రముగ సూచించితిని. వివుల పరిశోధనము గ్రంథాంతరమున వెలువడును.

ఇంకను, పై వ్యాకరణములయందు నిరూపితముగాని కొన్ని విషయముల నిందుఁ దెలుపుచున్నాను.

సముచ్చయార్థక విశేషములు

నన్నయభట్టారకునికవితయందు ప్రత్యక్షరము పరిశీలించినఁ గాని యాతని భాషారీతి మనకు గోచరింపదు. ఆ మహాశయునికవిత

ప్రసన్నగంభీరమైనది. మనకుప్రసన్నత బాహిరముగ గోచరించుచునే యుండును, ఇఁక గాంభీర్యమెట్లు ప్రదర్శితమైనదో చూడుఁడు.

నన్నయ పలుచోటుల సముచ్చయార్థకములగు, ఉను, ను, అను వానిని 'చార్థక' పర్యాయములుగా ప్రయోగించియున్నాఁడు. ఆ ప్రయోగ ములందెంత గంభీరార్థ మిమిడి యున్నదో యీ క్రింది యుదాహరణముల వలన నెఱుకపడఁగలదు.

౧. చు. అమలినతారకా సముదయంబుల నెన్నను, సర్వవేద శా
స్త్రముల యశేషసారము ముదంబునఁ బొందను, బుద్ధిబాహువి
క్రమమున, దుర్గమార్థజల గౌరవ భారత భారధీసము
ద్రముదరియింగ నీఁదను విధాతృనకైననుఁబోల నేర్చునే (ఆది. 1 – 19)

పై పద్యమున, ఎన్నను, పొందను, ఈదను, ఎనను అను స్థలములలో ప్రయుక్తములైన క్రియారూపములు వ్యతిరేకార్థకములుగాక, ఎన్నుటకు, పొందుటకు, నీదుటకు అను భావార్థకరూపములు. వానికి 'ను' చేర్చుటచేత, ఆ 'ను' శబ్దమున కర్థవిశేష మేర్పడినది. లోకవ్యవహార ములో మనము, రెండు మూఁడుపనులు చేయుటకు ప్రూనుకొని ఆ విష యము మాటాడునపుడు, "ఆ వనిచేయుటకున్నా," "దాన్ని చూచుట కున్నా" అని యీ విధముగా 'ను' దీర్ఘముగాను, ద్విత్వముగాను వ్యవ హరింతుము. పూర్వపు ప్రాతల యందుఁగూడ నిట్టి పట్టుల 'ను' అనునది దీర్ఘముగా ప్రాయుటకలదు. "అతిశయముగ బుద్ధిమంతుఁడగు బుధ నేవన్" అని యచ్చులోనున్న 'నేవన్' అనునది ప్రాత ప్రాతప్రతులలో 'నేవనూ' అని యుండును.

పై పద్యములో నట్టి జాతీయధ్వనిని నన్నయ 'ను'లో నిమిడ్చి యున్నాఁడు. అనఁగా వ్యావహారిక రీతిలో దానిని వివరించిన, "చుక్కలు లెక్క-పెట్టుటకున్నా, శాస్త్రములయొక్క- సారమును పొందుటకున్నా, భారత మహాసముద్రము ఈదుటకున్నా, బ్రహ్మకైనా శక్యమా? నా వంటివానికెట్లు సాధ్యమవుతుంది" అని చెప్పవలెను, ఇట్టి సందర్భ ములలో 'కు' వచ్చినపుడు "ను" 'కి' వచ్చినపుడు "ని" వచ్చును. (చేయఁజానికిన్ని, పొందఁజానికిన్ని – ఇత్యాది)

కాఁగా, 'ను' శబ్దమునకు నన్నయ యట్టి జాతీయధ్వని పూరకార్థ మును నంధానించి యున్నాఁడు. అనఁగా 'ను' అర్థవిశేష బోధకము.

ఉ. చ. అనిన...నాకు మనోరథంబులె
ల్లను సమకూరె నిష్టసఫలత్వము నొందె ధనాగమంబులం
చును, నెడనిశ్చయించి, (సభా) 1-281.

పై పద్యమున ఎల్లను అనునది "అన్నియును" "అన్నియూ" అనెడి సాకల్యార్థమును బోధించును. అంచును అనుదానిలో "ను" వ్యవహారములో వ్యక్తమగుచున్న "అంటూ" అను దీర్ఘస్వరమును సూచించును

3. ఇట్లే మఱియొక చోట నన్నయ శత్రర్థక చువర్ణమునకుఁ గల 'ఉను' వర్ణమునకు నర్థవిశేషమును గల్పించి యున్నాఁడు.

చ. కురుసింహవరూథము నిట్లుగ్రమ్మరిం :
చుచె యితఁడంచునుందగిలి..... (ఆది 4-207)

(ఇతడంచునున్ - వ్యవహారములో, "ఇతఁడఁటూ ఒకడు" అనే జాతీయ భావమే 'అంచునున్' లో నిమిడియున్నది.

ర. తరళ. వినతకోరె సపుత్రులనే..... వారికం
చెను బలాధికులైన వారిని (ఆది. 2-3)

ఇచట 'వారికంచే వీరేమంచివారు' అనే వ్యవహారభావమే "ను" లో నున్నది.

ఈ నన్నయ యొక్క-చోటనైన నీ 'ను' శబ్దమును నర్థము లేకుండ వాడఁడు. నేటి భారతముద్రణములో కొన్ని యెడల 'ను' ఉండవలసిన చోటనుండక ముద్రితమైయున్నది.

సీ. కొనుమని నాకుఁ జెప్పినను నేవురు నుప
యోగింపుడంటి.....(ఆది-7-211.)

కాని పై పద్యపాదమున నాకుఁ జెప్పినను అనుదానిలో "ను" అక్షాన పతితము. ఆ 'ను' 'నేవురు' అను పదములతోఁగూడి నుండవలెను.

సీ. ఱొనుమని నాకుఁ జెప్పిన నేవురును నుప, యోగింపుఁడంటి.

అని తాళపత్రప్రతి - ఇట్లున్ననే 'ను' సార్థకమగును. ఏవురును నుప యోగింపుఁడంటి - అనుచోట 'మీరైదుగురున్నూ ఉప యోగించండి' అని వ్యవహారరీతి ప్రయుక్తమైనది. ఇట్లే నన్నయ ప్రారంభమునఁగూడ నుపయోగించి యున్నాఁడు.

"ఇవియేనున్ సతతంబు నాయెడఁగరం బిష్టంబులైయుండు" (ఆది 1-12)

"ఇవియేనున్," అనఁగా ఈచెప్పఁబోవు ఐదున్నూ నా కిష్టములు' అని యర్థము.

ఓ. మనము సూక్ష్మదృష్టితో పరిశీలించి నట్లయితే యిట్టి 'ను' యర్థ విశేషము లెన్నియో నన్నయ ప్రయోగములలోఁ గానవచ్చును.

ఉ. నీవును బ్రహ్మచారివి వినీతుఁడ వేనును కన్యకన్ మహీ
దేవకులావ తంస! రవితేజ! వివాహము నీకు నాకు మున్
భావజ శక్తినైనయదిఁ బన్నుగ నన్నుఁ బరిగ్రహింపు సం
భీవనితోడ శుక్రుదయఁ జేయము నాకుఁ బ్రియంబు నావుడున్ (ఆది 3.125)

అను పద్యమున "నీవును" అను చోట "నీవాచూస్తే బ్రహ్మచారివి" అనియు "ఏనును" అనుచోట "నేనా చూస్తే కన్యకను" అనే కావ్యర్థము స్పష్టముగా ధ్వనించుచున్నది - ఇట్టి యర్థస్వారస్యమును గ్రహించియే నన్నయ కవిత నామూలాగ్రముగ జీర్ణించుకొన్న శ్రీనాథమహాకవి హరవిలాసనున పై పద్యము నిట్లనుకరించియున్నాఁడు.

ఉ. [1]ఏనును బ్రహ్మచారిఁ దరళేక్షణ! నీవును కన్యవింత కా
లానకు నీకుఁ బెండ్లియ ఫలంబగునేని విచారమేల స
న్మానముతోడ నన్ను మునిమాన్య వివాహముగమ్మ లెమ్మ కా
మేని తపంబులోని సగమిచ్చెదమాను తపోఽభిమానమున్ (హర.4-25)

---

1. కే. శే. ప్రభాకరశాస్త్రిగారు, హరవిలాస పీఠిక (9-వపుట) లో నన్నయ భట్టారక పద్యానుకరణోత్కృష్టమున శ్రీనాథుఁడిచ్చుట (పార్వతీ కపట పటుయూపశి వుల సంభాషణ ఘట్టమున) నౌచిత్యమును గోలోప్పోయెనని వ్రాసియున్నారు. కాని యీ సందర్భమున నేను పైని చూపిన కావ్యార్థస్ఫురణమే గలుగుటచేత ననౌచిత్యమను దోష మున్నట్లు లేదని యెఱుంగునది.

నన్నయ కవితలోని 'ను' శబ్దగంభీరార్థమును గ్రహింపఁజాలక లాక్షణికులును, వైయాకరణులును నిఘంటుకారులును నెట్టి యపార్థములకు పాల్పడిరో తెలియఁ జేయుచున్నాను.

2. కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహములో

క. కనకమయమైన యీ ప్రోలును

అనుపద్యమున '[1]ప్రోలికి' అని యూపవిభక్తికరూపము వాడక, నన్నయ 'ప్రోలునకు' అను అనూపవిభక్తికరూపము వాడినాడని వ్రాసినాఁడు. కాని యిచ్చట 'ప్రోలికి' అను దానికంటె 'ప్రోలును' అను రూపమే నన్నయ కవితారీతికి ననువుగనున్నది. కనకమయమైన యీ ప్రోలును – అనఁగా బంగారుమయమైన యీ "పట్టణమునున్నా" అనియర్థము.

ప్రౌఢవ్యాకరణమున బహుజనపల్లివారు.

క. ఐనము.....సంతానములే

కను..... (సంజ్ఞాపరిచ్ఛేదము లోని వ సూత్రలక్ష్యము)

అనుచోట 'లేక' కళయనియు దానిపై నున్న 'ను' ద్రుతప్రకృతికమని భ్రమియింతురనియు వ్రాసియున్నారు. మతియు వారే శబ్దపరిచ్ఛేదము లోని వ సూత్రమున "నామ సర్వనామఅులకును గళలగు నవ్యయంబులకును, గడపల సముచ్చయార్థక విశేష పాదపూరణంబులయందు 'ను' శబ్దంబు తఱుచుగ నగు" అని తెలిపియున్నారు. దీనినిఁబట్టి సీతారామాచార్యులు 'ను' పాదపూరణముగా భావించిరనుట స్పష్టము. కాని 'సంతానము లేకను' అనుచోట సంతానము లేకపోయినట్లయితే, లేకున్నచో, అను హేత్వర్థమే సూచించు 'ను' కాని, యది ద్రుతప్రకృతికము కాదు.

---

1. ప్రథమాశ్వాసము – విభక్తి ప్రకరణము. లక్షణము – విన్నమన్నకేలువీడు ప్రోలను నెడవింటమంటకేల వీటప్రోల నవఁగనొప్పు మతియనటులె యుత్వముపైన కారమొదవ కొన్ని కడలనీళ! (1927 ముద్రణము)

శబ్దరత్నాకరమున 'ను' శబ్దమునొద్ద "ఇవియేనున్" అను పద్య పాద ముదాహృతమైనది. (చూడుఁడు పుట. ౪౮౦) అందు 'ను' పాద పూరణార్థకమని వ్రాయఁబడియున్నది.

భావార్థకటకారము.

ప్రాచీన భాషలో భావార్థకటకారమునకు అచ్చుతో సంధి కార్యము జరిగినపు డెల్ల 'డ' కారమా దేశమగుచున్నది. ఇతర స్థలము లలో 'ట' కారము వేసినను 'డ' కారము వేసినను భంగ మేమియులేదు. కాని యీ క్రింది ప్రయోగములయందు 'ట' కారమున్న యెడల ప్రాసభంగమగును.

చ. వడిఁద్రిదశాలినోర్ప్పఁ డొక వానిరి బీరముగాఁగర్జు సె
ప్పు డదియు నీవుచేసిన తపోవిభవంబున...కు. సం. (10-151)

చెప్పుడు + ఆదియు, చెప్పుట + ఆదియు అని భావము.

నన్నయ.

షడరత్ని ధనుర్ధరుఁడై
య్యెడ నజితుఁడు గానవానిహీనుంగాఁ జే
యుడ నాకుఁ జతుర్వర్గము
వడయుట యని పృషతసుతుఁడు ప్రార్థించెమునిన్. (ఆది స ప్త. 16)

పై భారతపాఠమున చేయుడ (చేయుట+అ=చేయుటయే) అను పురాతన రూపమును పరిష్కర్తలు "చేయుడున్" అను నానంతార్యార్థక రూపముగా గ్రహించి ముద్రించినారు. ఆనంతార్యార్థముకంటె నిచ్చట భావార్థ మే యన్వయానుభగముగ నుండును. కావున "చేయుడ" అనునదియ నన్నయ ప్రయోగము.

క. సమచిత్తవృత్తులగు బు
ద్ధిమంతులకు నిపుడు దొరిపది ప్రశ్నవిచా
రము సేయవలయు నవిచా
రమునఁ బ్రవర్తిల్లుటది నరక హేతువగున్ (సభా 2-226)

ఇచట ప్రవర్తిల్లుట+అది. ప్రవర్తిల్లుడది యనియున్న నన్నయభాషా సంప్రదాయమునకు సరిపోవును. ముద్రితపాఠము సరికాదు.

భారతము లక్ష్మీపతి సోమయాజిగారు తమ వ్యాఖ్యలో "ప్రవర్తిల్లుట" అను దానిని "ప్రవర్తిల్లుడు" గానే గ్రహించిరి.

ఆంధ్ర వ్యాకరణసంహితాసర్వస్వమున తద్గ్రంథకర్త సామాన్యకవిప్రయోగములమాట యటుండగా ప్రాచీనమహాకవి ప్రయోగములనైనను సమగ్రముగాఁ బరిశీలింపలేదు. ఇంతకుముందు కేవలము కవిప్రయోగములనే యనేక గ్రంథములనుండి యెత్తిచూపిన బాలకవిశరణ్యకర్తయగు కీ. శే. గిడుగు వేంకటరామమూర్తిపంతులుగారిని నిరసించుచు నుపలబ్ధములైన ప్రయోగములను బాలవ్యాకరణ మతానుసారముగాను, ఆంధ్రశబ్దచింతామణ్యాంధ్రవర్ణనకారికావళి ననుసరించి దిద్దివేయుచు (అట్లు దిద్దుట కధికారమేమో?) తమ యిచ్ఛవచ్చినట్లు సిద్ధాంతములను చేసిరి. సర్వస్వ గ్రంథకర్త భారతాది గ్రంథములనైన నరిగా చూడలేదని యీ క్రింది సందర్భములను బట్టి బాహాటముగాఁ జెప్పనగును. సర్వస్వము- ప్రథమ సంపుటము 929 పుట ఔపవిభక్తుల నిరూపణ వివరణమున- నిట్లుగలదు.

ఔపవిభక్తికము — ఏమి

"ఏమిటి" అనునది వ్యవహారమున నున్నను మహాకవిప్రయోగ దృష్టము కాలేదు."

గ్రంథకర్తలకు కనిపింపలేదేమోగాని నన్నయనాఁటినుండి మహాకవుల ప్రయోగములలో 'ఏమిటి' రూపము కానవచ్చుచునే యున్నది. 'మి' వర్ణాంతమగు 'ఏమి' అను నవ్యయ మౌపవిభక్తికము. ఏమిటి, ఏమిటన్, ఏమిటికిన్ అను రూపములు దీనికిఁ గలుగును.

ఈ క్రింది ప్రయోగములను గమనింపుఁడు.

నన్నయ ఆది ఆ. 3౪ మానుగ వారలతోడ నీవు విగ్రహమొనరింప నేమిటికి
గౌరవభీబల కర్ణశిక్షలన్

సభా ఆ. ౬౭ నీ కార్మ్యము నీ యలుకయు నాకవి యేమిటికి

	ఆరణ్య	౧. ౧౩౭	భీమార్జునుల బాహుబల మేమిటికిన్
ఎట్టన-	,,	౫. ౧౧౫	మాకేమిటఁ గడమ
		౭. ౪-౭౩	అద్దేవుఁ డస్తమించుచేమిటన్
తిక్కన	విరాట	౧. ౧౮౭	మన కడకు నేమిటికి వచ్చెనొకో
		౨. ౨౧౪	ఏమిట నెట్టులరయవల సె నమ్మెయి
	భీష్మ	౧. ౪౮	ఏమిటివాఁడు
	ద్రోణ	౨. ౨౫౭	౪-౧౩౪, ౫-౧౦౫ ఏమిటికి
	శల్య	౨. ౭౪	ఏమిటి వాడపై యిచ్చితిపుడమి
	శాంతి	౫ ౩	ఏమిట రూపగుఁబురుషుండే
	ఆశ్వ	౨. ౧౮౫	ఏమిట నైనన్

తిక్కనకు ముందుగా పాల్కురికి సోమనారాధ్యుఁడు పండితారాధ్య చరిత్రమున నీ క్రింది ప్రయోగములు కావించియున్నాడు

ఏమిట — తక్కనాగమనంబుఁ జిక్కనేమిటను. పర్వత ప్రకరణము (౫౧-౭ పుట.)

ఏమిటికి-శివుమహత్త్వము మీఁదఁ జెప్పనేమిటికి మహిమ (౨౧పుట)
ఎనయఁబంచాక్షరి యింత యేమిటికి (౧౪౬-పుట)
మాటలేమిటికి మమ్మాటికి భక్తి (౨౫౬-పుట
మోచుడేమిటికి - (౫౦౬-పుట)
శ్రీనాథుఁడు - నైషధము- ౪౮-౬౯. ఏమిటికేఁ బ్రీదవానన తామరసంబెత్తి.
పోతన - భాగవతము చతుర్థస్కంధము ౭-౨౦ 'ఏమిటియందు'
పింగళినూరన- కళాపూర్ణోదయము ౫౫౧ 'ఏమిటి కతల్'

పైని చూపిన ప్రయోగములు స్పష్టముగా నచ్చులో కనఁబడుచుండఁగా గ్రంథకర్తలీ ప్రయోగములను చూడకయే మహాకవిప్రయోగదృష్టము కాలేదని యెట్లునాయ సాహసించిరో దురూహ్యముగ నున్నది. దీనికి కారణమిట్లు పొడగట్టు చున్నది. గ్రంథకర్తలు ప్రయోగములకై శబ్దరత్నాకర సూర్యరాయాంధ్ర నిఘంటువులను మాత్రమే పరిశీలింతురు గాని యసలు మూలగ్రంథములను చూడరు. ప్రస్తుత సందర్భమున సూర్యరాయ నిఘంటువున ప్రథమ సంపుటమున (పుట 862) ఏమి శబ్దము క్రింద

పైని నేను చూపిన ప్రయోగవిశేషము లేవియు చూపఁబడి యుండలేదు. ఆ నిఘంటువున లేవుగాన, గ్రంథకర్తలకు కూడ గోచరింపలేదు! ఇందు వింత యేమున్నది?

ఎల్లిదము

ఇట్లే సూర్యరాయాంధ్ర నిఘంటువుపై నాధారపడుటచేత సంహితా సర్వస్వకర్తలెట్లు వ్రాసిరో చూడుఁడు.

ప్రకీర్ణ పరిచ్ఛేదము రెండవ సంపుటము (పుట 1759)

"ఏలిదము=చులకదనము అనుచో దొలియుచ్చు మొదలగు ల కారమునకుఁ బాక్షికద్విత్వము గలుగఁగా బా.సమా. ౧౩ సూత్రము చేత ద్విత్వపరక దీర్ఘమునకు హ్రస్వము గలుగుటచేత ఏలిదము ఏల్లిదము ఎల్లిదము అను రూపద్వయము సిద్ధించును" అని 'ఏలిదము ఏల్లిదము' అను వానికిఁ గవి ప్రయోగములు చూపియిట్లు వ్రాసిరి. "నూ. రా నిఘంటువునఁ (సూర్యరాయనిఘంటువు పుట 837) బెక్కు ప్రయోగములు చూపఁబడెనుగాని లద్విత్వము ప్రానఘటితముగా నొక్కటైన లభింపదయ్యె" సూర్యరాయ నిఘంటువు చూపలేదుగాని, విజయవిలాసమున చేమకూర వేంకటకవి ప్రాసస్థానమున, నెంత చక్కఁగా నీ శబ్దమును ప్రయోగించినాఁడో చూడుఁడు.

క. ఎల్లిదమకంచుఁ బల్కితి
నెల్లిదమగుఁగాఁ దిరిగి యేఁ బైకొన్నన్. (౩-౨-౨)

తాయత

పుట "1755 తాయతు అను 'అ' కారమధ్య స్థితికిఁ బ్రయోగములు లేవు" అని సంహితా సర్వస్వమునఁగలదు. తంజావూరి రఘునాథుని రామాయణమున "మున్నిటిరాయని ముంజేతి వజ్రమయంపు హంపీరు తాయతయనంగ" అని 'య' కారమధ్యముగ యతిస్థానమునఁ బ్రయోగించియున్నాఁడు. రఘునాథుని రామాయణము 'ఆంధ్ర సాహిత్య పరిషత్తు' వారు ప్రకటించియున్నారు. అందీప్రయోగము ౪ - ౧౧ లో గలదు. కాని సూర్యరాయ నిఘంటువున (తృతీయ సంపుటము పుట 784) నీ ప్రయోగముదాహరింపఁబడలేదు, కావుననే సర్వస్వకారుల కంటఁబడలేదు.

సంస్కృత నాటకలోకము

S. Ramakrishna Sastry, M.A., B.O.L.

నాటకమున ముఖ్యముగా సంవాదము, గానము, నభినయము, రసమును నాల్గుగంగము లుండును. ఈ నాల్గును వేదములలోనే కలవు. ఈ విషయమే భరతశాస్త్రమున నిట్లు దెలుపఁబడినది.

శ్లో॥ ఏవం సంకల్ప్య భగవాన్ సర్వవేదా ననుస్మరన్,
నాట్యవేదం తత శ్చక్రే చతుర్వేదాంగసంభవం॥ అధ్యా I. 16.

జగ్రాహ పాఠ్య మృగ్వేదా త్సామభ్యో గీతమేవచ,
యజుర్వేదా దభినయాన్ రసా నాథర్వణాదపి॥ 17.

ఋగ్వేదములో 'యమ-యమీ సంవాదము, సరమా - ఫణి, ఇంద్ర-మరుత్, పురూరవస్ - ఊర్వశి' మొదలైన పదమూఁడు సంవాదములు గలవు. మఱియు యజ్ఞయాగాదులందు ఋత్విగ్గణ మిరుకక్షలుగా నేర్పడి సంవాదసూక్తములను పఠింతురు. గానము సామవేదమునుండి గ్రహింపఁబడినది. యజుర్వేదమునుండి యభినయము గైకొనఁబడినది. రసము, వాచిత్రయము, తాళాద్యనుసారముగ నృత్యము సల్పుటయు, నథర్వవేదమునుండి స్వీకరింపఁబడినవి. అభినయ మనుకృతి విశేషము. వీని సమాహారమే నాట్యము-నాటకమునగును గాన, వానిబీజములు వేదకాలమునసే కలవనుట స్పష్టము. కాని చెదరియున్న నాటకాంగములు మాత్రము నాటకము కాఁజాలవు గదా.

బ్రాహ్మణయుగమున వైదిక కర్మకలాపములలోఁ గొన్ని క్రియావిశేషములందు నాటకధర్మములు ద్యోతకమగుచున్నవి. ప్రాచీన కాలమున 'సోమక్రయమును, మహావ్రతము' ను ప్రధానములు. సోమక్రయములో సోమరక్షకులగు గంధర్వులనుండి సోమమును పొందుట యనునది యనుకరింపఁబడెడిది. కాన నిదియొక నాట్యవిశేష మనఁదగునని కీర్తింపఁడితుఁడు దెలుపుచున్నాఁడు. ఇఁక 'మహావ్రతము' శరదృతువు

నందుఁ జేయఁబడు నొక విధమైనయాగము. ఇందు నార్ద్ర శ్వేతచర్మ ఖండముతొఱ కొకయ శ్వేతవర్ణుఁడగు వైశ్యునకు నీలవర్ణుఁడగు శూద్రునకు జరిగిన కలహము వర్ణింపఁబడినది. ఇది సాంఖ్యాయనారణ్యకమునను, తైత్తిరీయసంహితలోఁగూడఁ గలదు. ఈ మహావ్రతాచరణ కాలమున వర్షాగమనార్థము కన్యకలందఱు నగ్నిచుట్టునుజేరి నృత్యము చేయుదురఁట. కాపీతకిబ్రాహ్మణమున నృత్తాదుల ప్రళంసగూడఁ గలదు. సూత్ర కాలమునాఁటికి నాటకరచనావిధానము పరిణతికి వచ్చియుండును. పాణిని నటసూత్రములను పేర్కొనినాఁడు. 'పారాశర్య శిలాలిభ్యో భిక్షునట సూత్రయోః', 'కర్మంద కృశాశ్వాదిభిః' (IV, iii-110-111) అని, శైలాలి, కృశాశ్వనులు నాటకలక్షణకర్తలు. 'శైలాలినో నటాఃా, కృశాశ్వినో నటాఃా' (అని కౌముదివృత్తి). ప్రప్రథమమున నటశబ్దము పాణిని యష్టాధ్యాయిలో వాడఁబడినది. భ్వాదిగణము :— నట - నృత్తే (810 వ ధాతువు); నట - నృత్తే (872 వ ధాతువు). చురాదిగణము - నట - అవస్పందనే (అవస్పందనం నాట్యం) దీనికి కౌముదిలో నిట్లు వివరణ మీయఁబడినది.

'నట-నృత్తే ఇత్థమేవ పూర్వమపి పఠితం, తత్రాయం విశేషఃా, పూర్వం పఠితస్య నాట్యమర్థఃా. యత్కారిషు నటవ్యపదేశఃా. వాక్యార్థాభినయో నాట్యం; ఘటాదౌతు నృత్యం వృత్తం చార్థఃా, యత్కారిషు నర్తకవ్యపదేశఃా. పదార్థాభినయో నృత్యం. గాత్ర విక్షేపమాత్రం నృత్తం'

వీనిని బట్టి పాణినికాలమున నాటకకళ పరిణతికి వచ్చినదనుట స్పష్టము.

క్రీ. పూ. 150 సం. ప్రాంతము వాఁడగు పతంజలిమహర్షి కాలమున నాటకరచన సాగినదని యతఁడు మహాభాష్యమునఁ జేర్కొనిన 'కంసవధ, బలిబంధన' ములవలన స్పష్టమగును. ఆ కాలమున నాటక ప్రదర్శనములు మూఁడువిధముల సాగుచుండెనని పతంజలి వాక్యములను బట్టి నిర్ణయింపవచ్చును. మొదటిది, శోభనికులు, అవఁగా నటులు పాత్ర ధారణమొనర్చి నాటకమాడుట. రెండవది, చిత్రప్రదర్శనము. రంగులు వేసిన బొమ్మలతో కథను ప్రదర్శించుట. మూఁడవది, గ్రంథికులు లేక,

కథకులు చేయునది. ఉదా :- బొమ్మలికథలను బోలినవి. పతంజలి వాక్యములివి.

'ఆత్రాపి యుక్తాః, కథం? ఏతావ దేతే శౌభికానామ ఏతే ప్రత్యక్షం కంసం ఘాతయంతి, ప్రత్యక్షంచ బలిం బంధయంతీతి. చిత్రేషు కథం? చిత్రేష్వపి ఉద్ధూర్ణాని పతితాశ్చ ప్రహారా దృశ్యంతే కంసస్య కృష్ణస్యచ. గ్రంథికేషు కథం, యత్ర శబ్దగ్రంథన మాత్రం లక్ష్యతే? తేఽపిహి తేషాం ఉత్పత్తి ప్రభృత్యా వినాశాత్ బుద్ధి ర్వ్యవచక్షణా సతో బుద్ధివిషయాన్ ప్రకాశయంతి. అతశ్చ సతో హ్యమిత్రాపి దృశ్యంతే. కేచిత్ కంసభక్తా భవంతి, కేచి ద్వాసుదేవభక్తాః. వర్ణాన్యత్వంచల్వపి పుష్యంతి. కేచిత్ కాలాముఖా భవంతి, కేచిత్ రక్తముఖాః'-ఆధ్యా III, పా I. సూ 26.

పై దానిలో 'శౌభిక' పదమునకు నాట్యగురువనికాని నాట్య వివరణకర్త యనికాని వ్యాఖ్యానించుటకు 'ప్రత్యక్షం కంసం, ఘాత యంతి' యను వాక్యము బాధకమగును. మఱియు నాట్య మొక వృత్తిగఁజేసికొని కొందఱు జీవించునట్లు పతంజలి యీ క్రింది సూత్రముల వలన నిదర్శనములగుచున్నవి. 'నటస్యశ్రుణోతి గ్రంథికస్య శ్రుణోతి' I - iv - 29; 'అగాస్ నటః' II, iv, 77; 'నటస్య భుక్తం' II - iii - 67; 'నట మాహ్వానః' III ii - 127.

రామాయణమందు నటనర్తక ప్రసంగమేకాక, నాటకసమాజ ములను గురించికూడఁ గలదు.

శ్లో. నారాజకే జనపదే ప్రభూత నటనర్తకాః
ఉత్సవాశ్చ సమాజాశ్చ వర్ధంతే రాష్ట్రవర్ధనాః (అయోధ్య, సర్గ 67, శ్లో. 15.)

విషయ మిట్లుండగా, సంస్కృతనాటకము గ్రీకునాటక పరిచయ ప్రభావమున ప్రాదుర్భావ మొందినదని వీబరు మొదలైనవారు తలంచిరి. అలెగ్జాండరు, మినాండరుల మూలమున గ్రీకుదేశముతో భారతదేశము నకు సంబంధమున్నదని తెలియుచున్నను, గ్రీకు సంస్కృత నాటకములు రెండింటిలోఁగూఁడ నంకవిభాగము, నంకసంఖ్య, యంకాంతమున పాత్రల నిష్క్రమణము, రంగస్థల ప్రసాధనమందిరాది సాదృశ్యము, పాత్రముఖ మున నూతనపాత్ర ప్రవేశసూచన, పాత్రాదుల ప్రవేశనిష్క్రమణము,

జనాంతికాపవారితాదులలో సామ్యమున్నను, గ్రీకు నాటకము ను సంస్కృతనాటక మనుకరించినదని చెప్పఁజూచుట సాహసము. అలెగ్జాండరునకు భారతదేశముతోఁ బరిచయము గలుగకపూర్వమే యీ దేశమున నాటకబీజములు స్వతంత్రముగ మొలకెత్తెనని వెనుకనే చూపిన వేదములు, పాణిని, భరతమునుల రచనలనుండి తెలియఁగలదు. కాన గ్రీకు సంస్కృతనాటక సాదృశ్యము లాదృచ్ఛికములే కాని, ప్రయత్నోపపన్నములు గావు. గ్రీకు పురాణకథలకు రామాయణాది కథలకు సాదృశ్యముండ లేదా. ఇఁక 'తెర' శబ్ద పర్యాయపదమైన "యవనిక" పదము గ్రీకుశబ్దవాచియగు 'యవన' పదముతోఁ సంబంధము గలదను వాదము కలదు. ఇది 'అయోనియన్' (Ionian) శబ్దమునుండి పరిణమించినదని శబ్దశాస్త్రజ్ఞుల విశ్వాసము. ఈ తెరగుడ్డ పర్షియా దేశమునుండి గ్రీకుల యోడలమీఁద భారతదేశమునకుఁ దీసికొని రాఁబడినది. అందుచే నది 'యవనిక' యని వ్యవహరింపఁ బడినది. దీనికి ప్రాకృతరూపము 'జవనిక'. ఇంతకంటె గ్రీకులతోఁ 'తెర' శబ్దమునకు సంబంధమేమియు లేదు. సిరియా, బాక్ట్రియాదివిదేశవస్తువులకుఁగూడ 'యవన' శబ్దము వాడఁబడినది. యథార్థమునకు సంస్కృతనాటకమందలి నేపథ్య (తెర) పదమునకుఁ దుల్యమైన శబ్దము గ్రీకునాటకమున లేదని కీత్తు పండితుఁడుగూడ తన సంస్కృతనాటకగ్రంథమున 61, 62 పుటలలోఁ దెలిపి నాఁడు. కాన, నీపదమును పట్టుకొని సంస్కృతనాటకము గ్రీకునాటక నాటకానుకరణ మనుట తప్పు. ఇట్లే 'యవన' శబ్దము గ్రీకుస్త్రీలను సూచించుచు సంస్కృతనాటకమున రాజునకు యవనస్త్రీలు ప్రతీహారిణులుగా నున్నట్లు చెలుపును. నుష్యంతుఁడు 'యవన వనితాభిః పరివృతః' అని చెల్పఁబడినాఁడు. గ్రీకుస్త్రీలు సుందరులగుటఁజేసి భారతదేశరాజులు వారిని వర్తకులవద్ద కొనెడివారని కీత్తు తెలుపుచున్నాఁడు. ఈ నాటకాచారము గ్రీకులలోఁగాని వారి నాటకములలోఁగాని లేదు. ఇందుచే భారతీయనాటకములు గ్రీకునాటకములపై నాధారపడినవని వాదించుట పొరపాటు. సంస్కృతనాటకము గ్రీకునాటకము ననుకరించెననుట యథార్థమే యైనచో, సంస్కృతనాటకములు వీరశృంగార రసభేదములతో నుండక మోదవిషాదాంత భేదములతో నొప్పెడివి. మఱియు సంస్కృత

నాటకమున నాయకవధ నిషిద్ధమను నియమముండెడిది కాదు. అంకము రంగములుగా విభజింపఁబడియుండెడివి. నాంది, ప్రస్తావన భరత వాక్యము లుండెడివి కావు.

ఇంద్రాదిదేవతలు బ్రహ్మదేవుని సమీపించి, తమకు వినోదము గల్గించుటకై నాట్యశాస్త్రమును సృష్టించవలసినదిగా ప్రార్థించిరఁట. అంత బ్రహ్మ వారి ననుగ్రహించి,

శ్లో॥ సర్వశాస్త్రసంపన్నం సర్వశిల్ప (ల్ప) ప్రవర్తకం
నాట్యాఖ్యం పంచమం వేదం సేతిహాసం కరోమ్యహం॥ భరత I – 16

అని నిశ్చయించి నాట్యవేదమను పంచమవేదమును చతుర్వేదములనుండి యంగములను గ్రహించి నిర్మించిఁనాడఁట. తర్వాత విశ్వకర్మచే నొక నాట్యమండపమును నిర్మింపఁజేసి యందు భరతమునిని నాట్యకళను ప్రదర్శింప నాజ్ఞాపించినాఁడు బ్రహ్మ. అంత దేవత లందఱు సంతసింప 'ధ్వజమహ' మను నింద్రవిజయోత్సవసమయమందు బ్రహ్మ రచించిన 'అమృతమంథన'మను సమవాకారము నప్సరసలు, గంధర్వులు, నారదుఁడు మొదలైన వారిచే భరతుఁ డాడించెను. ఇందు లకుఁ దమ పరాజయప్రదర్శనమును సహింపఁజాలక రాక్షసులు దేవతలపైఁ దిరుగఁ బడగ, నింద్రధ్వజముచే వారు పరాజితులైరి. పిమ్మట విఘ్న శాంతికై రంగాధిష్ఠానదేవత లేర్పరుపఁబడిరి. కొంతకాలము తర్వాత బ్రహ్మ భరతమునిని కైలాసమునకుం గొనిపోయి యట మహేశ్వరుని సమక్షమున 'త్రిపురదాహ'మను డిమము నాడింపఁగ, శివుఁడు ప్రీతిచెంది నాట్యోపయోగములైన లాస్యతాండవ విద్యలను సర్వమును భరతునికి నేర్పవలసినదిగా తన యనుచరుఁడగు తండుపున కాజ్ఞాపించెనఁట. అంత నతఁడు నృత్తమును, తదీయాంగహారములను, కరణములను, రేచకములను, సకలాంగ సకలాభినయములను భరతునికి నేర్పెనఁట. బ్రహ్మదేవుఁడు సృష్టించిన నాట్యవేదమును తనశిష్యులగు భరత, నారద, రంభా హూ హూతుంబురులకు నేర్పఁగ, వారైదుగురు నైదు సంహితలను వ్రాసిరఁట. అందు రంభాసంహిత స్వర్గలోకమునను, భరతసంహిత భూలోకమునను, తుంబురుహూహూకృత సంహితలు పాతాళలోకమున ప్రచారమొందినవి.

నాట్యవేద కథ

భరతుఁడు నాట్యమును, నారదుఁడు వాదిత్రమును, రంభ నృత్తమును ప్రవర్తింపఁ జేసిరట. ఇది భరతుని నాట్యశాస్త్రమందు కల కథ.

శారదాతనయుని భారప్రకాశనమున నీకథయే కొంచెము భేదముతో నున్నది. స్వాయంభువమనువు రాజ్యపాలనమునఁ గలిగిన వినుగును దొలగించుకొనుటకై యేదైన నొక వినోదమును తెల్పుమని తన తండ్రియగు సూర్యుని వేడఁగ, నతఁడు మనువున కీకథ చెప్పినాడఁట. పూర్వము బ్రహ్మదేవుఁడు తన తండ్రియగు విష్ణువు నొద్దకుఁబోయి వినోదమేదైనఁ జెప్పుమని కోరఁగా, నతఁడతనిని శివు నొద్దకుఁబంపెనట. అతఁడు మహేశ్వరు నొద్దకుపోయినపు డాయన, తనశిష్యుఁడగు నందికేశ్వరుని తనయొద్ద నభ్యసించిన నాట్యవేదము నతని కుపదేశింపుమని యాజ్ఞాపించెను. అంత నందికేశ్వరుఁడు బ్రహ్మకు నాట్యవేదమును బోధించినాఁడట. నాట్యప్రయోగమునకై బ్రహ్మ నటులకొఱకు స్మరింపఁగా భరతముని శిష్యులతోనహా యుద్భవించినాఁడు. వారిని నాట్యవేదము ననువదింపుమని సరస్వతి నన్నిధానమున బ్రహ్మ జెప్పఁగా వారు వివిధాంగములతో నాట్యవేదము నభ్యసించి రాగభావ సమన్వితముగా బ్రహ్మసమక్షమున ప్రదర్శించి మెప్పువడసిరి. బ్రహ్మ వారి నాట్యప్రదర్శనమునకు మెచ్చి వారు ముల్లోకములలో భరతులని పేరుగాంతురనియు, నాట్యవేదమునకు భరతమని కీర్తి గల్గుననియు వారి నాశీర్వదించెను. స్వాయంభువమనువు సూర్యునివలన ప్రేరేపఁబడి బ్రహ్మదేవుని నాట్యవిద్యకై వేడఁగా, నతఁడు భరతులను మనువు వెంటవంపెను. భరతులు భూలోకమునకుఁబోయి దేవలోకమున ప్రదర్శించిన గాథలనన్నింటి నచట ప్రదర్శించి మెప్పుబడసిరి. మనువుకోరికపై భరతులు నాట్యశాస్త్రమును 'దేవ దశసాహస్రి-శతసాహస్రి'యను రెండు భాగములుగా రచించిరట. అదే భరతశాస్త్రమని ప్రసిద్ధి పొందినది.

ఈకథల పరమార్థము నాట్యశాస్త్ర మతిప్రాచీన మైనదనియు, ప్రపంచజీవనమువలన వినుగుచెందినపుడు వినోదమునకై యిది యనుభవింపఁదగినదనియు స్పష్టమగుచున్నది. ఈ విషయము నాట్యశాస్త్రమున నిట్లు తెలుపఁబడినది.

శ్లో॥ దుఃఖార్తానాం శ్రమార్తానాం శోకార్తానాం తపస్వినాం
విశ్రాంతి జననం కాలే నాట్య మేతన్మయా కృతం॥ భరత 1-104

భరతుని నాట్యశాస్త్రమున నృత్తము, నృత్యము, నాట్యముగూడ వివరింపఁ బడినవి. కాన వానినిగూర్చి ముందుగాఁ దెలిసికొనుట ముఖ్యము.

నృత్తము, నృత్యము, నాట్యము, అభినయము

నృత్ (dance) ధాతువు ఋగ్వేదమునఁగలదు. దీనివలన నృత్త నృత్య శబ్దములు పుట్టినవి. 'నట్' (pretend) ధాతువు పాణినికృత యష్టాధ్యాయిలో మొదట వాడఁబడినది. నట్ ధాతువునుండి నాట్య, నాటక శబ్దములుద్భవించినవి. కాన నీ రెంటిలో నృత్ ధాతువే ప్రాచీన మనక తప్పదు. 'గాత్ర విక్షేపమాత్రం నృత్తం' అని. శరీరావయవ విక్షేపము నృత్త మగును. ఇది తాళలయాన్విత మైనది. ఇందు చేతులతో తాళమును, పాదములతో చిందులును వేయఁబడును. ఇది ప్రాక్తనమానవుఁ డభ్యసించిన కళ. ఇందలి యంగవిన్యాసమునకును, చేష్టలకు నర్థముగాని, భావనుగాని లేదు. మాటలతో నిందు సంబంధమేలేదు. అందుచే గీతములను పాడుటతో నిందు చొక్యములేదని వేరుగ చెప్పనక్కరలేదు. నృత్త మొకనియతమైన పద్ధతిలో నుత్సాహకరమై కనులపండువుగామాత్ర ముండును. ఇట్టి నృత్త మునకు పటహాది వాద్యవిశేషములు సాయపడవచ్చును. నృత్తమందలి లయాన్విత శరీరావయవ విన్యాసమున కర్థముచేక పోవుటచే, నర్థవంతముగా నవయవవిక్షేప మొనర్చుట నృత్యమైనది. దీని కభినయము తోడై, కొన్ని యర్థములకుఁగొన్ని సంజ్ఞలు సాంకేతికము లేర్పరుపఁబడినవి. ఇవియే ముద్రలు, హస్తములను పేరితో పెలసి యభినయదర్పణమందు వివరింపఁ బడినవి. ఇందు కూడ మాటల కవకాశము లేదు. దీనిలో పదార్థాభినయము మాత్రముండును. ఈ సంజ్ఞాపూర్వక మూకాభినయమువలన నర్థభావములు ద్యోతకమగును. ఈ నృత్య ముద్ధతమై యార్భాటముతో నుండిన తాండవమందురు. ఉదా:- శివతాండవము. ఈ నృత్యము సుకుమార కోమలమైన చో లాస్యమందును. ఉదా:- పార్వతి నృత్యము. నృత్యమున పదార్థసూచకమగు హస్తవిన్యాసమే కాక, తాళలయాను గుణమైన నృత్తముగూడ కలిసి వర్తించును; పదార్థాభినయమగు నృత్యము

కంటె శ్రేష్ఠముగ వాక్యార్థ రసభావాభినయము నాట్యమైనది. కాన, రసావస్థల ననుకరించుట నాట్యమనఁబడును. 'అవస్థానుకృతి ర్నాట్యం' అని. రసావస్థ కథయందు కాని తటస్థింపదు. కథాపాత్రల రసావస్థల ననుకరించి ప్రదర్శించుట కవకాశము గల్గించునది నాటకము. కాన నాటకము నాట్య రూపమున ప్రదర్శింపఁబడును. యక్షగానములలో నృత్త, నృత్య నాట్యములు మూఁడును ప్రయోగింపఁబడును. నాటకమున నృత్త, నృత్యముల కవకాశము లేదు. నృత్యము నేయువారు నర్తకీ, నర్తకులనియు,నాటకమున నటించువారు నటీనటులనియు వ్యవహరింపఁబడుదురు. నాట్యనర్వస్వదీపి కోపోద్ఘాతమందలి విషయములను బట్టి నాట్యము రూపకముగాఁ జాలదు. అందు 37 విధములైన నాట్యములు దెలువఁబడినవి. ఇట నాట్యమనఁగా నృత్తనృత్యములే యగును. నాట్యము క్రింద తాండవ నర్తన లాస్యములనునవి కూడనందుఁ జేర్పఁబడినవి. ప్రస్తుతకాలమున భరతనాట్య మనఁగా భరతనృత్య మని యర్థమగును, కాని రూపకము, లేక నాటక మని యర్థము కాదు. ఐనను భరతనృత్యమని వ్యవహారము లేదు. మాళవికాగ్నిమిత్రమున నాట్యశబ్దము నృత్యపరముగా వాడఁబడినది. నాటకము నటన (pretend) గలది. ఇందభినయము మాత్రముండును. ఇదికూడ నీమచ్చలన మాత్రమే యగును.

ప్రాచీన నాటకములలో నాట్యముతోఁ బాటు నృత్త నృత్యము లుపయోగింపఁబడినవి. అభినయమువలన నర్థము విశదమగును. కాన,

రూపకములు – ఉపరూపకములు

నది చేర్పఁదగినదే. నృత్తమువలన నేప్రయోజనమును గనఁబడకున్నను నది చేర్పఁబడుటలో కారణ మేమని యాత్రేయాదిమునులు భరతుని ప్రశ్నింపఁగా, నతఁడు వినోదకరణముగా దానిని జేర్చితినని యిట్లు సమాధాన మిచ్చెను.

శ్లో॥ వివాహ ప్రసవావాహ ప్రమోదాభ్యుదయాదిషు,
వినోదకరణం చేతి నృత్త మేత త్ప్రవర్తితం ॥.....భరత II. 248.

'అమృత మంథన' మను ప్రాచీన సమవాకార, 'త్రిపురదాహ' మను ప్రాచీన డిమ నాటకములలో నృత్తనృత్యములుండెనని ధృఢముగాఁ జెప్ప

వచ్చును. పతంజలి పేర్కొనిన 'కంస వధ, బలి బంధ'ములలోఁగూడ నృత్తనృత్యములుండి యుండవచ్చును. కాని యేదియు నిశ్చయము గాఁజెప్పఁజాలము. అట్లే కాళిదాసు పేర్కొనిన రామిల, సౌమిలుల నాటకములని వినవచ్చు 'శూద్రక కథ, మణిప్రభ' లందుఁ గూడ నృత్త నృత్యము లుండవచ్చునేమో. ఈ నాటకములన్నియు నేఁడు మనకు కానరావు. కనుక వీనిని గూర్చి యేమియు నిర్ణయింపలేము. రామిల సౌమిలులు భాసునికంటె పూర్వులో లేక, భాసకాళిదాసుల మధ్య కాలమువారో కూడ తెలియరాదు. ఇఁక దృశ్యమాన భాసకాళిదాసాదుల నాటకములలో మాత్రము నృత్తనృత్యముల కవకాశము లేదు. ఈ మార్పు నాటకములలో నెప్పు, డెట్లు వచ్చినదని తర్వాత విచారణ. నృత్తము భరతుని నాట్యశాస్త్రమున వినోదము గూర్చుటకై కూర్పఁబడి నదని మెనుకఁ దెలిసికొంటిమి. ప్రాచీనగ్రీకు నాటకములందుఁ గూడ నృత్యగీతములకు మొదట ప్రాధాన్య మొనఁగఁబడినను, తర్వాత ఇనక్కలీను, సాఫోక్లీజు నాటకములలో నృత్యగీతములకు ప్రాధాన్యము తగ్గుచువచ్చి, క్రమముగా వానిని తీసివేసి, వాచక సంభాషణములకు, భావవికాసమునకు పాత్రపోషణమునకు ప్రాముఖ్య మొనంగి, నాటక ములు గాంభీర్యముతోఁ గూడుకొనినట్లుగా రచింపఁబడినట్లే, భాసకాళి దాసాదులు దమనాటకములందు నృత్తనృత్యములను లోపింపఁజేసి, చమత్కార సంభాషణము, భావగంభీరమైన కవిత్వము, వ్యక్తి శీల విశేష ము నుద్దీపింపఁజేయు పాత్రపోషణము, రసమయ సన్నివేశములు, రమణీయ కథాకల్పనము మొదలైన వానితోఁ దమ నాటకములను విశేష రసవంతములుగా నొనర్పసాగిరి. ఇందుచే నాటకములు పూర్వము వలె కేవలము వినోదజనకములగుట కంటె, విగళితవేద్యాంతరత్వ మును గూర్చు బ్రహ్మానందమును గలుగఁజేయఁ జాలినవి. కాన వినోద కరములగు నృత్త నృత్యములను లోపింపఁ జేయుటవలన, నంత కంటె నధికతరమైన ప్రయోజనము సిద్ధించి, నాటకకళ పరిపక్వమునకుఁ దేఁబడి నది. ఇట్టి గంభీరనాటకములు చిత్తసంస్కారముగల పండితుల గౌరవమును మాత్రమే సంపాదింపఁగలవు, కాని సామాన్యజనులు వాని నభినందింపలేరు. కాన జనసామాన్యమునకు వినోదకరమైన నృత్త

నృత్యగీతాదులతోఁ గూడుకొనిన నాటకములు శరణ్యము గాక తప్పదు. వినోదముకంటె నానందము గరిష్ఠమైన మనోస్థితి. అందుచే దానిని గూర్చు కళ యుత్తమైనది కదా. ఇందుచే కాళిదాసాదులు దమ నాటకశ్రేష్ఠములలో నృత్తనృత్యగీతముల లోపింపఁజేసిరి. ఈమార్గమునే తర్వాత నుత్తమ నాటకకర్తలు కాఁగోరు వారనునరించిరి. వినోదజనకత్వమే లక్ష్యముగాఁగల తర్వాతికవులు గొందఱు దమనాటకములలో నృత్తనృత్యముల కవకాశమిచ్చుచు గీతములను వాడిరి. ఇందుచే నాటకములు రెండువిధము లాయెను. వీనినే తర్వాత లక్షణకర్తలు రూపకములనియు, నుపరూపకములనియు పేర్కొనిరి. ఉత్తమ నాటక కళ ప్రతిపాదించిన నృత్తనృత్యగీతరహితములు రూపకములనఁబడెను. నృత్తనృత్యగీతములతోఁగూడిన నాటకము లుపరూపకములనఁబడెను. 'అవస్థానుకృతి ర్నాట్యం, రూపం దృశ్యతయోచ్యతే. రూపకం తత్స మారోపాత్' అని దశరూపకము. ధీరోదాత్తాదినాయకుల యవస్థలను నటుఁడభినయపూర్వకముగా ననుకరించుట నాట్యమగును. ఆనాట్యము నీలపీతాది రూపములవలెఁ జూడఁదగిన దగుటచే రూపకమని చెప్పఁబడినది. నటునియంమ రామాదినాయకుల యవస్థల నారోపించుటచేఁ గలిగిన యా రూపమే రూపక మనఁబడినది.

భావప్రకాశనమున రూపకములు నాట్యభేదములుగల రసాత్మకములనియు, నుపరూపకములు నృత్యభేదములుగల భావాత్మకము లనియు స్పష్టపఱుపఁబడినవి. హేమచంద్రుని కావ్యానుశాసనమున నేయమనునది నేటి యుపరూపకముగను, పాఠ్యమనునది నేటి రూపక ముగను యర్థమగును. కోహలాచార్యుఁడు రూపకములందలి నృత్య సంగీతముల బాహుళ్య వైరళ్యములను బట్టి క్రమముగ దేశి మార్గవిభాగ ముచేసి, ప్రసిద్ధములైన దశరూపకములను మార్గములనియుఁ దెలిపి, దేశిక్రింద 'డోంబిక, హల్లీస, రాసకా' దులను బేర్కొనినాఁడు. రూప కోపరూపకములు కలిసి భరతముని నాట్యశాస్త్రమున 24 ను, నగ్ని పురాణమున 27ను, శారదాతనయుని భావప్రకాశనమున 30యు, సింగ భూపాలుని రసార్ణవసుధాకరమున 20యు, విశ్వనాథుని 'సాహిత్య

దర్పణమున 28 యుఁ దెలుపఁబడినవి. వీనిలో ప్రసిద్ధ దశరూపకములు రూపకములనియు, మిగిలినవి యుపరూపకములనియు గ్రహింపఁబడినవి.

దశరూపములకువలె వీనికి లక్షణముగాని, వివరణముగాని స్పష్టముగా లేదు. వివిధలాక్షణికులకు వివిధోపరూపకముల లక్షణమును గూర్చి యభిప్రాయభేదము లుండుటయే కాక, వాని సంఖ్యలలోఁగూడ హెచ్చు తగ్గులున్నవి. ఇవి వివిధ నృత్యభేదములతోఁ గూడిన కథావస్తువు గలవి.

ఉపరూపక వివరణము

(1) భాణము:- ఇది యొరువిధములు. కేవలము సంస్కృతమున్నచో శుద్ధము, సంస్కృత ప్రాకృతములున్నచో సంకీర్ణము, వివిధ భాషలున్నచో చిత్రమునగును. వస్తువునుబట్టిగూడ నిది మరల మూఁడు విధములగును. భీకరమైనచో నుద్ధతము, కోమలమైనచో లలితము, రెండును కలసినచో లలితోద్ధతము నగును. ఇందు వర్ణనలు, దేవతాస్తుతులు, రాజగుణ ప్రశస్తియు, మఱియు భయానక సంఘటన లుండవలెను. కాని స్త్రీలుండరాదు. గానము, సంభాషణము, నుదాత్తరంగములు నుండును. కఠినము, కష్టమయములైన సంఘటన లిందుండవలెను. దీనిని భాణిక మనికూడ నందురు.

(2) భాణిక:- భాణమునఁగల యితివృత్తానులుండి లలితాభినయయుత విట, వీథమర్ద, విదూషకులతోనుండి యిది వాక్ప్రమత్తాకారము వలన సామాజికుల కుద్రేకము గల్గించును. ఇందు శృంగార రసము, నుత్తమనాయిక, మందనాయకుఁడు, ముఖ ప్రతిముఖ నిర్వహణసంధులు, కైశికీ భారతీ వృత్తులు, పాంచాలీరీతి, యొక చేయంకము, పది లాస్యాంగములునుండి యుచితస్థానమున తాళ లయ లుపయోగింపఁబడును. దీనిని స్త్రీలే నటింపవలె. ఉదా:- వీణావతి, కామదత్త.

దీనినే కొందరు లాక్షణికులు 'డోంబిక' యనిపేర్కొనిరి.

శ్లో॥ ఛన్నానురాగ గర్భాభి ర్యుక్తిభి ర్యత్ర భూపతేః
ఆవర్జ్యతే మన స్సా తు మసృణా డోంబికా మతా॥

(3) రాసకము:- ఇందొకచే యంకము, నైదు పాత్రలు, మూఁడు సంధులు, వివిధభాషలు, కైశికీ భారతీ వృత్తులు, ప్రసిద్ధనాయికా నాయ

కులు, నుదాత్తభావములు, వీథ్యంగములు నుండును. సూత్రధారుఁ డుండఁడు, పిండీబంధాదులతోఁగూడిన నాట్యముండును.

(4) నాట్యరాసకము:- ఇది యొకటేయంకము, నుదాత్తనాయకుఁడు, నుపనాయకుఁడు పీఠమర్దుఁడు, విప్రలంభశృంగారముతోఁగూడిన హాస్యము ప్రధానముగ, వాసకసజ్జిక నాయికగ, ముఖనిర్వహణ సంధులు, నన్నిలాస్యాంగములు, బహుతాళలయస్థితి, కలది. ఇందు వస్తువు కల్పితమై దివ్యముగాని మానుషముగాని కావచ్చును. ఉదా:- విలాసవతి.

లాస్యాంగములనఁగా నివి పది:- (i) గేయపదము=కేవల గీతము; (ii) స్థితపాఠ్యము = నిలుచుండి పఠించునది; (iii) ఆసీనము=కూర్చుండి పఠించునది; (iv) పుష్పగండిక=వివిధ వాద్యములతోఁగలసిన నృత్యము, (v) ప్రచ్ఛేదము = ఖండితనాయికా వియోగగీతిక; (vi) త్రిగూఢకము= సమవృత్తములతో, మృదుశబ్దములతో ప్రదర్శనము (vii) ద్విగూఢకము = వివిధాభినయములతో, విస్పష్టభావములతో, వివిధ సంసాంచారీ సందోహముతోఁగూడిన నృత్యము (viii) ఉత్తమోత్తమము=ఆనన్ను లను గమనింపక యాతురతతో మాట్లాడుట (xi) ఉక్తప్రత్యుక్తము = కోపముతో భయంకరముగా మాట్లాడుట (x) సైంధవము = వక్రోజ ములు, మేఖలలు కదలుచుండఁగా దేశభాషలో చేయు నృత్యము.

(5) ప్రస్థానికము:—ఇందొకటే యంకముగల్గి ముఖనిర్వహణ సంధులుండును. ప్రథమానురాగమువలనగాని, ప్రయాణమువలనఁగాని శృంగారముపుట్టి వీరముగ పరిణమించును. ఇదియొకభేదము. రెండవ విధమున రెండంకములు, శైశికీవృత్తి, నటవిటచేటాదులగు హీన నాయకము, పానగోష్ఠి, యితర వినోదములు, ముఖనిర్వహణ సంధులు నుండును. ఉదా:- శృంగారతిలకము.

(6) నర్తనకము:- ప్రేక్షణకము:- ఇవిరెండును కొంచెముభేదము గల యొకటే రూపకము. దీనిని కొందఱు ప్రేంఖణమనిగూడ పేర్కొనిరి.

శ్లో॥ పదార్థాభినయం యత్ర లలితం చ లయాన్వితం
కురుతే నర్తకీ యత్ర సోపి నర్తనకః పునః॥

దీనికి నాట్యదర్పణమున నీ విధముగా వివరణము గలదు.

'యస్య పదార్థాభినయం లలితలయం సదసిన ర్తకీ కురుతే తన్న ర్తనకం, శమ్యా, లాస్య, చ్ఛలిత, ద్విపద్యాది.' అని. ఇది శమ్యాకిన్నర సంబంధమైన చ్ఛలితము లాస్యముగల్గి, శృంగార వీర రౌద్రమయమై గర్భావమర్శ సంధులుండి, నేపథ్యభాషితముతో నొప్పి, నాల్గు వృత్తులుండి, సూత్రధారుడు లేకయుండునది. ఉదా:- వాలివధ, నృసింహ విజయము, త్రిపురమర్దనము, కామదహనము మొ॥

(7) హల్లీసకము:- ఒకటి లేక రెండంకములు, ముఖావమర్శ సంధులు, 7-10 నాయికలు, 5, 6 నాయకులు, లలితులు, దక్షిణులు, విప్రామాత్య క్షత్ర వణిక్కులుండి, యతితో లాస్యమును, ఖండ, తాళ, లయ విశ్రామములతోడ నొప్పును. ఉదా:- కేలిరైవతము

శ్లో॥ యన్మండలేన నృత్తం స్త్రీణాం హల్లీసకం తు త ప్యాహుః,
తత్తెల్లికో నేతాస్యాత్ గోపస్త్రీణా మివ మురారిః॥

(8) ఉల్లోప్యకము:- ఒకటి లేదా మూడంకములుగల్గి, యవమర్శసంధి మాత్రములేక, హాస్య శృంగార కరుణరసములుండి, నల్గురు నాయికలతో నొప్పి, మూడు భాగముల గేయము గలది యుల్లోప్యకము. ఇందు నాయికా నాయకులు చతురోజ్వలులు. ఉదా:- దేవీ మాధవము, ఉదాత్తకుంజరము.

(9) కావ్యము:- ఏకాంకము, హాస్య శృంగార రసములు, నన్ని వృత్తులు, ముఖ ప్రతిముఖ నిర్వహణసంధులు, లలితోదాత్త నాయకుడు, (విప్రుడో, యమాత్యుడో వణిజుడో) కులజ వేశ్యలు నాయికలు గలది. ఇందు భగ్న తాళము, ద్విపద, ఖండము, మాత్రలు, నక్కడక్కడ లాస్యమునుండి, విట, చేట, స్త్రీల చమత్కార సంభాషణ లుండును. ఉదా:-గౌడవిజయము, సుగ్రీవ ఖేలనము, యాదవోదయము.

(10) పారిజాతకము:- ఏకాంకము, ముఖనిర్వహణ సంధులు, వీర శృంగార రసములు, దేవ, ఋత్రియులైన యుదాత్త నాయకులు, స్వీయ, గణిక, కలహాంతరితలగు నాయికలు నలుగురు గాని యెనిమిది మంది కాని యుండి దండకాసకమున సమర్థు లగుదురు. మతీయు వర్ణమాత్రా, ఖండతాళ, గాథా, యపసారత్రయ, చిత్రకథాన్వితము గావలెను. ఉదా:- గంగాతరంగిక.

(11) నల్లాపకము :- ముడంకములు గల్గి, కథ ప్రసిద్ధమో, యుత్పాద్యమో, మిశ్రమమో యై, యుండును. ఇందు శృంగార హాస్యములు తప్ప మిగిలిన రసములుండును. ప్రతిముఖము మినహా మిగిలిన నాల్గు సంధులును, సాత్వతీవృత్తియు గల్గి, ధూర్తుడు కుపితుడు నగు నాయకుడు కపటయుద్ధమున నెనుకొ్కనును. ఉదా:- మాయాకాపాలికము.

(12) శిల్పకము:- నాల్గంకములు, నాల్గువృత్తులు, హాస్యశాంతేతిర రసములు, బ్రాహ్మణనాయకుడు, ఊఢ, పునర్భువు, కన్య నాయికలు గలది. ఉదా:- కనకావతీ మాధవము

(13) గోష్ఠి:- ఒక ఱేయంకము, శృంగారరసము, 9, 10 ప్రాకృత నాయకులు, 5, 6 గు రందక త్తెలు, నుదాత్తముకాని కల్పిత కథ, కైశికివృత్తి, ముఖ, ప్రతిముఖ నిర్వహణ సంధులును గలది. ఉదా:- కైవత మదనిక.

(14) కల్పవల్లి:-హాస్యశృంగార రసములు, నుదాత్త నాయకుడు, నుపనాయకుడగు పీఠమర్దుడు, వాసకసజ్జిక లేదా యభిసారిక నాయిక, ముఖ ప్రతిముఖ నిర్వహణ సంధులు, నుదాత్తవర్ణనలుగల కథ, ద్విపది, ఖండ, రథ్య, వాసక తాళము, లయత్రయము, దశలాస్యాంగములు నుండునది. ఉదా:- మాణిక్యవల్లిక.

(15) శ్రీగదితము:- ప్రసిద్ధనాయకుడు, భారతీవృత్తి, గర్భావమర్శేతర సంధులు, నొకఱే యంకము, కులజయగు నాయిక, విప్ర

లంభశృంగార రసము గలది. దీనిని కొందఱు 'షిద్దకము'గను, మఱి కొందఱు 'ప్రస్థానకము'గఁగూడఁ దెలిపిరి. ఉదా:- క్రీడారసాతలము

శ్లో॥ సఖ్యాः సమక్షం భర్తుర్య, దుద్ధతం కృత్ర ముచ్యతే
మసృణం చ క్వచి ద్ధూర్తచరితం షిద్దక స్తు సः ॥ — అభినవభారతి.

(16) దుర్మల్లిక లేక, మతల్లిక, లేక దుర్మిలిత:- నాల్గంకములు, ప్రౌఢనాయిక, గర్భేతర సంధులు, చౌర్యరతము గల్గి, పతిభేదమును దూతిక తెల్పి ధనమును గ్రహించును. ప్రతియంకమున నాట్యముండును. ఇందమాత్య పురోహిత తాపసుల చిక్కులుండును. కైశికీ, భారతీ వృత్తులును, కొలఁదిమంది నాయకులు నుండురు.

(17) మల్లిక, లేక మణికుల్య:- రెండంకములు, భోగ శృంగారము, కైశికివృత్తి, గర్భావమర్శేతర సంధులు, గలిగి నృత్యముండును.

(18) విలాసికः- ఒక లే యంకము, గర్భావమర్శేతర సంధులు, హీననాయకుఁడు, ప్రసిద్ధకథ, పది లాస్యాంగములు, విదూషక, విట, వీథమర్దులు నుందురు.

(19) రామాక్రీడము లేక ప్రేరణము:- హాస్యరసము, ప్రహేళికా, ఋతువర్ణసంయుతము.

(20) త్రోటకము:- నాటకము కానిది త్రోటకము, 5, 7, 8, 9, యంకములుగల్గి, శృంగార రసప్రధానమై, ప్రత్యేంక విదూషక విలసితమై, యొప్పునది. ఉదా॥ విక్రమోర్వశీయము.

నాట్యనర్వన్వదీపికలోఁ దెలుపఁబడిన 37 నృత్యభేదములలోఁ గొన్ని, ప్రత్యుపరూపకమందును వ్యవహరింపఁబడగలవు. కాన నివి నాట్య విశేషములతోఁగూడిన కథలగును. వీనిలో నుదాత్తకథావస్తువు తక్కువగా నుండును. విశేషముగా సామాన్యజన వినోదము కొఱకివి యవలంబింపఁబడును. కూచిపూడి భాగవతుల ప్రదర్శనము లిట్టివై యున్నవి.

సంస్కృతనాటకములలో పాత్రోచితభాష కెక్కువప్రాధాన్య మీయఁబడినది. కథానాయకుఁడైన రాజును, ఋషులు సంస్కృత భాషను మాట్లాడగ, స్త్రీలు విదూషకుఁడును శూరసేని ప్రాకృతములో మాట్లాడుదురు. ఈ ప్రాకృతము సంస్కృతమునకు చాలదగ్గరగా నుండును. కాని స్త్రీలపద్యములు, పాటలును మహారాష్ట్రిప్రాకృతములో నుండును. మహారాష్ట్రిభాష పాటలకు ప్రసిద్ధమై రాష్ట్రేతర ప్రదేశములకుఁ గూడ వ్యాపించినది. నీచపాత్రలు మాగధిప్రాకృతమును మాట్లాడుదురు. నాటకములు, లేదా, రూపకములు ప్రఖ్యాతోత్పాద్య మిశ్రభేదముగల వస్తువుతోడను, ధీరోద్ధత, ధీరోదాత్తాది చతుర్విధనాయకులతోడను, స్వీయ పరకీయ వేశ్యయను త్రివిధనాయికా భేదమువలనను, వీరశృంగారాది నవరసభేదముతోడను, భిన్నసంధులు, భిన్నాంకములతో పరస్పరము గలసి కూర్పఁబడుటచే దశవిధరూపక నిర్మాణమున కవకాశము గల్గినది. అందు.

దశవిధ రూపక వివరణము

(1) మహానాటకము:-ప్రఖ్యాతమైన యితివృత్తముగల్గి, ధీరోదాత్త నాయకునితో వీరశృంగారములలో నొకటి ప్రధానరసమై, యైదు మొదలు పదియంకములతో నొప్పియుండునది, ఉదా:-శాకుంతలము, ముద్రారాక్షసము. మొ॥

(2) ప్రకరణము:- కల్పితమైన యితివృత్తముగల్గి, ధీరశాంతునితో పది యంకములు గల్గి, మిగిలిన యన్నివిషయములందు నాటకమును బోలియుండునది. ఉ॥ మృచ్ఛకటికము, మాలతీమాధవము, మల్లికామారుత ప్రకరణము మొదలైనవి.

(3) భాణము:- కల్పితమైన యితివృత్తముగల్గి, ధూర్తచరితము నేకాంకము నేకపాత్రప్రయోగమున, ముఖనిర్వహణ సంధులతో మాత్ర మొప్పి, లాస్యాంగము లుపయుక్తములై, వీరశృంగార రసములు నూచ్యములగునది. ఉ॥ ముకుందానందము.

(4) ప్రహసనము:- సర్వవిధముల భాణతుల్యమై, హాస్యరస ప్రధానమైనది. ఉ॥ లటకమేళనము

(5) వీథి :- భాణతుల్యమై, కైశికివృత్తితో శృంగారరస ప్రధానమై, యొకరు లేక యిద్దరు పాత్రల ప్రవేశము గలది. ఉదా:- మాళవిక.

(6) అంకము:- ప్రఖ్యాతేతివృత్తము, కరుణరస ప్రధానము, నేకాంకము భాణతుల్యము నైనది. ఉదా:- యయాతి.

(7) వ్యాయోగము :- ప్రసిద్ధమైన యితివృత్తము గల్గి, ముఖ, ప్రతిముఖ నిర్వహణమాత్ర సంధులతో నొప్పి, ధీరోద్ధతనాయకోపేతమై, శృంగార హాస్యేతర రసములుగల్గి, స్త్రీనిమిత్త యుద్ధముతో నొప్పియుండునది. ఉదా:- నరకాసురవ్యాయోగము.

(8) సమవాకారము:- ప్రఖ్యాతేతివృత్తము గల్గి, మూఁడంకములతో, వీరరసప్రధానమై, యవమర్శేతర చతుస్సంధులు గలది. ఉదా:- సముద్రమథనము.

(9) డిమము :- ప్రఖ్యాతేతివృత్తము, ధీరోద్ధతనాయకము, నవమర్శేతర చతుస్సంధులు గల్గి, రౌద్ర రసప్రధానమై, నాలుగంకములు గలది. ఉ॥ త్రిపురదాహము.

(10) ఈహామృగము :-మిశ్రేతివృత్తముగల్గి, నాల్గంకములలో ముఖ ప్రతిముఖ నిర్వహణ త్రిసంధులతో నొప్పి, ధీరోద్ధతనాయకయుతమై, స్త్రీ బలాత్కారకథ ప్రధానమై, నివారితయుద్ధము, వధహీనము గలది. ఉదా:- రుక్మిణీహరణము. ఈ దశవిధనాటకములు గాక మఱియు,

(11) నాటిక :-కల్పితేతివృత్తము గల్గి, నాల్గంకములతో, ధీరలలితనాయకోపేతమై, శృంగారరసము ప్రధానముగా గలది. ఇది నాటక ప్రకరణ లక్షణమిశ్రితము. స్త్రీ ప్రధానమైన యీ రూపకమునకు 'నాటిక' యను స్త్రీలింగనామ ముచితముగ నున్నది. ఉదా॥ రత్నావళి; ప్రియదర్శిక. (ప్రస్తుతకాలములో నాటికలని వ్యవహారలోనున్న వచన నాటకములకు దీనికి సంబంధము లేదు.)

	అంకములు	సంధులు	కథ	రసము	నాయకుడు	వృత్తి	పాత్రలు	విశేషము
1. భాణము	1	ముఖ నిర్వహణ	కల్పితము	వీరశృంగార	విటుడు	భారతి	1	ధూర్తచరిత్రము
2. వీథి	1	,,	,,	శృంగార	చేటీ, చేట, విట	కైశికి	1 – 2	
3. ప్రహసనము	1	,,	,,	హాస్య			పలువురు	
4. అంకము	1	,,	ప్రసిద్ధము	కరుణ	ప్రాకృతనరులు	భారతి		
5. వ్యాయోగం	1	ముఖ, ప్రతిముఖ, నిర్వహణ	,,	వీర రౌద్ర	ధీరోద్ధతుడు		,,	స్త్రీ నిమిత్త యుద్ధము
6. సమవాకారం	3	ఆపమశ్శ్రేతరములు	,,	వీరము	దేవదానవులు		,,	కపటోపద్రవ శృంగారము
7. ఈహామృగం	4	ముఖ, ప్రతిముఖ, నిర్వహణ	మిశ్రము	,,	ధీరోద్ధతుడు		,,	స్త్రీ బలాత్కార కథ
8. డిమము	4	ఆపమశ్శ్రేతరములు	ప్రసిద్ధము	రౌద్రము	ధీరోద్ధతులు, దేవకిన్నెర గంధర్వులు – 16		,,	
9. నాటకము	5 – 10	5	ప్రఖ్యాతము	వీర, శృంగార	ధీరోదాత్తుడు		,,	
10. ప్రకరణము	10	5	కల్పితము	శాంతము	ధీరశాంత బ్రాహ్మణ వైశ్యులు		,,	
11. నాటిక	4		కల్పితము	శృంగారము	ధీరలలితుడు	కైశికి	,,	

వీనిలో నాటకమును తర్వాత ప్రకరణము ముఖ్యమైనవి. మిగిలినవి నామమాత్రములు. ఇట్లు వివిధమైన పాత్రలకు, రసములకు, కథలకుఁ దగినట్లు నాటకభేదములు గల్పింపఁబడి, వివిధజాతులుగ నవి విభజింపఁబడినవి. ఇందు రాజులైన క్షత్రియులకు, మంత్రులైన బ్రాహ్మణులకు, నింక వైశ్యులకు, విటులకు చేటులకే కాక, దేవ దానవ యక్ష కిన్నరాదులగు వివిధజాతులకు ప్రాధాన్యముగల నాటకములు ప్రత్యేకింపఁబడినవి. ఈ విధముగ దేశ కాలపాత్రలఁబట్టి సాధ్యమైనంతవరకు భేదములు గుర్తింపఁబడి నాటకములు విభజింపఁబడి, లాక్షణికులచేత వర్గీకరింపఁబడినవి. తత్ఫలితమే దశరూపకవిభాగము.

నాటక పరిణామము

నృత్యనాట్యములను వేరుచేసి నృత్యముగల నాటకము లుపరూపకములనియు, నృత్యరహితములై యభినయమే ప్రధానముగాఁ గల నాటకములు రూపకములనియు విభేదింపఁబడిన తర్వాత, దశవిధరూపకములు క్రమముగా నెట్లు పరిణమించినవో విచారించుట తగిన విషయము. పైనఁ బేర్కొనిన దశవిధరూపకములలో భాణప్రహసన వీథ్యంక వ్యాయోగము లైదు నేకాంకికలు. నాటకప్రకరణము లైదు మొదలు పదియంకములు గలవి. మిగిలినవి మూఁడు నాల్గంకములు గలవి కదా. ఏకాంకికలలో నొకటియగు యంకమనునది నాటకభాగమగు నంకనామమునే వహించియున్నది. దీని కుత్సృష్టికాంకమని తర్వాత రూపకలక్షణ కర్తలు పేరుపెట్టిరి. ఇందుచే నాటక మంతర్విభాగము నొంది, యంక నామము వహింపక పూర్వమే, యంకనామ పారిభాషికముతో నొక నాటకభేద ముండెననుట స్పష్టము. దాన ప్రాచీననాటకము లంక విభాగము లేకయే యొప్పెడివనియు తలఁపవచ్చును. అట్లగుటయు నుసంభావ్యమే. పాశ్చాత్యదేశమున క్రీ. పూ. 6-65 సం.ల మధ్య వెలసిన 'సెనికా' యను రోమాయకవికిఁ బూర్వమున్న గ్రీకురోమాయ నాటకకర్త లెవరును నాటకము నంకములుగా విభజింపలేదు. ఆ పనికిఁ బూనుకొనిన

మొదటి పాశ్చాత్య నాటకకర్త 'సెనికా'యే. ప్రాచీనపాశ్చాత్య నాటక కర్తలగు ఇస్కిలీసు, సాఫోక్లీజు, యురిపిడీసు, అరిస్టాఫనీసు, మినాండరు, ప్లాటసు, టెరెన్సు మొదలైనవారు తమనాటకములను నిరంకముగాను, లేదా, యేకాంకికగను వ్రాసినవారే. కాన నాటక మేకాంకరూపకము నుండియే క్రమముగా యనేకాంకరూపకముగ పరిణమించినదని యూహింపవచ్చును. ఇందుచేఁ గూడ సంస్కృత దశరూపక భేదములలో నేకాంకికలు ప్రాచీనములనియు, ననేకాంకికలు వాని పరిణామములనియు శ్రూహించుటలో దోషముండదు. ఇట్లే పాత్రల నాధారము చేసికొని విచారించినచో నేకపాత్రగల నాటకము బహుపాత్రలుగల నాటకము కంటె ప్రాచీనమైనదనియుఁ జెప్పవచ్చును. ప్రాచీనగ్రీకునాటక మూలకర్త యగు 'తీస్పీ'జొక్క-పాత్రనే ప్రవేశఁబెట్టఁగ, తర్వాత నాటకకర్తయగు 'ఇస్కిలీసు' తన నాటకమున నిద్దరుపాత్రలను మాత్రమే ప్రవేశఁ బెట్టెను. పిమ్మట క్రమముగా నాటకకర్తలు దమ నాటకములలో బహుపాత్రలను ప్రవేశపెట్టిరి. ఈ పరమధర్మమునుబట్టి యాలోచింపఁగా సంస్కృతనాటక దశకములో 'భాణ' మనునది యేకాంకికయు, నేకపాత్ర ప్రవేశమును గలది. మఱియు నిది ప్రధానములైన మూలరసములగు వీరశృంగారములు గలది. ఇందు ప్రారంభాంత్యములుగల ముఖ నిర్వహణసంధులు మాత్రమే గల్గి, కథాక్రమపరిణామమునకు విశేషావకాశముండదు. ప్రాచీనరూపకములు కేవలము వినోదమే పరమార్థముగాఁ గలవి కాని, బ్రహ్మానందజనకత్వము ముఖ్యప్రయోజనముగాఁ గలవి కావు. కనుక, కథావస్తువు కల్పితమై, ధూర్తునిచరిత్రతోఁ గూడి, యొక విటపాత్రచే సర్వము నిర్వహింపఁబడెడిది. అదియే 'భాణ' భేదమున వ్యవహరింపఁబడినది. మెనుకఁదెల్పిన మహావ్రతాచరణ సందర్భమున నొక 'బ్రహ్మచారి మాగధుఁడు'ను నొక 'పుంశ్చలి'యుఁ బరస్పరము బహునీచముగ సంభాషించుటయు, నతినీచముగఁ బ్రవర్తించుటయు గలదు. వీనినిబట్టి వైదిక క్రియాచరణ సందర్భమునఁ గూడ లౌకిక సంభాషణము రూపుదాల్చిన దనవచ్చును. ఈ వైఖరియే తర్వాత నాటకములలో విదూషక విటచేటుల సంభాషణరూపము దాల్చినదని చెప్పవచ్చును. ఇట్టి యనాగరిక కథావృత్తమునుండి క్రమముగా పరిణమించి,

ప్రసిద్ధ కథా వస్తువులతో, నుదాత్తనాయక చరిత్రము, పంచసంధుల క్రమపరిణామముతో మహానాటకము పరిపక్వస్థితికి వచ్చినది. ఆక్రమ పరిణామమెట్లు జరిగినదో విచారింతము.

'భాణముతో' సమానమైన యంకము, కథ, సంధులు, రసము మొదలైనవి కలది 'వీథి'. ఈరెంటికి భేదము పాత్రసంఖ్యలో మాత్రమే, యందు నొక్క-పాత్రయే యధికము. కాన వీథి, భాణముపై పరిణామమని చెప్పవచ్చును. కథా సంధ్యంకాదులు సమానమైన, పాత్ర సంఖ్యాభివృద్ధితో హాస్య, కరుణ రసభేదములతో నొప్పినవి యంక, ప్రహసనములు. ఏకాంకికభేదములలో నధిక (ప్రతిముఖమాత్ర) సంధితో పరిణామమొంది, యుద్ధృతరసములగు వీరరౌద్రములతో గూడి, ధీరోద్ధతనాయకేతివృత్తము గలది వ్యాయోగము. అంక, ప్రహసన, వ్యాయోగములలో నెందరైన పాత్రలుండ వచ్చును, కాన వస్తువైశాల్యమున కవకాశము గల్గినది.

ఇందుచే నధికాంకములకు, సంధులవిన్యృతికిఁగూడ దారి తీయఁబడినది. ఇఁక నుత్పాద్యకథను తగ్గించి ప్రఖ్యాతకథకు ప్రాముఖ్య మేర్పడినది. వ్యాయోగమునుండి డిమ సమవాకార, యీహామృగములను నాటకభేదము లేర్పడినవి. పై యెనిమిది నాటకములందు వచ్చు చిల్లర పాత్రలు, నుద్ధృతరసములు, నల్లకల్లోలములు, యుద్ధములు మొదలైనవి ప్రకరణమునకు దారితీసినవి. దీనియందు పదియంకములు, పంచసంధు లుండుటచే ధాన, విట, వేశ్యాదిపాత్రలుకూడ నుందురు. కులజ నాయికయు బ్రాహ్మణనాయకులు వికల్పముగా నుండిరి. ఇందుచే సరసేతివృత్త మిందుగూడ లోపమైనది. ప్రకరణ నాటకములమధ్య నీయుభయ రూపకలక్షణములతో నొప్పి నాటిక బయలుదేరినది. ప్రకరణముపై మెరుఁగుగా నాటకము సరసేతివృత్తమాత్రముతో నుదాత్తనాయక చరిత్రమును గ్రహించినది. విశేషించి దీరోదాత్త నాయకుఁడగు కులీనుఁడు, గుణవంతుఁడుమాత్రమే పరిగ్రహింపఁబడి యీతనికి ప్రాధాన్య మంగీకరింపఁబడినది. తత్ఫలితముగా నాటకము శ్రేష్ఠమైన

దిగా పరిగణింపఁబడి పరిపూర్ణస్థితి నొందినది. ఇందుచేతనే 'నాటకాంతం సాహిత్యం, కావ్యేషు నాటకం రమ్య' మ్మని ప్రసిద్ధి చెందినది. అభిజ్ఞాన శాకుంతలనాటకమునుబట్టి, కాళిదాసుని కాలమునాఁటికి నాటకరచన పరిపూర్ణస్థితికి వచ్చినదని నమ్మవచ్చును. కాళిదాసునికంకు పూర్వుఁడైన శూద్రకుఁడు మృచ్ఛకటికప్రకరణమును రచించుటచే, నాటక పరిణతికిఁబూర్వము ప్రకరణము వర్ధిల్లినదనుట స్పష్టమగును. ఇఁక శూద్రకునికిఁబూర్వము మిగిలిన యష్టవిధరూపకములు ప్రబలినవని యూహింప వచ్చును. కాని యవి యిప్పుడు కానరాక నశించియుండవచ్చును. లక్షణమునకుఁబూర్వము లక్ష్యముండి యుండును కదా. మహానాటకములు బయలుదేరిన తర్వాత క్షుద్రనాటకము లంతరించి యుండును. శూద్రకునికిఁబూర్వము భాసమహాకవి కొన్ని యేకాంకనాటకములను రచించినాఁడు. కాని యవి భాణ, వీథ్యంక, ప్రహసన, వ్యాయోగజాతుల కెంత మాత్రము చేరవు. ఆనాటకలక్షణములు భాసుని యేకాంకనాటకములకుఁ బట్టవు.

దశరూపక వంశవృక్షము.



సంస్కృతమున నాటకములు రసనాయకాది భేదముచే వివిధ జాతులుగ (Types) తయారైనవి. ఇవి బహుప్రాచీనములగుటచే

తత్కర్తల కాలములుగూడ నిశ్చయముగ నిర్ణయింప వలనుగాక యభిప్రాయ భేదములతోఁ గూడినవి. వీనిలోఁగొన్ని నాటకములు పాశ్చాత్య పండితుల యభినందనములకుఁ గూడ పాత్రమై, భారతావనికిని, సంస్కృత భాషకుఁ గూడ నెక్కువ గౌరవమును సంపాదించి పెట్టినవి.

సంస్కృత నాటకములు – తత్కర్తలు

విరుచి 'యుభయాభిసారిక'మను భాణమును శృంగార రసప్రధానముగ రచించినాఁడు. ఇది కూర్పులో నరళమై, తర్వాత రచింపఁబడిన భాణములకు లక్ష్యప్రాయముగ నున్నది. ఈశ్వరదత్తు (వీరేశదత్తు) 'ధూర్తవిటసంవాద' మను భాణమును వ్రాసినాఁడు. ఇందు నాంది లేదు, కాని స్థాపన లఘువుగా నున్నది. సూత్రధారుఁడు ప్రవేశించి యాకాశభాషితముగా నటితో సంభాషించి వర్షాకాలమును గూర్చి పాడును. ఇది శృంగారరస ప్రధానమైనది. విటుఁడు తలవని తలంపుగా వేశ్యవాటికకుఁ బోయి, యక్కడ కనఁబడిన మిత్రునితో వేశ్యావృత్తాంతమును గూర్చి ప్రసంగించును. శ్యామిలకుఁడు (పై ఈశ్వరదత్తుని కుమారుఁడు) 'పాదతాడిత' మను భాణమును రచించినాఁడు. శూద్రకుఁడు 'పద్మప్రాభృతక'మను భాణమును వ్రాసినాఁడు. ఇందలి స్థాపన చిత్రముగా నున్నది. సూత్రధారుఁడు ప్రవేశించి యైదుపద్యములలో నాశీర్వాదరూపమైన నాంది, ఋతువర్ణనాదులను వర్ణించును. ఇది శృంగారరస భూయిష్టమైనది. విటుఁడనేకవేశ్యలతో చమత్కారమైన సంభాషణ చేయుచు, మధ్య సంప్రాప్తముగు మిత్రులతో మాట్లాడుచుండును. వారి కనేకవేశ్యలతో సంపర్కముండును. ఇందు భరతవాక్యము లేదు.

భాసుఁడు

కాళిదాసునకుఁ బూర్వము భాససౌమిల్లకాది కవులు నాటకములను రచించినట్లు కాళిదాసే చెప్పుకొనెను. సౌమిల్లకుఁడు రచించిన 'శూద్రక కథ, మణిప్రభా'ది నాటకములు నేఁడు కానరావు. కాని, క్రీ. పూ. 4వ శతాబ్దివాఁడగు భాసుఁడు రచించిన నాటక చక్రమున పదమూఁడు నాటకములు మాత్రము సుమారొక యర్థశతాబ్దమునకుఁ బూర్వము మహామహోపాధ్యాయ టి. గణపతిశాస్త్రిగారి కృషిమూలమున బయలుపడినవి. ఈతని నాటకములలోఁ గొన్ని యేకాం

కికలు, మిగిలినవి యైదారంకములు గూడ గల్గియున్నవి. ఈ నాటకము లన్నియు చమత్కార కథాకల్పనము గల్గి రమణీయ సన్నివేశములతో కళానైపుణ్యమును చాటుచున్నవి. ఈతఁడు రామాయణ భారత భాగవతకథలను, వత్సరాజకథలను నితివృత్తములుగా గ్రహించి నేర్పుతో మార్పులుచేసి రసవంతముగా నాటకీకరించెను. ఈతని నాటకరచన కాళిదాసాదులచేఁ గూడ స్తుతింపఁబడిన దనఁగా నీతని నాటక శిల్పనైపుణ్యమును గూర్చి వేరుగ చెప్పనక్కరలేదు. భాసుని తర్వాత వెలసిన సంస్కృత నాటకరచయిత లందఱును భాసుని నాటకమండలికొన్ని సన్నివేశములనో, పద్యభావములనో దమ నాటకములం దనుకరించుటయో, యనుసరించుటయో చేసిరి. ఇందుచే భాసుఁడు సంస్కృత నాటకకర్తలకు గురుపీఠమని యంగీకరింపక తప్పదు. ఈతఁడు గొప్ప ప్రతిభావంతుఁడు. ఈతని నాటకములు దశరూపకాది సంస్కృత నాటకలక్షణగ్రంథములకుఁ బూర్వమే రచింపబడుటచేఁ గాఁబోలు వీనియందలి ప్రధానరసమును నిర్ణయించుట కష్టముగా నున్నది. కాని నవరసభరితములై యివి యభిరుచిని మాత్రము నెక్కుడ గోల్పోక యున్నవి. ఈతని నాటకములివి. (1) మధ్యమవ్యాయోగము (2) దూత ఘటోత్కచము (3) ఊరు భంగము (4) కర్ణభారము (5) దూతవాక్యము.- ఈయైదు నేకాంకికలు. (6) పంచరాత్రము. ఈయారు నాటకములును భారతకథ యితివృత్తముగా గలవి. (7) బాలచరితము, భాగవతమున శ్రీకృష్ణుని జన్మాది చరిత్రకుఁ జెందినది. (8) ప్రతిమ (9) అభిషేకమును, రామాయణకథకుఁ జెందినవి. (10) ప్రతిజ్ఞా యౌగంధరాయణమును (11) స్వప్నవాసవదత్తమును వత్సరాజుచరిత్రకు సంబంధించినవి. (12) చారుదత్తము పాటలీపుత్ర మందలి యొక బ్రాహ్మణగృహస్థునకుఁ జెందినకథ. (13) అవిమారకము, ఇది యుత్పాద్యకథ గలది.

భాసుని తర్వాత వెలసిన సంస్కృత నాటకకర్త యశ్వఘోషుఁడు. ఈతఁడు బౌద్ధుఁడు గాన బౌద్ధమత ప్రతిపాదకమైన 'సారీపుత్రప్రకరణ'మను తొమ్మిది యంకముల నాటకమును రచించెను. ఇందు

అశ్వఘోషుఁడు

చెప్పుకొనఁదగిన నాటకకళా ప్రాశస్త్య మేమియులేదు. ఈతని తర్వాత క్రీ. పూ. 150 ప్రాంతమున శూద్రకమహాకవి నూరు సం. ల పదిదినముల జీవించిన యాశ్మీరదేశ బ్రాహ్మణుఁడు,

వేదాధ్యేత, గణిత నాట్యశాస్త్రములందు పండితుఁడు. ఇతఁడుజ్జయిని రాజై యశ్వమేధయాగము చేసి, మృచ్ఛకటికమను పదియంకముల ప్రకరణరూపకమును, భాసకవి దరిద్రచారుదత్తము ననుసరించి వ్రాసి,

శూద్రకుఁడు

లోకప్రఖ్యాతకీర్తిని ప్రాచ్య పాశ్చాత్య విమర్శకులచేఁ గాంచెను. ఇందలి యితివృత్తము పాటలీపుత్రమున చారుదత్తుఁడను మహాశీలవంతుఁడును సుందరుఁడునగు బ్రాహ్మణుఁడు తన యౌదార్య దానగుణమున పరమదరిద్రావస్థలో నుండఁగా, సుగుణ సౌందర్యవతియగు వసంతసేన యనువేశ్య యతనిని ప్రేమించును. రాజ స్యాలకుఁడామెను కామించినను నామె యాతని నిచ్చగింపకుండెఁ. రాజస్యాల కుఁడు వసంతసేనను జంపి చారుదత్తునిపై యానేరమును మోపి యతనికి మరణశిక్ష విధింపఁజేసెను. చివరకు రాజులుమారి, కాలచక్రము తిరిగి వసంతసేన బ్రతికి చారుదత్తుని రక్షించుకొని వివాహము చేసికొనును. ఇందు నీతిబోధయు, హాస్యరస పోషణమును, పాత్రపోషణము నిరుప మానముగ నిర్వహింపఁబడినవి. ఇది యొక సాంఘికనాటకము. ఉదాత్త నాయకులు మొదలు పరమనికృష్ట వ్యక్తులవఱకు నిందు ప్రవేశమున్నది. అన్నిరకముల వ్యక్తులు, వారి జీవితములును, న్యాయస్థానములు, వధ్యస్థానములు, రమణీయోద్యానములు, రాజబాటలు, కలహాములు, మొదలైన వెన్నెన్నియో నిందు గలవు. ఇందలి నాయకుఁడు ధీర శాంతుఁడు. నాయిక వేశ్య. ఈ నాటకము దేశకాలములవలన తన గౌరవస్థానమున మార్పు చెందలేదు.

శూద్రకుని తర్వాత క్రీ. పూ. మొదటి శతాబ్దమున వెలసిన మహా కవి నాటకకర్త కాళిదాసు విక్రమార్కదేవుని కాలమున నుజ్జయినిలో

కాళిదాసు

నివసించెనని ప్రసిద్ధి. ఈతఁడు కవికుల గురువు. ఈతని ప్రారంభనాటకములగు మాళవికాగ్నిమిత్ర, విక్ర మోర్వశీయములు సామాన్యస్థితియందుండి భాసుని నాటకముల కను కరణములుగా నున్నను, నభిజ్ఞాన శాకుంతలము మాత్రము నాటక కళా లో కమునకు మకుటాయమానమై ప్రాచ్య పాశ్చాత్య విమర్శకులచే గౌరవ మును బడసినది. గేటీ యను జర్మనుకవి దీనిని చదివి స్వర్గలోక సౌందర్యా నందములఁగాంచినట్లుగ నిట్లు తెలిపినాఁడు.

Would'st thou the young year's blossoms and the fruits of its decline,
And all by which the soul is charmed, enraptured, feasted, fed,
Would'st thou the Earth and Heaven itself in one sole name combine?
I name thee, O Sakuntala! and all at once is said.—Goethe.

ఇందలి కథావృత్తము ప్రఖ్యాతమైన దుష్యంతచరిత్ర భారత మందలిది. ఈ నాటకము లలితభావములతోడను, సుకుమార శబ్దములకూర్పు తోడను, స్పష్టమైన పాత్రపోషణతోడను రమణీయమైన సన్నివేశముల తోడను, చమత్కారమైన సంభాషణములతోడను, గూడి యొక్కడను కుంటువడని నాటకకళా శిల్పమునకు తారాణగ నున్నది. సంస్కృత నాటకవాఙ్మయమున దీనిని మించిన నాటకము లేదనియే చెప్పవచ్చును. భారతీయ నాటకకళాసిద్ధి దీనిలో రూపు దాల్చినది.

భవభూతి

కాళిదాను తర్వాత క్రీ. శ. 6 వ శతాబ్దమున భవభూతి మహాకవి విదర్భదేశమందలి పద్మపురమున జనించిన యాంధ్రుఁడు, కన్యాకుబ్జాధిపతియగు యశోవర్మ యాస్థానములోనుండి చివరకు కాశ్మీరము చేరెను. ఈతని తల్లి జాతుకర్ణి, తండ్రి నీలకంఠుఁడు. తాత భట్టగోపాలుఁడు వాజపేయ యాగము చేసిన పవిత్ర వైదిక కుటుంబ సంజాతుఁడు. ఆపస్తంబసూత్రుఁడు, కాశ్యపస గోత్రుఁడు, కృష్ణయజుశ్శాఖాధ్యాయి. ఉదుంబరవంశీయుఁడు. భవభూతి పదవాక్యప్రమాణజ్ఞుఁడైన మహావిద్వత్కవి. వేదాధ్యయనము, నుపనిషత్పఠనము, సాంఖ్యయోగము నభ్యసించిన పవిత్రశీలుఁడు. ఈకవి మాలతీమాధవము, మహావీరచరిత్ర, యుత్తరరామచరిత్ర యను మూఁడు నాటకములు రచించెను. వీనిలో మొదటిది కల్పితకథా వస్తువు గలదై పదియంకములుగల్గి ప్రకరణశాఖకుఁ జెందినది. మిగిలిన రెండు నాటకములును రామాయణకథ నాశ్రయించి వ్రాయఁబడినవి. మాలతీమాధవము శృంగార రసప్రధానమును, మహావీరచరిత్ర వీరరసప్రధానమును, నుత్తరరామచరిత్ర కరుణరస ప్రధానమునుగల నాటకములు. భవభూతి నాటకములందు నాటకకళ కంటె కవిత్వకళ మహోత్కృష్ట దశకుఁ జెందినది. విశేషించి యుత్తరరామచరిత్రమున కవిత్వముచ్చస్థాయికిఁబోయినది. ఇందలి కరుణరసము హృదయము నుద్రవింపఁజేసెడిది.

శ్లో॥ కావ్యేషు నాటకేష్వేవ వయం వా చయ మేవ వా,
ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే ॥

యని ప్రసిద్ధి గలదు కదా. ఇందు నాటకశిల్పము గానరాదు. రమణీయ సన్నివేశములు గాని, చమత్కార సంభాషణలుగాని, కళ్లకుఁ గట్టి నట్లుండు పాత్రపోషణముగాని యిందు విశేషముగ లేవు. ఇందుచే నిది ప్రదర్శనయోగ్యత గలది కాకున్నను, పఠనార్హత మాత్రము గలది.

హర్షుఁడు

ఈతని తర్వాత పేరొక్కనఁదగిన నాటకకర్త క్రీ. శ. 7 వ శతాబ్దమున హర్షమహాకవి. ఇతఁడు గుప్తవంశక్షత్రియుఁడు. భాణ, మయూర ధావకాదికవు లీతని యాస్థానమున నుండిరి. హర్షచక్రవర్తిపేర నున్న నాటకత్రయమును ధావకుఁడు రచించి రాజుపేరు పెట్టెనని యొక జనశ్రుతి గలదు. ప్రియదర్శిక, రత్నావళి, నాగానందముల నీతఁడు రచించెను. వీనిలో మొదటి రెండునాటకము లును భానుని స్వప్నవాసవదత్తము ననుసరించి వ్రాయబఁడినవి. ఐనను రత్నావళి చమత్కార సన్నివేశములతోఁ గూడినది. నాగానందము జీమూతవాహనునికథ యితివృత్తముగా గలది. రత్నావళి ప్రియదర్శికలలో దక్షిణనాయకునితోఁ గూడిన రాజుల సంసారచరిత్ర యితివృత్తముగా గ్రహింపఁబడి, చమత్కార సన్నివేశములతో శృంగార హాస్యరసములు పోషింపఁబడినవి. ఇవి రాజుల ప్రీతికొరకు, రాజుల సంసార జీవిత ధోరణిని దెలుపునవే కాని, సాంఘికజీవనముగాని, చారిత్రక పరిస్థితులను గాని, ధర్మప్రతిపాదకత్వముగాని యిందు లేవు. నాగానందము నందు మొదటి మూఁడంకములు సామాన్యరాజుల సంసారచరిత్ర వలె నడచినను, చతుర్థ పంచమాంకములలో జీమూతవాహనుని స్వార్థత్యాగము మూలమున శంఖచూడుఁడను నాగుని సంరక్షణార్థము ప్రకటింపఁబడిన కరుణరసమును, ధర్మప్రతిపాదనమును, గరుత్మంతుని యౌదార్యమును రసపోషణమునకు దారితీసి నాటకమును విశిష్టలక్షణో పేతముగ నొనర్చినది. ఇందనేక గుణపాఠములు సామాజికులకుఁ గలుగుటయే కాక, సాత్విక భావోదయమును గల్గించి, యుదాత్తభావములను ప్రేరేచును.

పాండవధార్తరాష్ట్రుల యుద్ధకథను వస్తువుగా గ్రహించి క్రీ. శ. 9 వ శతాబ్దమున భట్టనారాయణకవి వేణీసంహారమను నాటకమును రౌద్ర రసప్రధానముగ రచించెను. ఇతఁడు శాండిల్యగోత్రుఁడు మృగలాంఛితుఁడు. వంగదేశరాజగు నాదిశూరుఁడు కన్యాకుబ్జమునుండి యాహ్వానించిన బ్రాహ్మణ కుటుంబములలోనివాఁడితఁడు. ఈ నాటకమున కవి కొన్ని చోట్ల మాత్రము ప్రతిభావంతముగా రచించెనుగాని, కొన్ని చోట్ల నసహ్యముగ వ్రాసినాఁడు. ఇందలి నాయకుని విషయమొక సమస్యగా నేర్పడినది. కొన్ని సన్నివేశములం దౌచిత్యము గూడ గోల్పోయి పాత్రపోషణము దూషితమైనది. భానుమతీ దుర్యోధనుల సన్నివేశమును, బ్రాహ్మణవేషమున రాక్షసుఁడు ధర్మరాజును మోసగించుటయు నిట్టి విమర్శకు గురియైనవి. కరండకుని యుద్ధవర్ణనము దీర్ఘవచనములతోఁ గూడి సామాజికులకు విసుగు జనింపఁజేయును. ఇందు భీమాశ్వత్థామ పాత్రలు బహుశ్రోత్రముతోఁ గూడిన వీరులై వీరియందు రౌద్ర రసము ప్రాణము పోసికొనినది. ఇందలి ప్రథమాంకమును, చివరకు దుర్యోధనవధకు పూర్వము, దుశ్శాసనుని వధానంతరమునను భీమార్జునులు ధృతరాష్ట్రుని పరామర్శింపఁబోయిన ఘట్టమును బహురస వంతముగా నున్నవి. ఇందు రెండవది కవి కల్పితము. ఇది భానుని దూతఘటోత్కచమునందు, ఘటోత్కచుఁ డభిమన్యునివధను పురస్కరించుకొని ధృతరాష్ట్రునితోఁ జెప్పిన సన్నివేశమును బోలియున్నది. మొత్తముమీఁద వేణీసంహారనాటకము సగము మేలుగను, సగము చెడుగనున్నదని యంగీకరింపవలయును. ఈ కవి కృత్యారావణమను నాటకమును గూడ రచించినట్లు దోఁచును. కాని యది యిప్పుడు నామమాత్రావశిష్టము.

భట్ట నారాయణుఁడు

హర్షుని తర్వాత పేర్కొనదగినవాఁడు 9 వ శతాబ్దమున వెలసిన విశాఖదత్తుఁడు పృథుమహారాజు కుమారుఁడు. ఈతఁడు రచించిన ముద్రా రాక్షసనాటకము రాజనీతి ప్రభావవిలసితము. పాటలీపుత్రమున నందరాజ్యమును చాణక్యుఁడు కృత్రిమోపాయమున నాశనముచేసి, దానిని తన్నాశ్రయించుకొనిన మౌర్య చంద్రగుప్తున

విశాఖదత్తుఁడు

కొనఁగి, తద్రాజ్యసంరక్షణార్థమై సమర్థుఁడును నందరాజమంత్రియునగు రాక్షసునే మంత్రిగా నొనర్చుటకై చాణక్యుఁడు పన్నిన భేదతంత్ర పూర్వక విజయ మీనాటకమున నితివృత్తము. ఇది జనసామాన్యమునకు విశేష ప్రీతికరముగా నుండకపోయినను, విద్వాంసులకు, రసజ్ఞులకు బ్రహ్మానందము గూర్చెడి నాటకశిల్పి మిందు గలదు. ఇందలి సన్నివేశములు రసవంతములై, సంభాషణములు చమత్కార భూయిష్టములై, భావములు తీక్ష్ణగంభీరములై, పాత్రపోషణము జీవవంతమై, ప్రదర్శన యోగ్యత గల్గి నాటకశిల్పముతో నొప్పుచున్నది. విశాఖదత్తుఁడు మహా ప్రతిభావంతుఁడైన కవి యగుటచేతనే యిట్టి రాజనీతి పూర్వకమైన కథను గ్రహించి, స్త్రీ పాత్రలులేకపోయినను రసవంతముగా నాటకరచనము గావించి పండితుల మెప్పుగొనినాఁడు. ఇందలి ప్రతిపాత్రయు ప్రత్యేక విశిష్టలక్షణములతో నొప్పి తాండవించు చుండును. ప్రతిభావంతులును, రసార్ద్రిహృదయులు, సుదాత్తచిత్తులు నీ నాటకమును విశేషముగ నభినందింపగలరు. కాని, సామాన్యులు దీని యౌన్నత్యమును గుర్తింపఁజాలరు. ఈ కవి రామానందమను నాటకమునుగూడ రంచిచెనని వదంతి. కాని యది యిప్పుడు కానరాదు.

రాజనీతిశాస్త్రమును గొందఱి చారిత్రకవ్యక్తులను పురస్కరించుకొని విశాఖదత్తుఁడు ముద్రారాక్షస నాటకమును వ్రాయఁగ, నద్వైతవే దాంతశాస్త్రమును పురస్కరించుకొని కృష్ణమిశ్రకవి కృష్ణమిశ్రుఁడు క్రీ. శ. 11 వ శతాబ్దమున ప్రబోధచంద్రోదయమను నాటకము రచించినాఁడు. ఇందలి పాత్రలు పౌరాణికవ్యక్తులుగాక, వ్యక్తిత్వముదాల్చిన గుణములగు వివేకము, కామ క్రోధలోభాదులు, దాంభికము, నుపనిషద్దేవి మొదలైనవియేకాక, షడ్దర్శనములందలి వివిధమతములకుఁ గూడ రూపకల్పనము చేసి పాత్రలనుగ నాటకమున కవి ప్రవేశపెట్టినాఁడు. ఉదా :- చార్వాకుఁడు, బౌద్ధుఁడు, మొదలైన వారు. ఇట్టి పాత్రపోషణము సాంకేతికమైనమ నాయాగుణభావము లా యావ్యక్తులం దాగోపించి చక్కగ పాత్రపోషణను కవి చేసినాఁడు. ఇది యొక యన్యాపదేశ (allegorical drama) నాటకము. ఇందు కవి తన

నిరుపమాన ప్రతిభను చాటుకొనుటకు నందేహములేదు. ఈ నాటకమున భంగ్యంతరేణ వీరరసమును ప్రధానముగచేసి కవి మహామోహునకు, వివేకునకు యుద్ధమును గల్పించి, నాయక ప్రతినాయకులనుగా ప్రతిపాదించి, శమ దమాదుల సాయమున నాయకుఁడైన వివేకుఁడు, కామక్రోధలోభాదులతోఁ గూడుకొనిన మహామోహుని జయించి, గీతోపనిషత్సారాయమున ప్రబోధము చెందినట్లు నాటకము రచింపఁబడినది. ఇది చమత్కారభూయిష్టమైనదే. కాని రంగప్రదర్శన యోగ్యమైనది కాదని కొంద ఱభిప్రాయపడుచున్నారు. ఎందుకన నిందలి పాత్రలు రూపహీనములైన గుణములుగదా యని. కాని యాగుణములకే రూపకల్పనముచేసి, యాగుణముల మూర్తీభావమే యీవ్యక్తులనునట్లు కవి పాత్రలను పోషించి చూపినాఁడు. ఆయాగుణములకు రూపకల్పనముచేసి, యాగుణములతో నాపాత్రలకు ప్రాణముపోసి, యా గుణానురూపమైన హావభావ లీలాచేష్టాదులవలన నాపాత్రలకు చైతన్యము గల్గించి చూపినాఁడు కృష్ణమిశ్రమహాకవి. కాళిదాస భవభూత్యాది మహాకవులు రామ ద్యుమంతాది పురుషులకు ధీరోదాత్తాది మహానాయకగుణముల నారోపించి, పాత్రపోషణముచేసి ప్రాణముపోసి, యాయా గుణానురూపములుగ వారిని ప్రవర్తింపఁజేయుటచేతనే యాపాత్రలకు చైతన్యము సిద్ధించినది. ఇట్లే, కృష్ణమిశ్రకవి, శమదమ కామక్రోధలోభాది గుణములకు రూపకల్పనము చేసి, యాగుణములతో వారి పాత్రపోషణము గావించి, పాణప్రతిష్టచేసి, యాయాగుణానురూపముగవారి హావభావ విలాసచేష్టల మూలమున వారికి జీవకళతో చైతన్యమును గల్గించుటలోనే కృష్ణమిశ్రుని ప్రతిభ యిమిడి యున్నది. ఇందువారిరూపకల్పనమును ప్రవర్తనలును వారిగుణానురూపముగ నున్నవా లేవా యనియే విమర్శకుఁడు విచారింప వలయును. దంభాది పాత్రపోషణమును పరిశీలించినపు. డీనాటకమున గుణములకు సరియైన రూపకల్పనమును కవిచేసెనని మెచ్చుకొనక యుండలేము. ఈ దృష్టితో నాటక పాత్రలను పరిశీలించి, నాటకాభినందనమును ప్రారంభించి, రంగప్రదర్శనానుకూల్యతను చర్చించినచో యీ నాటకముగూడ ప్రదర్శనయోగ్యమైనదని మనకు తట్టక మానదు. ప్రబోధచంద్రోదయము ననుకరించి విశిష్టాద్వైతమతపరముగా సంకల్పసూర్యోదయ

మను నాటకము వేదాంత దేశిక వెంకటనాథకవిచే రచింపఁబడినది. కాని యది ప్రబోధచంద్రోదయమువలె నాటకశిల్పముతోఁ గూడి రసవంతముగ లేదు.

భట్ట నారాయణుని తర్వాత సంస్కృతమున నాటకకళ క్షీణించి పోయినదనియే చెప్పవలయును. రామాయణ కథావస్తువును గ్రహించి భాస భవభూతులు సరసముగనే నాటకములను రచించిరి. కాని తర్వాత వారు నాటకశిల్పమును పూర్తిగ చెడగొట్టి దమ పాండిత్యప్రకటనము కొఱకు నాటకరచనము నుపయోగించుకొనిరి. అందు మురారి యనర్ఘ రాఘవము, జయదేవుని ప్రసన్న రాఘవమును, రామభద్రదీక్షితుని జానకీపరిణయమును, భాస్కరుని యున్మత్తరాఘవమును చదువుటకై నను తలనొప్పి పుట్టును. ఇందలి కొన్ని నాటకములలో ముద్రారాక్షస మందలి రాజనీతితంత్ర ముపయోగింపఁబడుటచే మఱియు నధ్వాన్నమైనవి.

పదియంకములు గల్గి రాజశేఖరుని బాలరామాయణము యంక మొక్క నాటకమంత దీర్ఘముగనుండి పురాణరచనమువలె నడిచినవి. 10 వ శతాబ్దమందలి యీకవి బాలభారతము, విద్ధసాలభంజిక, కర్పూర మంజరియను నాటకములను గూడ రచించినాఁడు. రామాయణకథ యితివృత్తముగాఁగల నాటకములలో శక్తిభద్రుని యాశ్చర్యచూడామణి చమత్కారముగల్గి యద్భుతరస ప్రధానముగ వ్రాయఁబడినది. ఇది యాంగ్లభాషలోని షేక్స్పీరు రచించిన Comedy of errors వలెను, పింగళిసూరనార్యుని కళాపూర్ణోదయమందలి రంభానలకూబరులద్వయముతోఁ గూడిన సన్నివేశములవలెఁ గూర్పఁ బడినది. శక్తిభద్రకవి సూరన షేక్స్పీయరుల కంటె ప్రాచీనుడగుటచే నా నూత్నకల్పన కతఁడే గౌరవపాత్రుఁడగును. ఈ విధముగ సంస్కృత నాటకరచన రానురాను కళాహీనమై పోయినది. పూర్వకవుల ననుకరించి తర్వాత కవులు ప్రతిభాహీనులై వ్రాయఁజొచ్చిరి. మల్లికామారుత ప్రకరణము మాలతీమాధవమున కనుకరణము. ఇవి వేరునకు, గణనకు

శక్తిభద్రుఁడు

మాత్రము పనికివచ్చును. పలువిధములైన యీ నాటకములనే లక్ష్యముగా గ్రహించి ధనంజయాదులు దశరూపకాది నాటక లక్షణగ్రంథములను రచించిరి.

వెనుకఁదెల్పినవి సుప్రసిద్ధ నాటకములు. ఈక్రిందివి సామాన్య నాటకములు.

ధీరనాగుఁడు (దిగ్నాగుఁడు):- ఇతఁడు భవభూతికిఁబూర్వుఁడుగా దోఁచును. ఉత్తరరామాయణకథను వస్తువుగా గ్రహించి యితఁడు 'కుందమాల'మను నారంకముల నాటకమును రచించినాఁడు. భవభూతి యుత్తరరామచరితయందువలె, దీనియందుఁగూడ ప్రధానరసము కరణమే. ఇది యుత్తమనాటకశ్రేణిలోఁ జేరినదైనను భవభూతి యుత్తర రామచరితతో మాత్రము సమానమైనది కాదు.

మాయురాజు:- అనంగహర్షుఁడను నామాంతరముగల యీతఁడు మాహిష్మతి రాజధానిగా చేది దేశము నేలినాఁడు. ఈతఁడు తాపస వత్సరాజము, నుదాత్తరాఘవమునను రెండునాటకములను రచించెను.

క్షేమీశ్వరుఁడు:-కన్యాకుబ్జమున మహీపాలదేవుని యాస్థానమున నుండి నత్యహరిశ్చంద్రకథను 'చండకౌశిక'మను నాటకముగా నారంకములలో నితఁడు రచించి పురాణకథలోఁ గొన్ని మార్పులు చేసినాఁడు.

బిల్హణుఁడు:- కాశ్మీరదేశమున క్రీ. శ. 11, 12 శతాబ్దులలో నుండి కర్ణసుందరీనాటకమును రచించినాఁడు. ఇది కవిత్వపటుత్వము కలది.

విశాఖదేవుఁడు:- ఇతఁడు దేవచంద్రగుప్తము, నభిసారికావంచితక మను రెండునాటకములను రచించినాఁడు.

విజ్జిక(విజ్జక):- ఈమె 'కౌముదీమహోత్సవ' మను నాటకమును రచించెను. కవిపేరు తెలియని నాటకములు గొన్ని గోచరించుచున్నవి. అందు (1) వత్సరాజచరితము:- దీనికి వీణావాసవదత్తమని పేరు. (2) మహానాటకము:-ఇది సంపూర్ణరామాయణకథ నాల్గంకములఁ గలది.

(8) For the Tiruppālaivanam temple belonging to the Paiyūrkkōṭṭam in Meikkuṇṛa Vaḷanāḍu of Jayankoṇḍa Cōḷa Maṇḍalam, endowments were made by people of Cōḷa Maṇḍalam, Pāṇḍiya Maṇḍalam, Tirumuṇaippāḍi Nāḍu, as well as those who belonged to various Kōṭṭams of the Toṇḍaimaṇḍalam. Some of them endowed lands in their own area. Thus there were temple lands belonging to this temple in various villages.

(9) Stone-inscriptions state that lands belonging to this temple were in the following villages: Gūāyiṟu, Pūvarambi, Tattamañji, Medukkūr which adjoins Kōḷūr, is also known as Kēraḷāntaka Chaturvēdi Mangalam and Aḷinallūr of the same kōṭṭam.

(10) Some inscriptions reveal that those who gave endowments for the temple lamps also donated the lamp with the stem.

(11) It was the custom in those days for wives to endow lamps to temples as offerings for their own welfare and the welfare of their husbands. According to one stone-inscription, the daughters of Amāṇipākkiḷāṉ gave 8 old coins for burning lamps as offering for their and their husbands' welfare.

(12) One piece of temple land was known as 'Ālāla Sundara Viḷāgam.' The land was named after Saint Sundarar who was also known as Ālāla Sundarar.

(13) '*Aṇḍār*' is a name given to persons who gathered flowers, washed the floors and drew ornamental designs on them, kept the temple streets (Prākāras) clean, and did other services to the temple. This is revealed by some stone-Inscriptions.[4] There were such Āṇḍārs in Aṉbarkkaḍiyār Maṭha, who did various other services also.

(14) In the Tiruppālaivanam Śiva Temple, there was a Maṇṭapam called Tirukkōṭṭi Maṇṭapam. This was looked after by the Āṇḍārs who were also, according to the stone-inscriptions, bound to recite the Śaivaite Scriptures. Temples in Śīkāḷi, Tirukkārāyil, Tiruvīḻimiḻalai, Tiruvuśāttānam and other places also had Tirukkaikōṭṭi Maṇṭapams. Therein were safeguarded Śaiva Scriptures. Those who worked were called 'Tamiḻ Viragar', according to stone-inscriptions.[5] From this, it may be appropriately inferred that the Tirukkōṭṭi Maṇṭapam in Tiruppālaivanam was the same as Tirukkaikōṭṭi Maṇṭapam.

NAMES OF PEOPLE OF THAT PERIOD

Sūryadēvar, Nangamahādēviyār (Nangai mahā deviyār), Thiru Ēkāmbamuḍaiyāṉ, Nāṟpatteṇṇāyira[6] Nambi, Siddhamādēviyār, Gaṇḍagōpala Māṇikkam, Ammaiyappaṉ Pārppati Pāgan, Nāṟppattennāyira Vēḷāṉ, Tiruvarangamuḍaiyāṉ, Śridharaṉ, Cōḷa

4. 350 of 1919; S. I. I. 7.97.

5. 381 of 1918; 203, 414 of 454 & 1908

6. It is learnt that there were fortyeight thousand S'ivanaḍiyārs in Madurai and were rendering S'ivattoṇḍu (Nambi Tiruviḷaiyāḍal, Prayer 22). 'The fortyeight thousand' was a group name like 'Tillai-three thousand'; 'Tirupperunturai—the three hundred', 'Tiruvākkur—the thousand', 'Tiruvīḻimiḻalai—the five hundred', and these groups of devotees flourished at Cidambaram, Tiruvāṉaikkā, Tiruppūvaṇam and other places and were doing 'S'ivattoṇḍu (Takkayāgapparaṇi, K. 212 & its commentary). The fact that a dancing woman called herself 'Nārpatteṇṇāyira-Māṇikkam' shows the regard and piety she had towards the group. (202 & 214 of 1929-30).

Mahipālaṉ, Tammusiddi, Nallasiddi, Errasiddi, Tiruchirṟambaḷamudaiyāṉ, Padhumaṉ, Aṟamuḍaiyāṉ, Abayampukkāṉ, Gangamādēvi, *Tilagavāḷnudali*, *Periyan* Tirucciṟṟambalamuḍaiyāṉ, Seḷia Vēlāṉ, Pērambalakkūttaṉ Vēṭṭai Aḷagiāṉ, Tyāga Samudrapallavaraiyaṉ,Svētavanapperumāḷ, Sāmippiḷḷai, Kōvappiḷḷai,*Periyāvḷvār* Vāṉavaṉ Viḷupparaiyaṉ, Tiru Ēkambamuḍaiyāṉ, *Sengatirccelvan* are some of the names of the people of this period.

OLD PLACE-NAMES

A number of villages mentioned in the old stone-inscriptions still retain their old place-names. A list of them is given below :[7]—

Name of Village	Location in relation to Tiruppālaivanam	Distance from Tiruppālaivanam
1. Mēdūr	West	1½ miles
2. Perumbēḍu	South	4 miles
3. Pūvāmi	North-west	1 mile
(There was an assembly or Sabha here in those days. Its old name was Pūvarambi).		
4. Kōḷūr (Tiruppālaivanm adjoined this village)	North-west	2½ miles
5. Tattamañji	South-east	2½ miles
(There was a Sabha here in those days)		
7. Ayanallūr (Its old name is Aḷinallūr)	South-west	5 miles
8. Īñjur	South-west	10 miles
9. Perukarumbur	North-west	4 miles

7. I visited Tiruppālaivanam, verified and noted these names with the help of the Trustees of the temple.

Name of Village	Location in relation to Tiruppālaivanam	Distance from Tiruppālaivanam

(The old name of this village is Peruṅkurumbūr)

10. Neikkuṉṟam — South-west — 15 miles

(It was known as Meikkuṉram; the stone-inscription refers to Paiyūrkkōṭṭam as located in the vaḷanādu of Meikkuṉṟam).

11. Śiṟuvākkam — South — 7 miles
(This was known as *Śiruvarai*.)

12. Pērūr, Āvūr, Āmūr, Eyiṉūr, Puduvāyil belong to the Paiyūrkkōṭṭam area.

TIRUPPĀLAIVANAM TEMPLE OF THE PRESENT DAY

The Śiva temple of this village faces the East; it has a five-tiered tower. A sixteen pillared Maṇṭapam graces the frontage of the temple. There is a temple-tank opposite. It is known as the *Amṛtapuṣkaraṇi*. Red lotuses beautify the tank There is a flower-garden on the eastern side.

The temple covers a long square area. From east to west, the temple wall is 506 feet in length; from south to north, the wall is 550 feet. There are separate temples inside for the God and Goddess, with separate Corridors all-round for perambulation. There is also outside corridor for perambulation of both these temples. The name of the temple God is Pāliśar or Amirtēśvara- and the Goddess is called Lōgāmbikai.

The 'Sanctum sanctorum' of the temple resembles the back-side of the elephant (கர்ப்பக்கிரகம்). Inside of the perambulating corridor of the main shrine among the images installed and worshipped are those of Āñjanēyar, the Navagrahas or nine planets and Caṇḍēśvarar. There is a maṇṭapam in the shrine. In the South-west corner is the 'Pālai' tree or the sacred tree of the temple.

The Linga is a natural one, and is of white Colour. Its outer portion looks as if it is covered by the bark of a tree. There is a clevage on the top of this image. The legend of this shrine says: "This was once upon a time covered with a tree. The

elephant of the Cōḷa king was tied to this tree. The elephant suddenly died. The king became angry, and wanted the tree to be cut dwon. Then blood flowed from underneath the tree. The Cōḷa king then made an inspection, and found that a tree covered the Linga and that the top of the Linga was cleft by the blow of the axe. He built the temple around this spot."

Another legend relating to this shrine may briefly be stated: "The gods began to share the nectar of the milk-ocean at this place, and made a Linga out of the nectar. That was why the deity was called Amirtheśvarar." The sandal-paste smeared over the Linga melts. Therefore, it is smeared over the silver plate representing the mark of the sacred ashes. The Lingam is bathed in milk, rose-water, coconut-water, and water.

In a number of villages are to be found lands endowed for the upkeep of this temple. The temple administration is looked after by the Veḷḷālas or Mudaliārs of Paiyūrkkoṭṭam. Worship is conduced thrice a day, and festivals are also celebrated. The mythology or Sthla Purānam of the shrine consisting of 15 chapters is in prose-style. In 1950, a small pamphlet of 16 pages giving an account of the history and legends of the temple, has been published, under orders of the Hindu Religious and Charitable Endowments Department of the Madras Government.

மலாய் மொழியில் தமிழ் வழக்குச்சொற்கள்

ந. சஞ்சீவி, எம்.ஏ.
தமிழ் விரிவுரையாளர், சென்னைப் பல்கலைக் கழகம்

1

மலாய் மொழியில் தமிழ்ச்சொற்கள் மலிந்துள்ளன. இதற்குக் காரணம், அந்த மொழி வழங்கும் நாட்டிற்கும் நமது தாயகத்திற்கும் பல்லாயிரம் ஆண்டுகளாய் நிலவி வந்துள்ள மிக நெருங்கிய அரசியல், பொருளாதார, கலைத் தொடர்புகளே ஆகும். ஆராய்ச்சி அறிஞர்களின் நூல்கள்[1] வாயிலாகத் தெளிவு பெறும் இவ்வுண்மையை நேரில் கண்டு களிக்கும் நற்பேறு யான் மலாய் நாட்டில் மூன்று வாரங்கட்கு மேல் சுற்றுப் பயணம் செய்த போது எனக்குக் கிடைத்தது.

இப்பொழுதும் மலாயாவில் எட்டு லட்சத்திற்கும் மேற்பட்ட தமிழ் மக்கள் வாழ்கிறார்கள். 1957-ஆம் ஆண்டுக் குடியிருப்புக் கணக்குப்படி மலாயாக் கூட்டரசில் மொத்த மக்கள் தொகை 62,76,915. இதில் மலாயர் 43·7%; மலேஷியர் 5·4%; சீனர் 38·6%; இந்தியர் 11% (இவர்களுள் பெரும்பாலோர் தமிழரே); ஐரோப்பியர் 0·2%; யுரேஷியர் 0·2%; மற்றவர்கள் 0·9%. சிங்கப்பூர் அரசின் மொத்த மக்கள் தொகை 14,56,400. இதில் மலாயர் 7·9%; மலேஷியர் 4·5%; சீனர் 77·5%; இந்தியர் 7·6% (இவர்களுள் பெரும்பாலோர் தமிழரே); ஐரோப்பியர் 0·9%; யூரேஷியர் 0·9%; மற்றவர்கள் 0·7%[2] இப்புள்ளி விவ-

---

1. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம் (1958)
   F. J. Moorhead—A history of Malaya and her neighbours (1957)
   Dr. Swami Satyananda—Influence of Indian culture in Malaya & Malaysia (1955) R. V. Winstedt—Malaya and its history முதலியன
2. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம் பக். 14.

ரங்களிலிருந்து இன்றும் மலாய் நாட்டில் மூன்றாவது பெரிய இனம் தமிழ் இனமே என்பது தெளிவாகும்.

மலாயர்களே மலாயா நாட்டுப் பழங்குடியினர் அல்லர். கி. மு. 2000 ஆண்டளவில் யூனனிலிருந்து (Yunan) வந்து குடியேறிய அம்மக்கள், காலப் போக்கில் மலாய் மண்ணில் குடியேறிய பல்வேறு இனத்தவரிடமிருந்து பல்வேறு நாகரிக முறைகளையும் கற்றுக்கொண்டார்கள்.

'மலாயா' என்ற பெயரிலேயே தமிழ் மணம் கமழக் காணலாம். இப்பெயர் அமைந்த காரணத்தை 'மலாயாச் சரித்திரம்' என்னும் தமிழ் நூலின் ஆசிரியர் டாக்டர் சத்தியானந்தா பின் வருமாறு விளக்கியுள்ளார்: [3]

"'மலாயா' என்னும் சொல் ஒரு தமிழ்ப் பதமாகும். இந்தப் பெயர் எப்படி உண்டாயிற்று? பழைய காலத்திலே முதன்முதலாகக் கிழக்கிந்திய நாடுகளுக்கு வந்து அங்காங்கே இராச்சியங்களை நிறுவினவர்கள் தென்னிந்தியாவில் உள்ள கிழக்குமலைத் தொடரைச் சார்ந்த பிரதேசங்களிலிருந்த தமிழர்களே. இவர்கள் மலைப் பிரதேசங்களிலிருந்து வந்தபடியாலும், மலேஷியா நாடுகளில் மலைகள் நிறைந்திருந்தமையாலும், தாங்கள் ஸ்தாபித்த இராச்சியங்களுக்கு 'மலாயா' (மலை) என்னும் பெயரைச் சூட்டினர்கள். இதினின்றே மலாயா, மலேஷியா என்னும் சொற்கள் பிறந்தன. முதன்முதல் மலாயா ஜாதியாருக்கு நாகரிகம் அளித்தவர்கள் தமிழர்களே."

டாக்டர் சத்தியானந்தாவின் கருத்தையே ரோலண்டு பிராடெல் (Roland Braddell) என்ற மேலை நாட்டு அறிஞரும் வலியுறுத்தியுள்ளார். அவர் கருத்து வருமாறு: "மலாயாவுலகிற்கு முதன்முதலாக நாகரிகத்தைத் அளித்தது இந்தியாவே. தென்னாட்டுத் தமிழர்களே பழங்காலத்திலேயே இந்தியாவின் தலை சிறந்த மீகான்களாய் விளங்கினர்கள்". [4]

மலாயா என்னும் பெயரிலே தமிழ் மணம் கமழ்வதைப் போன்றே 'சிங்கப்பூர்' என்ற பெயரிலும் செந்தமிழோசையைக் கேட்கலாம். சோழர் குடியில் தோன்றிய மேலை உத்தமச்

3. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம் பக். 21-2.

4. ,, ,, ,, பக். 28.

சோழன் என்ற வேந்தனே முதன்முதலாக இத்தீவிற்குச் 'சிங்கப்பூர்' என்று பெயரிட்டான் என்பர் ஆராய்ச்சியாளர்.[5] அதற்குக் காரணம், கி.பி. 1160ல் பிந்தாங் தீவை (Riau Island) ஆண்டு வந்த நீல உத்தமச் சோழன் ஒரு நாள் தனது பரிவாரத்துடன் 'இருள்' என்னும் பொருளுடைய 'தமாஸ்' என்னும் வடசொல்லடியாகப் பிறந்த 'தமாசிக்' என்ற பெயருடைய சிங்கப்பூரை அடைந்தான். சிங்கப்பூர் நதிமுகத் துவாரத்தில் இறங்கிய அவ்வேந்தனும் அவன் பரிவார்த்தாரும் சிங்கம் போன்ற ஒரு விலங்கைக் கண்டனர். அதனால் 'தமாசிக்'கைச் 'சிங்கப்பூர்' என வழங்கலாயினர். இச்செய்தி பழைய மலாய் வரலாற்றிலும் காணப்படுகிறது.

கி. பி. முதல் நூற்றாண்டு முதற்கொண்டே மலேயாவுக்கும் தமிழகத்திற்கும் இடையே நிலவி வந்த பல தலைறைத் தொடர்புகள் மலாயாவில் கண்டறியப்பட்டுள்ள கல்வெட்டுக்களாலும் கற்கோயில்களாலும் வேறு பல புதை பொருள்களாலும் விளக்கமுறுவது போன்றே மலாயா மக்களின் பழக்க வழக்கங்களாலும் மொழியாலும் உறுதி பெறுகின்றன. மலாயா நாட்டுப் பெரிய மன்னர் முதல் எளிய குடியானவன் வரை அனைவரும் தமிழகம் வழியாகச் சென்ற இந்திய (பிற்காலத்தில் இஸ்லாமிய) சமயக் கோட்பாடுகட்கும் சடங்குகட்கும் நம்பிக்கைகட்கும் எவ்வாறு இலக்காகியுள்ளனர் என்பதை மேலை நாட்டு ஆராய்ச்சி அறிஞர் நூல்களே விரிவாய் விளக்குகின்றன. சான்றாக 'மலாயா நாடும் அதன் வரலாறும்' என்ற தலைப்பில் சர். ரிச்சர்டு வின்ஸ்டெட்டு என்பவர் வரைந்துள்ள ஆங்கில நூலின் மூன்றாவது இயலைச் சிறப்பாகக் குறிப்பிடலாம்.[6] இந்த இயலில் அறிஞர் ரிச்சர்டு வின்ஸ்டெட்டு அரிதின் ஆராய்ந்து கூறும் கருத்துக்களின் சாராக அவர் எழுதியுள்ள பின் வரும் வாசகங்களைக் கூறலாம்:

"இந்தியாவே மலாயா மக்களின் உலகியல் வாழ்க்கையிலும் ஆன்மிக வாழ்க்கையிலும் 19-ஆம் நூற்றாண்டு வரை மிகுந்த செல்வாக்கைச் செலுத்தியுள்ளது. அதன் விளைவாக

---

5. டாக்டர் சுவாமி சத்தியானந்தா—மலாயாச் சரித்திரம், பக். 32, 77.

6. Sir Richard Winstedt—Malaya and its history.—pp. 24-32.

எழுத்து, சமயம், அரசியல் முறை, சட்டம், சோதிடம், மருத்துவம், இலக்கியம், சிற்பம், உலோக வேலை, பட்டு நெசவு ஆகிய துறைகள் அனைத்திலும் மலாயா மக்கள் இந்தியாவிற்கே பெரிதும் கடமைப்பட்டுள்ளனர்." இவ்வுண்மையை ஆங்கில மொழியில் உள்ள சிறந்த கலைக்களஞ்சியமாகிய 'என்னைக் கிளோபீடியா பிரட்டானிக்கா'வும் தடையின்றி ஏற்றுக் கொள்கிறது.[7] மலாயா மொழியின் தலைசிறந்த நூலை எழுதியவரே தமிழ் இரத்தத் தொடர்புடையவராய் இருக்கக் காண்கிறோம்.[8]

இவ்வாறு பெருங்கடலாலும் பிரிக்க முடியாத வகையில் மலாயர் மக்கள் வாழ்க்கையில் தமிழின் செல்வாக்குப் பல்லாற்றானும் ஊடுருவி இருந்தமையால், அம்மக்களின் மொழியில் தமிழ்ச் சொற்கள் மிகப் பலவாக இடம் பெற்றிருத்தல் இயற்கை. மலாயாச் சரித்திரத்தை ஆராய்ந்து தமிழ் மொழியில் எழுதியுள்ள டாக்டர்-சுவாமி சத்தியானந்தா தமது நூலின் இறுதியில் 'மலாய் மொழியில் சாதாரணமாக வழங்கப்படும் சில இந்திய வார்த்தைகள்' பட்டியல் ஒன்றைத் தந்துள்ளார். இருநூற்றிரண்டது (209) சொற்கள் அடங்கியுள்ள அப்பட்டியலிலிருந்து எடுக்கப்பெற்ற இலக்கிய வழக்கிலும், பேச்சு வழக்கிலும் தமிழில் வழங்கும் சொற்கள் சிலவற்றின் அகர வரிசை வருமாறு :

2

வரிசை எண்	மலாய்	பொருள்	தமிழில் வழங்கும் சொல்
1	ஆகம	சமயம்	ஆகமம்
2	ஆங்ஸோக	அசோகப் பூ	அசோகம்
3	ஆநியாய	அநியாயம்	அநியாயம்
4	கப்பல்	கப்பல்	கப்பல்
5	கபால	தலை, தலைவன்	கபாலம்
6	கட்டில்	கட்டில்	கட்டில்
7	கர்த்தாஸ்	கடுதாசி	கடுதாசி

---

7. Encyclopaedia Britannica (1953)—Vol. 14.

8. Sir Richard Winstedt—Malaya and its history—p. 21.

வரிசை எண்	மலாய்	பொருள்	தமிழில் வழங்கும் சொல்
8	கருடன்	கருடன்	கருடன்
9	கல்தை	கழுதை	கழுதை
10	காக	காகம்	காகம்
11	காரன	காரணத்தால்	காரணம்
12	கால	காலம்	காலம்
13	கிடே	கடை	கடை
14	குடா	குதிரை	குதிரை
15	கும்குமா	குங்குமம்	குங்குமம்
16	கும்புல்	கும்பல், குவியல், கூடுதல்	கும்பல்
17	குரு	குரு	குரு
18	குன	குணம், தன்மை	குணம்
19	கொலம்	குளம்	குளம்
20	கோட்டா	கோட்டை	கோட்டை
21	ச்செரிதா	சரித்திரம்	சரித்திரம்
22	சந்தான	சந்தனம்	சந்தனம்
23	சம்பக	சண்பகப் பூ	சம்பகம்
24	சிங்க	சிங்கம்	சிங்கம்
25	சிங்காஹனன	சிங்காசனம்	சிங்காதனம் சிம்மாசனம்
26	தக்கால	தற்காலம்	தற்காலம்
27	தாலி	கயிறு	தாலி
28	தேவ	தெய்வம்	தெய்வம்
29	தேவதா	தேவதை	தேவதை
30	தேவீ	தேவி	தேவி
31	துஸ்ட	துஷ்டன்	துஷ்டன்
32	தூக்க	தூக்கம்	தூக்கம்
33	தூப	தூபம்	தூபம்
34	நாடி	நாடி	நாடி
35	நீல	நீலம்	நீலம்
36	நெக்ரி	நகரம்	நகர் (நகரம்)
37	பக்தி	பக்தி	பக்தி
38	பட்டாணி	பத்தினி	பத்தினி
39	பர்த்தன மந்திரி	பிரதான மந்திரி	பிரதான மந்திரி
40	பாக்கி	மீதி	பாக்கி

வரிசை எண்	மலாய்	பொருள்	தமிழில் வழங்கும் சொல்
41	பாண்டே	பண்டிதன் (அறிஞன்)	பண்டிதன்
42	பாத	(கால்) பாதம்	பாதம்
43	பெட்டீ	பெட்டி	பெட்டி
44	பெர்மஸ்ரி	அரசி	பரமேஸ்வரி
45	பூங்கா	பூ	பூ
46	புத்திரா	இளவரசன்	புத்திரன் (மகன்)
47	புத்திரீ	இளவரசி	புத்திரி (மகள்)
48	பூமி	பூமி	பூமி
49	பூஜி, பூஜா	வணக்கம்	பூசை (பூஜை)
50	மம்பெலம்	மாம்பழம்	மாம்பழம்
51	மந்திரா	மந்திரம்	மந்திரம்
52	மாணிக்கம்	மாணிக்கம்	மாணிக்கம்
53	மீசா	மீசை	மீசை
54	முத்தியா	முத்து	முத்து
55	முதல்	பணமுதல்	முதல்
56	மெம்பீஜல	மாப்பிள்ளை	மாப்பிள்ளை
57	மெலிகை	அரசமாளிகை	மாளிகை
58	ரொட்டி	ரொட்டி	ரொட்டி
59	லவங்	இலவங்கம்	இலவங்கம்
60	லாப	இலாபம்	இலாபம்
61	வர்ன	நிறம்	வர்ணம்
62	வாதேத	கொலைப் பிசாசு	வதை (கொலை)
63	விநாஸ	அழிவு	விநாசம்
64	ஸக்தி	சக்தி	சக்தி
65	ஸக்ஷி	சாட்சி	சாட்சி
66	ஸுக	மகிழ்ச்சி ; விருப்பம்	சுகம்

KANNADA AND TELUGU LITERATURES
A COMPARATIVE STUDY

INTRODUCTION

BY

N. VENKATA RAO M. A.

Reader in Telugu, University of Madras.

The intimate connection of Kannada and Telugu Literatures especially in the period from 10th to 13th centuries has not yet been sufficiently worked out by the scholars. An attempt has been made by me in this direction in my work, entitled "The Lives of Telugu Poets" from earliest times to 1250 A D. (Madras University Telugu series No. 13, Published in 1953, Second Edition 1956). By a comparative study of the literatures in these periods, I was able to throw some light on old Kannada poets about whom information is not available. I was able to supplement and complement some information given already in the Kannada Lives of Poets: First part. (1924) In Telugu, I succeeded in drawing the attention of Telugu scholars to the existence of Jain Literature in Telugu, before Nannaya Bhatta (1050 A.D.) who is considered to be the first great poet. In this study some further investigations in this line are placed before the scholars

Regarding Jain Literature, we have got in Telugu the Jinendra Puranamu of Padma Kavi and Adipuranamu of Sarvadeva, both of whom are identified with Pampa and Ponna of Ratnatraya fame. Though the works are not available, one verse from Jinendra Puranamu and two from Adipuranamu were quoted in an anthology written about 1550 A.D. known as Prabandha-Ratnakaram It is surmised therefore that the works though written about 940 A D. -950 A.D. were in vogue till the 16th

century. The poetry is also of high order, and even the two verses from Adipurana quoted in the anthology are imitated by no less a poet than Tikkana, the Kavi-Brahma in Telugu.

Gajankusa is another poet who is known hitherto as a Kannada poet. But in Telugu, we have a reference to Gajankusa, as a Telugu poet in the first anthology in Telugu known as "Sakala-niti-Sammatamu" compiled about 1430 A.D. His date is also fixed by me as 945 A.D., as the poet is mentioned in the Solotgi Pillar inscription of Rastrakuta king Krishna the Third (939-965) His real name is Narayana and his title is Gajankusa. He is styled as Rajavidyaparaga and Kavimukha. In the inscription, it is stated that Gajankusa belonged to Vajasaneya Kanvasakha. Late Narasimhachariar thought that both are different sakhas, and as such this identity of Narayana with Gajankusa is incorrect. But Telugu Yagynavalki Charitra clearly states that both are same and hence the identification is correct.

The following work in both Telugu-Kannada literatures will prove their intimate relationship.

CHAMPU KAVYA

	Kannada	Telugu
1.	Pampa- Pampa Bharata or Vikramarjuna Vijayamu 941 A.D.	Nannaya: Mahabharata, Adi, Sabha and a portion of Aranyaparva: 1050 A. D.
2.	Adipurana: Pampa	Sarvadeva: about 960 A. D. (quoted in anthology)
3.	Gunavarma's Sudrakamu 900 A.D.	Sudrakaraja Charita: 1100 A.D. (quoted in Lakshana granthas)
4.	Abhinava Pampa alias Nagachandra 1105 A.D. Pampa Ramayana	Bhaskara Ramayana of Mantri Bhaskara 1220 A.D.

	Kannada	Telugu
5.	Nagavarma : Kadambari : 984 A.D.	Kadambari by Ketana : (quoted in Lakshana grandhas)
6.	Durgasimha's Panchatantra : 1025 A.D.	Panchatantramu- written about 1290 A.D. No less than 160 verses were quoted in the anthology of 1430 A.D.
7.	Abhinava Dasa Kumaracharitra	Abhinava Dandi : Ketana Dasakumara Charitra.

SATAKAS

1.	Chandra-chudamani Sataka : -Nagavarma 1079 A.D.	1160 A.D. ; Srigiri Mallikarjuna Sataka of Mailikarjuna. Panditaradhya
2.	Hariswara's Pampa Sataka : 1165 A.D.	1220 A.D. Palkuriki Somana's Vrishadhipa Sataka and Annamayya's Sarveswara Sataka 1242 A.D;

PROSODY

Nagavarma's Chandombudhi 984 : A. D.	1100 A.D. : Malliya Rechana Kavijanasrayamu.

GRAMMAR

Karnatabhasha Bhushanamu of Nagavarma II : 1145 A.D.	1250 A.D. Ketana: Andhrabhasha Bhushanamu

SCIENTIFIC WORKS

Rajaditya Ganita 1090 A.D.	Pavuluri Mallana Ganita 1145 A.D.
Kirti Varma : Go-vaidya 1100 A.D.	Narana Mantri : Pasu-vaidya 1300 A.D.

Kannada	Telugu
Rattikavi . 1300 A.D.	Sasyananda . 1356 A.D.
Rattarmata	Donayamatya
Abhinava Chandra :	Manumanchi Bhattaraka
Aswasastra 1400 A.D.	Aswasastra 1460 A.D.

In the above works, not only the names, but in many cases even the words, phrases and lines of verses are common, to both works.

1. Nannaya's Bharata closely follows Pampa Bharata in matter of diction.

2. Kavijanasrayamu and Ganitamu : Contain paralell verses

All the Telugu poets of the early period are poets both in Telugu and Kannada. Narayana Bhatta, the contemporary of Nannaya Bhatta is a poet in Kannada as known from the inscription (Nandampudi Grant of Raja Raja 1053 A.D.). The great Saivaite preceptor Panditaradhya wrote Sivatattwasaramu both in Kannada and Telugu and Palkuriki Somanatha, the well-known apostle of Virasaivism is already known to the Kannada literary world as having sponsored the Kannada Virasaiva literature.

Thus an intense and systematic study of both Kannada and Telugu literatures, as stated above will yield fruitful results regarding the evolution of literary types and literary traditions.

I appeal to both Kannada and Telugu scholars to work up this important aspect and revive the age long connections.

The culture of the Telugu, Kannada and Tamil speaking peoples had undoubtedly many common features in earlier times and study of this nature will, one may hope, strengthen the bonds of friendship and mutual understanding between the various linguistic groups of South India.

In conclusion, I have to thank my esteemed colleague Prof. Mariappa Bhat for the kind and valuable suggestions made in connection with this study.

వ్యాకరణములు – కవిప్రయోగ సరళి

N. VENKATA RAO, M. A.,
(Head of the Telugu Department.)

"ఆలు" ప్రత్యయ చరిత్రము

తెలుఁగు భాషలో సంస్కృత పదములతోను, తద్భవదేశ్య పదములతోను, "ఆలు" అను పదము సమసించిన సమానములు మనకు వందల కొలఁదిగా లభ్యమగుచున్నవి. అందును ముఖ్యముగా తద్భవదేశ్యములకన్న, తత్సమపదములతో సమానగతములైనవి హెచ్చుగాఁ గాన్పించుచున్నవి. తెలుఁగు వ్యాకరణ గ్రంథములలో "ఆలు" తోఁ గూడిన సమాసములు, కర్మధారయ సమాసవుల క్రింద పరిగణితములై, సంధి పరిచ్ఛేదమున, నిరూపితములైనవి. ఆ వ్యాకరణములలో ప్రధానమైన బాలవ్యాకరణమునకు వ్యాఖ్యలు, బృహద్వ్యాఖ్యలు బయలుదేఱినవి. కాని వీని యన్నింటియందును సూత్రరచనమును, సూత్రార్థములను సంస్కృత వ్యాకరణ పద్ధతుల ననుసరించి సమన్వయముచేయు ప్రక్రియ తప్ప వేఱొక విశేషము కానరాదు. ఉపలబ్ధములైన కవిప్రయోగముల నాధారముగా, వీని తత్త్వమును విశదీకరించు ప్రయత్నములు జరుగ లేదు. పరిస్థితులిట్లుండగా, ద్రావిడభాషా వాదప్రతిపాదకులగు భాషా విమర్శకులు మన వ్యాకరణమునందలి విషయములను, భాషాతత్త్వ శాస్త్ర దృష్టితో పరిశీలించి, వాని నొక నూతన మార్గమున సమన్వయించుటకుఁ బూనుకొనిరి. కాని వారు, కేవలము, కాల్డువెల్లు దొరవారు రచించిన ద్రావిడభాషా సామ్యవ్యాకరణము ననుసరించి రచియించుట చేతను, అందలి యప సిద్ధాంతములను యథాతథముగ ననువదించి, మన భాషాసంప్రదాయములను విస్మరించుటచేతను, నవి ప్రామాణికత్వమును బడయఁజాలక పోయినవి. అయినను సత్యాన్వేషణకు నీ రెండు పథకములును నుపాదేయములే. ప్రాచీన నవీన పద్ధతులయందలి విషయముల నెట్లు సమీచీనముగా సమన్వయింపగలమో, ఆ ప్రక్రియను, సంధి పరిచ్ఛేదమున 'ఆలు' శబ్దగత సమాసముల చరిత్ర మూలముగా తెలిపెదను.

సంస్కృత తద్భవదేశ్య పదములతో నాలు శబ్దము సమసించునపు డా సమాసము లీ క్రింది రూపముల నందుచున్నవి.

1. పేదరాలు
2. ధీరురాలు
3. ఈలువుట్టాలు
4. మగనాలు
5. వెలయాలు
6. ఇల్లాలు
7. పెద్దాలు

పై రూపములలో (1) పేదరాలు, (2) ధీరురాలు అను సమాసములలో ర కారము ప్రచురముగా, కవిప్రయోగములందు కన్పట్టుటచేత మన వ్యాకరణములలో నదియే ప్రధానముగా విధింపఁ బడినది. కాని, పైని చూపిన రూపములలోని యాగమములను, సంధిని పరిశీలింప నిట్లుర్పడును.

1. పేదరాలు	=	రు + ఆలు	ర్వాగమము
2. ధీరురాలు	=	రాలు	రాగమము
3. ఈలువుట్టాలు	=		టుగాగమము
4. మగనాలు	=		నగాగమము
5. వెలయాలు	=		యడాగమము
6. ఇల్లాలు	=		ఉత్వసంధి
7. పెద్దాలు	=		అత్వ సంధి

వీనిలో ప్రధానముగ నున్న ర్వాగమము, రాగమమును గూర్చి బాలవ్యాకరణములో నిచ్చిన దానిని పరిశీలింతము.

ఇంకను, గట్టివాలు, వీరాలు, ప్రోయాలు అను పదములనుగూర్చి యిందు చర్చింపఁబడి యున్నది.

బాలవ్యాకరణము సంధిపరిచ్ఛేదము -- సూత్రములు 30, 31: "పేదాది శబ్దంబుల కాలు శబ్దంబు పరంబగునపుడు కర్మధారయంబునందు

రు గాగమంబగు. పేద + ఆలు = పేదరాలు ; బీద + ఆలు = బీదరాలు; పేద, బీద, ముద్ద, బాలెంత, కొమ, జవ, ఆయిదువ, మనుమ, గొడ్డు ఇట్టివి పేదాదులు. ఇందు జవ్వని శబ్దంబునకు జవా దేశంబని యెఱుంగునది ఏకాంతమునందు నున్న జనరాండ్రనని ప్రయోగము."

కర్మధారయంబుననం దత్సమంబుల కాలు శబ్దము పరంబగు నపు డ
త్త్వంబున కుత్త్వంబును రుగాగమంబునగు

ధీర + ఆలు = ధీరురాలు, గుణవంత + ఆలు = గుణవంతురాలు

ఇచట తృతీయం దాలు శబ్దము స్త్రీమాత్ర పరము.

సూరి యీ రెండు సూత్రములలో నొకటి యూచ్చికపదములకు, నింకొకటి తత్సమ పదములకు సంబంధింపఁజేసి యున్నాఁడు. ఇందు మొదటి సూత్రమున నాచ్చికపద విషయమున నచ్చట నమసించిన పదములు రెండును - పేద + ఆలు మొదలగునవి యచ్చ తెలుఁగుపదములే కావున నా పట్టున మనకు సందేహము కలుగదు. కాని రెండవ సూత్రమున, మొదటిపదము తత్సమ మగుటచేతను, రెండవదియగు 'ఆలు' తెలుఁగుపద మగుటచేతను నిచ్చట నిది వైరినసానమను శంక గలిగింపక పోదు. కాని సూరియే,

"సామానాధి కరణ్యేషూ దన్తానామ్
టుగగామోఽచి స్యాత్".

అను ఆంధ్రశబ్ద చింతామణి సంధి ౧౦ కారిక ననుసరించి "సామానాధి కరణ్యేషు" అను వాక్యమునకు సరిగ "కర్మధారయంబులయందు" అని బహువచనము నుపయోగించియున్నాడు. [1]సామానాధికరణమున,

---

1. ఈ సందర్భమున వ్యాకరణ సంహితా సర్వస్వము రెండవ సంపుటము (పుట 1181) నందిట్లుగలదు. "చాదశాబ్జంబు, ముల్లోక వంద్య, ముల్లోక సుతుఁడు-ముల్లోక నాథుని-సిరి మహాదేవాదినురలు-మున్న గువానిలోని 'చా, సిరి' మున్న గునవి, చతుర్, శ్రీ మున్న గువాని వికృతిరూపములు. మూఁడు అనునది దేశ్యము. ఇవి సాధ్యసమానాధికరణ సమాసగతములై సిద్ధసమాస పూర్వావయవముతో నవ్వయించుచున్నవి. కాన వైరి పద దోషమునకుఁ బ్రసక్తిలేదు. ఇట్టివి సాధువులే యని నిర్ణయించు నేకదేశాన్వయ విషయ మీవలకు విపరింపఁబడెను."

సంస్కృతాంధ్రపద మిశ్రమమున దోషము లేదు. కావున పై రెండవ సూత్రమున తత్సమాంధ్రశబ్ద మిశ్రణమున దోషము లేదు. వీనికి ముందు గల అఁ, ఈఁ సూత్రములలో 'కర్మధారయంబునందు.....టుగాగమము' అను సూత్రమున్నది గాన, అది సామానాధికరణమునకు పర్యాయము గాన, 3౧౧ సూత్రము నుండి యీ సామానాధికరణము అను వృత్తిగా వచ్చినదని గ్రహింపవలెను.

పేదాది శబ్దములు మగాదులలోనివి గాన వానికి రుగాగమము (రుక్+ఆగమము) విధించి, పేదరు+అలుకాగా, ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధి నిత్యముగాన పేదరాలు అని దీనిని సూరి సాధించియున్నాఁడు.

[1]పేదబీదలకు ప్రత్యేకముగ విశేష్య విశేషణములలో ప్రయోగములు గలవు.

చెవిపేద— వినుటయందు దరిద్రుఁడు, మంచిమాటలు వినలేనివాఁడు — చాడిమాటలు వినువాఁడు.

కాని పై "ధీరురాలు" అను సమాసము, సమానాధికరణమే యైనను, అందు ముందాదాహరించిన రీతిని "ఆలు" అను దేశ్యపదము, సమాస పూర్వావయవముతో సమసింపక, ఉత్తరావయవముగా నున్నది. దీనిని బట్టియే గాఁబోలు సంహితా సర్వస్వము మొదటి సంపుటమున 357 పుటలో "ధీరురాలు వింతైన మిశ్రసమాసము" అని వ్రాసి సూత్రారంభ సామర్థ్యమునసే యిట్టి యసాధారణమగు మిశ్రసమాసము సాధుపగుచున్నది" అని వ్రాయఁబడియున్నది. దీనిని గూర్చి వెనుక చర్చించెదను. తొలుత దేశిపదములగు పేదాది శబ్దములనుగూర్చి చర్చించెదను.

1. పేదరాలునకు అర్థము దరిద్రయని ఆంధ్రభాషావర్ణమున నిట్లు గలదు.
పేదరాలనంగ దరిద్ర వెలయు — అ. ౧౧౬—
మనలో "పేదరాశి పెద్దమ్మ" అని వాడుక కలదు.
ఇది "పేదరాలి పెద్దమ్మ" అనురూపముతో శుకసప్తతిలో నీక్రిందిపద్యమున గలదు.

క. ఆరూఢి యశోద యనం
బేరుసడిన పేదరాలి పెద్దను గృహమం
జేరంజన యీ యవ్వయు
రారమ్మని ప్రియమొనర్పఁ బ్రముదితుఁ డగుచున్ — అ. ౨౨.

వ. అవశ్యంబు రాజులు చెవిసోదలని పలికి ..... (కేం. పంచ ం. ఎ3ఎ)
కూటిబీద — పాండురంగ మాహాత్మ్యము. 3. ఎర.

పై ప్రయోగములవలన, చిన్నయసూరి విశేష్యములగు పేద, బీద శబ్దములను విశేషణములుగానే భావించి సూత్రించియుండెననుట స్పష్టము. అట్లు కానిచో కర్మధారయ సమాస పరిగణనము కుదురదు గదా!

ముద్దరాలు

ఈ శబ్దము ముగ్ధాశబ్ద తద్భవమని భాషావిమర్శకులు వ్రాసి యున్నారు. (ఆం. వ్యా. సం. స. 868-వ పుట) కాని యిది ముగ్ధాశబ్ద భవము 'ముగుద' కాని 'ముద్ద' కాదని యాంధ్రభాషా భూషణమును (9. ప) ఆంధ్రకౌముదియును (26. పా) చెప్పుచున్నవి.

ముద్దరాలు అనునది 'ముద్రా' అను శబ్దమునుండి యేర్పడినది. ముద్రాశబ్దము తద్భవమున ముద్దర—ముద్ద అయినది. దానిపై 'రాలు' చేరినది. "ముద్దర, ముద్దరగా నుండగానే ముగ్గురుపిల్లల తల్లి యైనద"ని సామెత. ఇది 'ముద్రారోహణము' అను ప్రాచీన సంప్రదాయముతో సంబంధించినది. నన్నెచోడుఁడు పార్వతికి ముద్రారోహణము చేయించి యున్నాఁడు. చూడుఁడు. (కుమారసంభవము — 6 - 58)

సంస్కృతమున, ధీరా అను ఆకారాంత శబ్దమునకు 'ధీర' అను హ్రస్వరూపమును గలదు. ధీర స్త్రీ లింగముగావున చిన్నయసూరి దానికి ఉత్త్వము విధించి, ధీర + ఉ=ధీరు కాఁగా, దానిపై రుగాగమము విధించి, ధీరు + రు కాఁగా దానిపై ఆలు చేర్చి - ధీరు + రు + ఆలు=ధీరు రాలు అని యీ రూపములను సాధించినాఁడు.

చిన్నయసూరి 'రు' గాగమము విధించుటకు నప్పకవీయము నందలి యీ క్రింది యతి విశేషమాధారముఁగా నోపును.

రాగమ సంధివళులు

తే. అలను పదంబు మొదలను – రాగమంబు
వచ్చు సంధికి నుభయంబు – వలికిఁ జెల్లు
నతిపజవరాలు బాలెంత – రాలు, ముద్ద
రాలు, ధర్మాత్మురాలన – రాతి సారి!

మనుచరిత్రము నందు,

ఉ. ఇంతలు కన్నులండ లెయుఁజెల్వరి వేఁడెద భూసురేంద్ర! యీ
కాంతమునందు నున్న జవరాండ్ర నెపంబిడి పల్కరించులాగు

చారుదేష్ణ చరిత్రమునందు.

క. ఈలలన వేలువుం జవ
రాలో? యచ్చరయొ? కిన్న – ర వధూమణియో?

(3. ఆ. 215, 216, 217 పద్యములు.)

పై దానినిబట్టి జవరాలు మొదలగు శబ్దములలోనున్న ర కారమునకు నచ్చునకు హల్లునకుఁగూడ యతి చెల్లునని స్పష్టమగు చున్నది. కాని చిన్నయసూరి మతము ననునరించి, వానిలో నచ్చునకే గాని హల్లునకు యతి వేయుటకుదురదు. మఱియు సూరియిచ్చిన "జవరాండ్ర నెపంబిడి" అను మనుచరిత్రపద్యము నప్పకవి యంతకుముందే యిచ్చియున్నాఁడు. ఈ యుదాహరణమునే చిన్నయసూరికూడ గ్రహించుటచేత నీ సంద ర్భమున నప్పకవి ననునరించియే తనకు కావలసిన విషయమును సూరి సూత్రించెనని మనము తెలిసికొనవచ్చును.

అప్పకవి పై రాగమసంధివళిని చెప్పుట కాధార మేమో చూతము.

కావ్యాలంకార చూడామణిలో దేశీయవళి నిరూపణమున,

క. "కడరాలుం జవరాలును
జడుఁ డొక్కం డొకొఁడనంగఁ జనునుడువుల న
చ్చిడుటయొ తగు వడి హల్లును
వడినేయుదురండ్రు కవులు వలసిన చోటన్".

అని యీ సంధి విషయము ప్రస్తావింపఁబడినది.

ముద్రిత గ్రంథమున నున్న "కడలాలు - ఒక్కండు - ఒకఁడు" అను పాఠములపపాఠములని యెఱుంగునది.

ఒకఁడు అనుచో నర్థమే పొసగదు. (వేదమువారి ముద్రణము)

విన్నకోట పెద్దన మతము ననుసరించి, కడరాలు, జవరాలు, మొదలగు వానిలో యతి సందర్భమున అచ్చుతోనుండుటయే సరి యని స్పష్టమగు చున్నది. అనఁగా 'జవరాలు' రూపము జవ + రు + అని అచ్చుతో యతి యున్నప్పుడును నుంటునని మనము గ్రహింప వలెను.

అప్పకవి యొక్కే ప్రయోగమును చూపెను గాని 'రాలు' [1]శబ్దములోని హల్లును నిర్ధారించుటకు నింకను మఱి కొన్నింటినిఁ జూపెదను.

౧. జోగురాలి నన్ను నంట రాకమన్న ప్రబోధ చంద్రోదయము 3. ౪౯

౨. రాణి చనుదెంచె జంగమురాలి కరణి - పద్య చరిత్రపురాణము.

3. రాజనిభాననా! సరసురాలవు జబ్బుగనల్లినావడేమే జడ!
(రంగాజమ్మ చాటువులు)

౪. రమణి! నీవు ప్రసన్నురాలవు గమ్మ —
(వరదరాజు - ద్విపదరామాయణము అయోధ్యాకాండము)

౫. రమణిలో సామంతురాలను కాను — విశ్వనాథ త్రిశతి.

ఈ సందర్భమున నింకొక విషయము పరిశీలింపవలసియున్నది. అప్పకవి వీనికి రాగమ సంధివశులని 'రాగమము' విధించియున్నాడు. విన్నకోట పెద్దనయు నప్పకవియు చెప్పిన రీతిని రా + ఆగమము = రాగమము రాఁగా, జవరాలు

---

1. పై పద్యమున "కడరాలు" అనునది పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్ర దీక్షాప్రకరణమున నూరసానమ్మ కథలోఁ బ్రయుక్తమైనది. కాని యతిస్థానమున లేదు. "వలపదా కడరాలి వర్తనమొప్ప" దీక్షా. పొరట. ౯౩.

శబ్దములో జవశబ్దముపై 'రాలు' అనునదే ఆగమముగా వచ్చినదని చెప్పవలెను.

పై యిరువురిలో పెద్దనకుఁ గూడపూర్వుఁడగు కేతన (క్రీ.శ. 1250) తన యాంధ్రభాషాభూషణమున నీసందర్భమున నిట్లు సూత్రించి యున్నాఁడు.

శ. అలికి రాలగు దినవ గు
డాలి నిలిపి పలుకుచోట నమవగుసెట గొ
డ్రాలు జవరాలు పాతకు
రాలు గెడపురాలు ముద్దరాలనఁ జనుటన్ - 167. ప.

కేతన మతమున నిచ్చట 'రాలు' అని రాగమే యనుటలో విప్రతిపత్తి లేదు.

పై యుదాహృతులలో గొడ్రాలు, జవరాలు, గెడపురాలు, ముద్దరాలు - ఇది యాచ్చికములు. పాతకురాలు - ఇది తత్సమ శబ్దముపై 'ఆలు' చేరినది.

ఈ పదములలో కొన్ని నిఘంటువులలో చేరలేదు.

కెడపురాలు = దుష్టురాలు - ఇదిలేదు.

గొడ్రాలు = నిఘంటువులలో పేర్కొనఁబడిన ప్రయోగము లన్నింటిలో పై భాషాభూషణ ప్రయోగము ప్రాచీనము.

కాని గొడ్డురాలు అను పదము కన్న వ్యవహారములోనున్న 'గొడ్రాలి' పదమే కవి ప్రయోగములలో విశేషముగా నున్నది. "గొడ్డురాలు" అను రూపముచకు 17-వ శతాబ్ది యందు మాత్రమే ప్రయోగములు గన్పట్టు చున్నవి.

పాతకురాలు - ఇదియు నిఘంటువుల కెక్కలేదు.

ముద్దరాలు - దీనికిని ప్రాచీన తరప్రయోగము కలదు.

క. ఆలవు, బాలవు, గడుఁగొమ
రాలవుగోమలివి ముద్దరాలవు, (కు. సం. 6.15)

గణపవరపు వేంకటకవి, ఆంధ్రకౌముదియందును 'రాలు' ప్రత్యయమునే విధించియున్నాఁడు.

సీ. "తెలుఁగున నొక కొన్ని స్త్రీ ప్రత్యయంబులు
తెలియఁ జెప్పెద సత్కవులు వినుండు
మొదలను గుణపదముల సెనయుచు మీఁద
నాలున్నచానికి "రాలు" వచ్చు
శేషకచ్చునకును గృతుల నొక్కొక చోట
యతులు వికల్పన మమరియుండు
జవరాలు గొడ్రాలు చదురాలు ముద్దరా
లనఁగ నిల్లాల్వెలయాలు దక్క" (పుట. ౧౪.)

పైని వివరించిన యాంధ్రవైయాకరణుల యభిప్రాయమును గమనించినచో, వారు "ఆలు" ప్రత్యయము తత్సమపదములకు, దేశ్యపదములకు విధించికేగాని, వానిని నొక ప్రత్యేక సమాసముగాఁ బేర్కొన లేదు. చిన్నయసూరి తన వ్యాకరణము నాంధ్రశబ్ద చింతామణి ననుసరించుట చేత నిట్టివానిని కర్మధారయ సమాసములయందుఁ జేర్పవలసివచ్చినది. గణపవరపు వేంకటకవి రచననుసరించి వానిని గుణవాచకములుగాఁ బరిగణించినచో, మనకు సమాసపరిగణము నందలి దోషములు గొన్ని తొలఁగిపోఁగలవు. మఱియు చిన్నయసూరికి ముందున్న వైయాకరణులు తెలుఁగు సంస్కృత వర్ణసమామ్నాయమును విడదీయకుండ సూత్రించుట చేత, తత్సమపదములకు నాచ్చికపదములకు వేఱువేఱు సూత్రములు చేయ నావశ్యకతయులేక పోయినది. ఈ విషయమును వేఱుగా చర్చింపఁ బడును.

ఇట్లే సంధి విషయమై, 'రు'గాగమ మని, 'రా'గమ మని యిరు తెఱఁగుల మత భేదములు కన్పట్టుచున్నప్పుడు, భాషాశాస్త్ర చరిత్రకారులు దీనిని గూర్చి యెట్లు చెప్పిరో చూడుఁడు.

(౧.) "కొమరుశబ్దమునకే "ఆలు" శబ్దము చేర్చఁగా "కొమరాలు" అను రూపము భాషలో నేర్పడిన దనుటకు సందేహము లేదు. ఇట్టి శబ్దముల సామ్యము చేతనే ప్రాచీనకాలమున "మనుమరాలు" మొదలగు దేశ్యశబ్దములును జవరాలు ముద్దరాలు మొదలగు తద్భవ శబ్దములును నేర్పడియుండును." (సంధి ౧౧౧ పుట)

ఇందలి వాక్యములు, భాషా చరిత్రకే కాక, భాషా సంప్రదాయమునకు విరుద్ధములు. వీనిని బట్టి తొలుత భాషలో నన్నింటి కంటె ముందుగా 'కొమరు' శబ్దము పుట్టిన దనియు, దానికి 'ఆలు' చేర్చిన తరువాతనే తక్కినవి యేర్పడినవని చెప్పవలెను. అట్లు చెప్పుట చారిత్రక విరుద్ధము అది యటుండనిండు. ఒక్క-'రు' అంతమందు గలిగిన కొమరు శబ్దమును నాధారముగ దీసికొని గదా గ్రంథకర్త లీసిద్ధాంతము నొనర్చిరి! అట్టిచో, ఈలువుటాలు, రంకుటాలు మొదలగు వానిగతి యేమి? ఇంతకు కొమరు శబ్దము దేశ్యము కాదు అది కుమార శబ్దభవము. కుమార శబ్దమునకు కొమరుఁడు అను తద్భవము కలదుగదా!

ముద్దరాలు - తద్భవమగుట యెట్లు? అది ముగ్ధాశబ్దభవ మని గ్రంథకర్త యభిప్రాయము కానోపు. అట్లయిన - వాడుపేద, అదిపేద, వాడుబీద, అదిబీద అనునట్లుగా, అది ముద్ద అని యన వచ్చునా? అప్పుడది, ముగ్ధ యను తత్సమమున గల యర్థమిచ్చునా? బాలవ్యాకరణము ననుసరించి యివి రెండును విశేష్యములు కావు గదా! -

ఈ శబ్దమును గూర్చి ముందు చర్చించియున్నాను.

(౨.) "ప్రకృతిభావ నివారణమునఁబయి యు - వ లు మాత్రమె గాక ఇంకను నితరములైన యాగమములు తెలుఁగున వచ్చుచునే యున్నవి.

పేదరాలు - ముద్దరాలు - జవరాలు ఇత్యాది శబ్దములయందు రుగాగమము... పేదర్ (పేదయర్ యొక్క వికృతి = పేదవారు - పేదర్ + ఆలు = పేదరాలు. ఇందును అనుచిత విభాగము. ఇట్లేర్పడిన రుగాగమము ఇతర స్థలములయందు సామ్యమువలనఁగలిగినది, ధీరురాలు - గుణవంతురాలు మొదలైన శబ్దములలోని రుగాగమము సామ్యమువలననే గలిగినది."

(ఆంధ్రభాషావికాసము. 3-౩3, 3-౩౪ పుటలు.)

ప్రకృతి భావనివారణమున, 'ఱు' వచ్చుట నున్నదిగాని 'వ' వచ్చుట యెట్లో తెలియకున్నది. 'తిరువారాధనము' అను సమాన పదమును బట్టి గ్రంథకర్త లిట్లు వ్రాసిరి కాని యట్టి 'వ' ఆగమము మఱి యొకచో నెచ్చటను లేదు. ఏలాక్షణికులును నూహింపలేదు. ఇక సంధి గ్రంథమున 'ఱు' అనునది, కొమరు శబ్దగతమైన 'ఱు' కారమని చెప్పుచుండఁగా నీ గ్రంథకర్తలు, దీనిని ప్రకృతి భావనివారణకై వచ్చిన యాగమమనిరి - తామే పేదయర్ = పేదవారు అని 'ఱు' బహువచన ప్రత్యయమును పేర్కొనుచు, తిరిగి దీనిని ఱు గాగమము అని యెట్లు చెప్పిరో దుర్వ్యూహముగ నున్నది.

ఇంతకంటె ననంబద్ధమగు విషయము మఱియొకటి గలదు. ధీరులాలు - గుణవంతులాలు మొదలైన శబ్దములలోని 'ఱు'గాగమము సామ్యమువలనే గలిగినది యనుటచేత, గ్రంథకర్త యభిప్రాయము ననుసరించి మొదట తత్సమ పదములే భాషలో నుండెడివనియు, 'ధీరులాలు' 'గుణవంతులాలు' అని ఱు గాగమమ మేర్పడిన తరువాతనే దేశ్య శబ్దములగు పేద, బీద, జవ మొదలగువానియందు ఱు గాగమము వచ్చినదనియు చెప్పవలెను. తత్సమములే తొలుత తెలుఁగు భాషలో నున్నవని చెప్పినపుడు భాషావికాస కర్తలకుగల తెలుఁగు భాషా పరిణామ జ్ఞాన మెట్టిదియో చదువరు లూహించుకొనగలరు!

పై రెండింటి వలన నీ సంధివిషయము మన కగమ్య గోచరమైనది.

(3) 1. "బహువచన ఱు వర్ణముపై షష్ఠీ విభక్తియందు కన్నడమున అవర్, అవర, ధీమంతర్ ధీమంతర.

2. షష్ఠ్యేక వచనముపై కన్నడము: అదు, అదఱ మొదలైనవి. ఇట్టియత్వ విశిష్ట రేఫము సంబంధార్థమున వచ్చును పేదర + అలు బీదర + అలు అని తెనుగున నట్టి రాగమము వచ్చినదనినచో దానికి పేదలకు బీదలకు సంబంధించిన స్త్రీ యని యర్థము చేసికొనవచ్చును. అప్పుడవిషష్ఠీ తత్పురుష సమాసములగును. కాని తక్కిన ముద్ద మొదలగు పదములపై నాలుపదము చేరిన సమాసమున కిట్టి యర్థము చెప్ప వీలులేదు. కాబట్టి పేదరాలు బీదరాలు అను దానికి పేదయైన స్త్రీ, బీదయైన స్త్రీ అనియే యర్థము చెప్పుట యుక్తము."

3. పేదాది శబ్దముల కాలు శబ్దము పరమగు నప్పుడు ర (అ) అనునది రెండు విధములుగ ద్రవిడభాషయందు రావచ్చును.

ధీర,సమర్థ, ప్రియ, మొదలగు పదము లెట్టి శబ్దమును జేరకయే మహతీవాచకము. లగుచున్నను తెనుఁగు వ్యవహారమునఁ బునరుక్తముగ నాలు శబ్దము చేరుచున్నది. లేదా తెనుఁగున, మూర్ఖు, వృద్ధు మొదలగు రూపములవలె ధీరు, సమర్థు, ప్రియు మొదలగు నవియు మహన్మహత్యర్థములకు సామాన్యముగ ప్రథమైక వచనమున నేర్పడి యుండ వచ్చును. అప్పుడత్వమును ప్రత్యేకముగ విధింపనక్కర లేదు.

(ఆంధ్రభాషా చరిత్ర మొదటి సంపుటము 372 పుట.)

ఈ గ్రంథమున పై సూత్ర విషయము శాస్త్రీయముగఁ జర్చింపఁ బడినది. బహువచనము ర (అ) ద్రావిడ భాషలలో వచ్చునను భాషా తత్త్వసిద్ధాంతముపై సూత్రవివేచన చేయబడినది. కన్నడమున అత్వ విశిష్టరూపమగు రేఫము – పేదర అని యుండుటగూడ భాషాచారిత్రక పరిణామ దృష్టిని సమంజసమై యున్నది.

(ర.) ౩౧ విష: రాగమసంధి "దాగాశ్రేఽత ఉదపిరః" (ఆం. చి.) (చూ వ్యా. సం. ౯౩ విష) అను చొప్పున ఆలు శబ్దపరకత్వమున సమానాధి కరణసమాన ములో రేఫాగము వచ్చునని యాంధ్ర వైయాకరణులువచించిరి .....
శబ్దతత్త్వము నరసినపుడు ఎల్లరు – ఎల్లరన్ వారు, బాలురు, బాలురన్ మున్నగు చోటులందుఁ బ్రాచీన ద్రావిడ బహువచన రూపమగు రేఫము నిల్చునప్లే ఆలు శబ్దపర కత్వమునందును నయ్యది నిల్చుననుట యుక్తమని తోఁచును.....

బహువచన 'రు' ప్రత్యయము శబ్దావయవమగుట చేత నది సంహితావ్యవధా యక వర్ణమనుట యెంతమాత్రమును బొసఁగనేరదు. బాలురు, నృపాలురు మున్నగు తత్సమములందును బహువచన 'రు' ప్రత్యయము నిలిచియుండుటచేత నాలుశబ్ద పరకత్వ మునఁగొన్ని తత్సమములందును, తద్భవదేశ్యములందంతటను రేఫము సహజమే యనఁదగుననియు, దీని నగతిక గతియగు సామ్యసిద్ధాంతముచే సమర్థింప నక్కర లేదనియుఁదోఁచును. "పేద + ఆలు = పేదల స్త్రీ" అని యర్థము 'లు' ప్రత్యయమవతరింపని ప్రాచీన కాలమందే యిట్టి రూపము లేర్పడిన వగుటచేత నీసంధి మిక్కిలి ప్రాచీన తమమనఁ దగును."

(ద్రావిడభాషా పరిశీలనము మొదటిసంపుటము 284, 285 పుటలు.)

పైని యుద్ధరింపఁబడిన విషయముల సారాంశము నీ క్రింద నిచ్చుచున్నాను.

౧ పేదాది శబ్దంబుల నున్న 'రు' గాగమము, "రు" అంతమందు గల యే దో నొక శబ్దమునుండి మేర్పడినది గాదు.

౨ అది ప్రత్యయరూపమగుటచేత ప్రకృతి భావనివారణకు లేక సంహితావ్యవధాయకమునకు వచ్చినవర్ణ మెంతమాత్రము కాదు.

3 "రు" ప్రాచీన ద్రావిడమునగల బహువచన ప్రత్యయము.

౪ "రు" ప్రత్యయము తెలుఁగున తత్సమదేశ్య శబ్దములన్నింటికి నియతముగా వచ్చునది.

౫ "రు" ప్రత్యయము అత్వరూపమున 'ర' రూపము దాల్చును.

౬ పేదరు - పేదర - అని యగును.

౭ పేదర + ఆలు పేదరాలు అని రూప మేర్పడును.

౮ ఇది 'ఱు' లేక 'ఱ' గా కూడ నుండవచ్చును.

పై సారాంశములను బట్టి, అప్పకవి రాగమ సంధి వఱులని చెప్పినది ప్రాచీనాంధ్ర వ్యాకరణ సంప్రదాయము ననుసరించిన దనుట నిర్వివాదము - కేతన

"అలికి 'రాలగు'"

అని సూత్రించుట ద్రావిడభాషా సంప్రదాయమునకు నవిరోధముగానే యున్నది.

చిన్నయసూరి, అప్పకవి గ్రంథముమఁజూచిన వాఁడయ్యును నాతఁడాంధ్ర శబ్దచింతామణి మూలమునే యనుసరించిన కారణముచేతను, తెలుఁగున నంతకు ముందువెలసిన, ఆంధ్రభాషా భూషణాది వ్యాకరణముల యందే మాత్రమును పరిశ్రమ చేయకపోవుటచేతను నీ సంధివిషయమున సంస్కృతాంధ్రపదములకు వేఱ్వేఱుగా రెండు సూత్రములను చేయ వలసినచ్చెను. ధీరాది తత్సమ శబ్దములకు ప్రత్యేకముగా నుత్వము విధింప వలసివచ్చెను.

చిన్నయసూరి తొలినుండి సంస్కృతాంధ్రములను వేఱుచేసి, తన వ్యాకరణ గ్రంథము రచించుటచేత ప్రత్యేక ప్రత్యేక సూత్రగణనము కావలసివచ్చినది. అట్లే కాని-చో, 'పరుషములు' అను వానిని ప్రత్యేముగా "సాంస్కృతిక పరుషములు" అని పేర్కొన వలసిన యావశ్యకతయే లేదు. ఇది యట్లుండనిండు. ప్రస్తుత సంధివిషయము.

ప్రాచీన శాసనములలో తత్సమ శబ్దములు కొన్ని ప్రథమావిభక్తి ప్రత్యయరహితముగనేగన్పట్టు చున్నవి. "పాతకు, మూర్ఖాఁడ" మొదలగు నవి. ఇక కావ్యములలో [1]చోడు, మల్లాణు మొదలగు రూపములే కాక వైయాకరణులు సాధుత్వము ప్రసాదించిన, వృద్ధు, నీచు, మూర్ఖు, ధూర్తు మొదలగు తత్సమ శబ్దములునున్నవి. వీనికి పూర్వము వివరించిన రీతిని 'రాలు' శబ్దము చేర్చుటచేత, తత్సమములందు రూపములు సాధితము లగుచున్నవి.

వృద్ధు + రాలు = వృద్ధురాలు
నీచు + రాలు = నీచురాలు
మూర్ఖు + రాలు = మూర్ఖురాలు

ఇట్లే ధీరుఁడు అను ప్రథమావిభక్తిరూపములోని 'డు' లోపము రాగా పై విధమున 'ధీరు' అని నిల్చును. అప్పుడు,

ధీరు + రాలు=ధీరురాలు అని యీ రూపము సాధితమగును.

ధీర అను అదంతరూపమునకుత్వము విధింపవలసిన యావశ్యకతయు లేదు.

'గుణవంతు' మొదలగు శబ్దములు 'హనుమంతు' మొదలగు వానిలోవలె స్వస్వరూపముతో నిలుచు నపుడు, వానికి 'రాలు' చేర్చినపుడు గుణవంతు + రాలు=గుణవంతురాలు అను రూపమేర్పడును.

---

1. పాలించె కరి కరిచాల చోడు – కుమార సంభవము. (గ. ౫-౨)
జనులెల్లఁ జూడ మల్లవాణు – శివతత్త్వ సారము. రగు౫. ప.

రాలు పదములోని 'ర' శకట రేఫము — తొలు

ఇంతటితో నీ విచారణమాగలేదు. శాసనములను పరిశీలించి చూడఁగా, 'రాలు' అను పదమునందలి ర కారము [1]శకట రేఫముగాఁ గన్పట్టు చున్నది.

నాయంకుఱాలు – దక్షిణదేశ శాసన సంపుటము v సంఖ్య 1018, 1049, 1340 గల శాసనములు.

మున్మఱాలు – తెలుఁగు కవుల చరిత్ర – పుట. 260.

"ఆతని తల్లి జటచోడమన్మఱాలాతని :"

తెనుఁగున బహువచన ప్రత్యయములలో శకట రేఫమును విధించు సూత్రముగలదు. చూడుఁడు.

"చెయివు బహువచన ల కారము సలఘు రేఫంబు విభాషనగు" అచ్చికపరిచ్ఛేదము – ౧౦ సూత్రము. సూరి యిచట 'విభాషనగు' అని చెప్పినను, ప్రాచీనకాలమున 'ఱు' అను శకట రేఫ సహిత బహువచన ప్రత్యయమే బహుళ ప్రచారమున నున్నట్లు శాసనముల వలనఁ దెలియుచున్నది.

ముందు తెల్పిన ప్రకారము వృద్ధాది శబ్దములకు, బహువచనము 'లు' చేర్చక ముందు 'ఱు' ప్రత్యయమున్నదని శాసనాధులవలన గ్రహింపవచ్చును.

వృద్ధు + ఱు = వృద్ధుఱు — వృద్ధుఱు + లు = వృద్ధుఱులు.
నాయకు + ఱు = నాయకుఱు — నాయకుఱు + లు = నాయకుఱులు.
ధీరు + ఱు = ధీరుఱు — ధీరుఱు + లు = ధీరుఱులు.

---

2. 'రాలు' శబ్దమున శకట రేఫ మున్నదని తొలుత భాషాశాస్త్రజ్ఞుల దృష్టికిఁ దెచ్చినవారు సుప్రసిద్ధ చారిత్రక భాషావేత్తలు శ్రీ కుందూరి ఈశ్వరదత్తుగారు చూడుఁడు భారతి. జూన్, 1930. అనఁగా నిప్పటికి ముప్పది సంవత్సరముల క్రిందట. ఇంతవఱ నిదీ ద్రవిడభాషా శాస్త్రజ్ఞులకు, శైయాకరణులకు తెఱుఁగఁబడలేదు.

పై సమాసములలో, ప్రథమావిభక్త్యేక వచనమున విభక్తి లోపము గలిగిన రూపములకు, బహువచన ప్రత్యయమగు 'ఱు' తో నియతముగా 'ఆలు' చేర్చబడుట చేత 'ఱాలు' అను పదమునే వైయాకరణులు గ్రహించిరని చెప్పవచ్చును. ఆంధ్రభాషా భూషణమున కేతన 'అలికిరాలగు' అను చోట "ఆలికిఱాలగు" అనియే సూత్రించి యున్నాడు. నేటి ముద్రణములలో 'రా' అని సాధురేఫమున్నది.

ఈ "రాగమసంధి" తెనుఁగున బహువచన ప్రత్యయముల చరిత్ర తెలుసుకొనుటకు మిగుల సహాయకారియగుచున్నది. 'రాలు' 'ఱాలు' పదములలో శకటముున్నను సాధురేఫయున్నను, నది 'ర' వర్ణ మగుట నిశ్చితమే. ఇక నేఁడు సర్వేసర్వత్ర - 'లు' బహువచన ప్రత్య యముగా వాడుకలోనికి వచ్చినది - ప్రథమావిభక్తి ప్రత్యయములను వివరించునపుడు, వైయాకరణులు "డు, ము, వు, లు" అని 'లు' ప్రత్యయమును చెప్పియున్నారు కాని 'ఱు' గాని, 'ఱు' గాని చెప్పి యుండలేదు. 'లు' ప్రత్యయమే తొలుతనున్న చో ధీరులు+ఆలు=ధీరులాలు వృద్ధులాలు - మున్నగు రూపములు కవిప్రయోగములలో నుండవలదా! అట్టి రూపములే ప్రయోగ్యములగుటచే - 'ఱు' ప్రత్యయమే ప్రథమముగా వెలసి యుండెడిదని నిశ్చయింపవచ్చును.

చిన్నయసూరి పై సూత్రమున విభాషగానైన 'ఱు' అని సూత్రిం చుట చేత, నీ బహువచనరూపముయొక్క చరిత్ర తెలుసుకొనుట కవ కాశము కలిగినది.

పై సూత్రమును బట్టి, శాసనమునందలి వర్ణక్రమమును బట్టి, "పెద్ద ఱికము, పెంపఱు" మొదలగు వాని యందలి 'ఱిక' 'ఱు' ప్రత్యయము లందలి శకటరేఫలె రాలు శబ్దమునందును, శకట్ర రేఫమే నేటి వఱకును నిలిచియుండవలెను. కాని నేఁడన్ని చోటుల సాధురేఫమే వెలయుచున్నది.

ఇచ్చట నింకొక విశేషమున్నది. చూడుఁడు. వేదఱాలు, జవ ఱాలు అను 'ఱు' త్వసహిత రూపములున్నను నవి స్వరయతిలో నున్నప్పుడు వాని కెట్టి మార్పును సంభవింపదు.

ఉ. .....ఏ

కాంతమునందునున్న జవఱాండ్ర నెపంబడి పల్కరించులాగింతియె కాక

ఇచట - ఏక + అంతము - అనియు, జవఱు + ఆండ్రు - అనియు పదచ్ఛేదములుగాన - నిచ్చట స్వరసంధి చేత యతి నరిపోయినది కాని యిట్లే "ఱాలు" శబ్దములోని 'ఱా' హల్లుగా పరిగణితమై, రాగమ సంధివళి యైన సందర్భమున నొకచిక్కు వచ్చుచున్నది. అప్పకవీయములోని పై యుదాహరణమునే తీసికొందము.

"రాలసంగ నొప్పు-రాఱ్ఱసారి" అను చోట - "రాలు" సాధు శేషముగాన సాధుశేషమగు రాఱ్ఱసారిలోని 'రా'తో యతి సరిపడినది.

ఱాలసంగ నొప్పు - రాఱ్ఱసారి - ఇక్కడ సాధుశేషకును, శకట శేషకును యతి సందర్భము గలుగును. ఇది ఛందశ్శాస్త్ర సంప్రదాయమునకు విరుద్ధము. ఏలనగా - మ, ఱ, ళ, ర అనునవి ఏకతర యతులు లేక ఎక్కటి యతులలో జేరినవి. మ, ఱ, ర, ళ అనునవి ఆయా యక్ష రముతో యతి నందవు - అందును శేష, శకట శేషములకు యతులు ప్రాసములు రెండును నిషిద్ధములు.

ఇంతకును అప్పకవి చూపిన ప్రయోగములకు ముందు గ్రంథములలో మనకు లభించినవానిలో "జోగు-రాలి నన్ను నంటరాకు మన్న" అనునది నండిమల్లయ ఘంటసింగయ కవుల ప్రబోధ చంద్రోదయములోనిది. వీరు క్రీ. శ. 1480 - 1500 ప్రాంతమువారు. ఆ కాలమునకే ఱాలు - రాలు గా వ్యవహరింపబడుచున్నదని పై యతివలన మనకు స్పష్టమగుచున్నది. లేనియెడల శేష, శకట శేషలపట్ల యతిప్రాస నిషిద్ధము చేసిన యప్పకవి. రాగమసంధిని సాధుశేషతో నిచ్చట తట స్థింపదు.

తెలుఁగు బహువచన ప్రత్యయములలో 'ఱు' మాత్రమే గాక, సాధుశేషగల 'ఱు' ప్రత్యయముగూడ కన్పట్టుచున్నది. ఈ ప్రత్యయము వారు మొదలగు సర్వనామములయందేకాక, మలినురు, భూపాలురు, బలియురు మున్నగు తత్సమ పదములయందును కన్పట్టుచున్నది. కాబట్టి తొలుత 'ఱు' బహువచన ప్రత్యయముతో నేర్పడిన ఱాలు శబ్దము పై 'ఱు' ప్రత్యయ వ్యవహారముచేత 'రాలు' గా మాఱి యల్లి కవి ప్రయుక్తమై యుండవచ్చును. చిన్నయసూరియు 'ఱు' అను సాధుశేషమే వాడియున్నాఁడు. పై చర్చయొక్క సారాంశము.

౧ రాలు శబ్దము తొలుత 'ఱాలు' అని [1]శకటశేషగా నుండెడిది. అది బహువచన ప్రత్యయమగు 'ఱు + ఆలు' చేర్పుటచేత కలిగినది. బహుళముగా కవిప్రయుక్తమైన కారణముచేత 'ఱాలు' అను నేకపదముగా ప్రాచీనులు గుర్తించిరి.

౨ తెనుఁగున 'ఱు' అను వేఱు బహువచన ప్రత్యయముండుటవలన, ఱు ప్రాచీనమనియు 'లు' తర్వాతిది యనియు గ్రహింపవలెను.

3 'రాలు' అని నిలుచుటవలన - 'లు' బహువచన ప్రత్యయము వాడుకలోనికి రాకపూర్వమే యిది వెలసినదనుట నిశ్చయము.

౪ ఛందస్సులలో, రాగమ సంధివళులవలన దీని సంధి విశేషము మన కవగతమైనది.

౫ దీని వలన తెలుఁగు వ్యాకరణమునకు, ఛందస్సునకు గల యవినాభావసంబంధము వ్యక్తమగుచున్నది.

౬ తెలుఁగునకునై నర్గికములైన, శకటశేష మొదలగువాని చరిత్ర నన్వేషించుట కిది యుపయుక్తము. అందుచేత పుట్టుకచేత నిది ద్రావిడభాషా సంబంధి యని నిర్ణయింపవచ్చును.

---

1. ఈ శకటశేష సాధుశేషల చరిత్రమును వీర్ణసమామ్నాయ ప్రకరణమున ప్రత్యేకముగ చర్చించెదను.

2 ఆంధ్రశబ్ద చింతామణీయందు, "చారాత్థేత ఉదపిరః" (సంధి ౧౧ కారిక) అని, 'ర' సాధురేఫమే సూత్రింపబడుటచేతను నీ రేఫములకు నా గ్రంథమునందే, రేఫ, శకట వైధర్మ్యము సూత్రింపబడుటచేతను, చారిత్రకముగా చూచిన 'ఱ' ప్రాచీన మగుటచేతను "ఆంధ్రశబ్ద చింతామణి", అర్వాచీన కృతి యనియు స్పష్టమగు చున్నది.

టు గాగమము

౧ ఈలువుటాలు - 3 రంకుటాలు అను వానిలో 'టు' గాగమము కన్పట్టు చున్నది.

ఈలువుటాలునకు నీ కింద్రప్రయోగమును లభ్యమగు చున్నది.

౧ క. పతియున్నను బతి చచ్చిన
నితరులఁదాఁ బొందకున్న యీలువుటాలీ
క్షితిఁ గీర్తియుఁ బిమ్మట పా
ర్వతితోడ సఖిత్వమును ధ్రువంబుగ వడయున్.
(కేతన-విజ్ఞానేశ్వరము, ఆచారకాండ 115 పద్యము.)

2 సీ. అమరుల యీలువుటాండ్రను జెఱవట్టితి
(భారతము - ఆరణ్యపర్వము 761.)

3 చ. ఇలుగలసైన జెల్వడని యీలువుటాండ్రకు దాఁకఁ జెల్లఁ
(ఆముక్తమాల్యద ఆ. 5.70.)

3 ఱంకుటాలు-ఈ పదము శబ్దరత్నాకరమునఁ జూపఁబడినదిగాని ప్రయోగము లీయఁబడలేదు. సూర్యరాయ నిఘంటు - 6-వ సంపుటము 879 పుటలో - ఱంకుటాలు పదము క్రింద ప్రయోగము లేదు. శరభాంకలింగ శతకములో

ఈ. కూళకుఁదిండిపోతునకు,
కుంచెన కాండ్రకు, వఱుటాండ్రకున్

అని ప్రయోగము గలదు.

పై సమాసములలో 'టు' గాగమము నీక్రింది రీతిని సమర్థింప వచ్చును. ఇదియును, రాలు పదములో తొలుత 'ఱాలు' అని శకట రేఫయే యుండుట నిర్ధారించుచున్నది.

ఈలువు + ఱు + ఆలు = ఈలువు + ఱాలు = ఈలువుఱాలు.

రంకు + ఱు + ఆలు = రంకు + ఱాలు = రంకుఱాలు.

ద్రవిడభాషలో ఱ కారము 'ట్ర' ఉచ్చారణగలది - అట్టి ఱ కార పదములు తెలుఁగున ట కారముతో వెలయును - చూడుఁడు.

తేఱు - ఊఱు - అను క్రియలు ఱు కారాంతములు - వీని కృదంత రూపములు - తేటు - ఊట అను ట కారాంతములు. తేఱు, తేట్రు, తేట అని రూపావతారము. ఇట్లే చిఱు - చిట్రు దీని యొక్క విభక్తిక రూపము చిట్టి.

ఇట్లే పై ఱు కారము 'ట' గా మాఱి 'టు' గా నిలిచినది ఈలువు + ఱాలు = ఈలువుటాలు అయినది.

3 పేరంటాలు = పేరఁటాలు - ఇదియు 'ఆలు' శబ్దమంతమందు గలది. 'పేరంటము' అను పదము దీనికి సంబంధించినది గలదు. అప్పుడు పై పదము పేరంటము + ఆలు అని విడదీయ వలెనేమో తెలియదు - అట్లయిన.

పేరంటము + ఆలు = పేరంటపుటాలు కావలెను. అది వ్యవహారమున పేరంటాలు కావలెను. ద్రవిడభాషలో "పిరాట్టియాల్" అను పదముగలదు. దీనికి పై పదమునకు గల సామ్యమును బరిశీలించునది.

ర పురుటాలు = పురుడు + ఆలు = బాలెంతరాలు - పురుటాలికి ప్రయోజనములు.

క: పురుఁడీ బోటికియిందిర
పురుఁడంబికఁగాక యొరులం పురుఁడేయనుచున్
పురుటాలికిఁ బది దినముల
పురుడు ప్రవర్తించిరిలమి పుణ్యపురగితల్. (భాగవతము 1.516)

సీ. పులిక్రొత్తయీనిన పురుటింటిలోనికి
పురుటాలితగపు కొంపోవువారిణి (పి. శకుం. 2.46)

పురుటాలికి - పురిటియాలు అను రూపముకలదు.

సీ. పొదివిశేగానక పొత్తులలోఁబట్లు
పోనాడుకొనిన లేఁబురిటియాండ్రు (రామా 6.250)

"పురుటాలు"లోని టు గాగమము నిట్లు సమర్థింపవచ్చును. పురుడు శబ్ద రూపవిభక్తికము.

[1]పురుడు=పురిటి - దీనిపై 'ఆలు' శబ్దము చేరినప్పుడు సంధి లేక యడాగమము వచ్చును. "పురిటియాలు" పై రామాభ్యుదయ ప్రయోగము దీనిని రూఢివఱచుచున్నది.

కాని పురుటియాలు అనునది ప్రతియాడుచాని నాలుక యందాడు పదము. కావున 'పురుటియాలు' ఉచ్చారణత్వరచే 'పురుటాలు' అయినది.

కన్నడ భాషలో నీ శబ్దమునకు 'పురుటు' అను రూపమున్నది. పురుటు - 'పుట్టు' యొక్క శిథిలరూపము - పురుటు - పుర్టు - పుట్టు ఆ రూపమే గైకొన్న,

పురుటు+ఆలు = పురుటాలు-అను రూపము సహజముగనే యేర్పడును. ఆలు శబ్దము పరమగునపుడు సంధియైన సమానములు నీ క్రిందివిగలవు.

---

1. చిన్నయసూరి కుఱు, చిఱు శబ్దంబులకు సంధిలో ద్విగుక్తట కారము విధించుటకు పై యుచ్చారణభేదమే యాధారము. ఆ కార ట కారములు రెండును మూర్ధన్యములే గదా!

శబ్దసంధి గతములు

౧ మగనాలు ౨ ఇల్లాలు. కాని 'మగనాలు' అను సమాసమును 'మగని+ఆలు' అని నిఘంటువుల యందు పదచ్ఛేదము గలదు. అహో బలపండితీయమున 'మగనాలు' ఇకార నిత్యసంధికి ఉదాహరణముగా సీయఁబడినది. కాని దీనిని మఱియొక రీతిని సాధింపవచ్చును.

ద్రావిడభాషలో ప్రథమావిభక్తి మహద్వాచకమగు 'అవన్' శబ్దమువలె, తెలుఁగున 'మగన్' శబ్దమును తొల్లి వెలసియుండవలెను. "అవన్ - వాను - వాణ్డు - వాండు - వాఁడు" అను రీతిగా 'మగన్ - మగణ్డు - మగండు - మగఁడు' అయినది. ఇక ద్వితీయాదివిభక్తుల యందు 'ని'గాగమము నిత్యము గదా! అందుచే నీ పదము మగన్+ఆలు=మగనాలు అని ప్రథమమున నేర్పడియుండవచ్చును.

3 వెలయాలు. వెల+ఆలు=వెలయాలు. "వెలయాల్వానులకు సంధి లేమి బహుళకము చేతనేయని యూహించునది"అని చిన్నయసూరి సంధి ర సూత్రము. వీనిని గూర్చి సంధి గ్రంథమున ఆఁ మొదలుకొని 33-వ పుటవఱకు పెద్ద గ్రంథము కలదు.

"అరవమున విలై" అను రూపముగలదు. అది 'అఇ' అనియు 'ఎఇ' అనియుగూడ నుచ్చరింపఁబడును. ఐ అను సంధ్యక్షర ముచ్చారణ మున అఇ=అయ్ అగుట సహజమే గావున

"విలై=విలయ్+ఆళ్=విలయాళ్=వెలయాలు అను రూపమును బొందియుండును." అని దాని సారాంశము. ఆంధ్రభాషావికాసక ర్త (పుట 3౧౬) యు సీ పద్ధతి నామోదించి, "తలయ్+అక్కడ=తలయక్కడ... ఇచ్లేర్పడిన య కారము కాలక్రమమున సంధిలో వచ్చిన యాగమ మాత్రముగా గ్రహించియుండవచ్చును. ఈ 'య' కారము కాలక్రమ మునఁ దక్కిన యెడలకును బ్రాకియుండవచ్చును" అని వ్రాసెను.

ఇవి యన్నియు కాల్డువెలు దొరవారి వ్యాకరణమునే నమ్మి యందలి యపసిద్ధాంతములను బట్టి రచితములైనవనియు, య, వ, లు

అర్ధాచ్చులగుట స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థము నిల్చుననియు ద్రావిడభాషా పరిశీలనము 232 - 236 పుటలలో సోపపత్తికముగా నిరూపితమైనది. కావున వెలయాలు శబ్దములో నంధి లేదనియు, నచ్చట య కారము స్వరసంహితలో నుచ్చారణ సౌకర్యార్థము నిలిచినదనియు నిర్వివాదముగ చెప్పవచ్చును. అప్పుడు బహుళగ్రహణముచే "స్త్రీ వాచక తత్సమ సంబోధనాంతములకు నంధి లేదు" అను చిన్నయసూరి సూత్రము, భాషాతత్త్వ శాస్త్ర పద్ధతులలోని, స్వరశాస్త్ర విధుల ననుసరించి శాస్త్రీయముగ నున్న దనుటలో సందేహములేదు.

ప్రోయాలు

౪ ఇట్లే "ప్రోయాలు" అను సమాసమున యడాగమము కాన వచ్చుచున్నది. దీనికి "ప్రోలు+ఆలు" అని "ప్రోవు+ఆలు" అని వ్యుత్పత్తు లీయఁబడియున్నవి. కాని యడాగమము నిత్యముకా గాన వచ్చుటచేత పై వ్యుత్పత్తులు సరియైనవి గావు. ఏలయనఁగా, 'ప్రోలాలు' అని గాని "పోవుటాలు" అను రూపములు గాని కన్పట్టవు. ఇఁక, పదాదియందు లోపసంయుక్తముతో వెలసిన రూపముగాన నిది 'పురుళ్' 'సౌభాగ్యము' అను నర్థమున పురుళ్+ఆల్=పురుళాళ్=ప్రోయాల్ అను రూపమునంది యుండవచ్చును.

౫ ఇల్లాలు (ఇలు+ఆలు=ఇల్లాలు) తమిళమున దీనికి ఇల్లాళ్ అను రూపముగలదు.

ఈ పదమునకు నచ్చుతోడనే యతి గానవచ్చుచున్నది.

౧. ఆత్తోయాకరమేఖలాపతికి నిల్లాలైతిఁగాఁగావునన్

(హరవిలాసము 7.125)

౨. కాలికిఁగేలుసాచి యుడిగంబున మ్రొక్కుము రాచమిన్నయి
ల్లాలికినాఁడనైన జవరాలికి

(ఆచ్చ రా. యు. 464)

ఇల్లాలుకు బహువచన రూపము ఇల్లాండ్రురు - ఇల్లాండ్రు.

సీ. మలయాచలంబునఁ బిళువయిల్లాండ్రుర
ఘణరత్నమూలయందుఁ బ్రతిఫలించి

(కాశీ. 1.130.)

ఇల్లాలు అను సమాసములో ల కారద్విత్వములో లోపముగలుగ ఇలు + ఆలు = ఇలాలు కాదు.

క. గొల్లఁడు, వ్యాధుఁడు, రజకుఁడు
కల్లమ్మెడు వాఁడుఁ లోనుగాఁగొందఱుఁ దా
రిల్లాలప్పురవందగు
నిల్లునడపు చనవు దానికిచ్చిన కతవన్.

ఇల్లాలు + అప్పు = ఇల్లాలప్పు.

ఇల్లాలు అను పదమును, షష్ఠీసమాసముగాఁ బరిగణించిన గాగమము కొన్ని యెడల నుపేక్షితమగునని, యుత్తర హరివంశమున, "దానిల్లాలుగా" (పు.౧౧౬౬) అను ప్రయోగము చూపఁబడినది. (చూ. ఆ. వ్యా. సం. స. పుట 320) కాని యీ పరిగణనము కేవలము బాలవ్యాకరణానుసరణమువలననే గలిగిన దనుట నిశ్చయము.

వెంకటనాథకవి పంచతంత్రమున "కల్లాలు" అను నొకపదము గలదు.

క. కడమాయల పుట్టిల్లగు
చెడుగుంగల్లాలు పాపశేషంబునఁ జే
పడినకతంబునఁ గాపుం
గొడుకొక్కఁడు రాజబాధగుందఁడె తొల్లన్. (4.412.)

సూర్యరాయ నిఘంటువున మూఁడవ సంపుటమున అనుబంధము 2-వ పుటలో నిట్లర్థము వ్రాయఁ బడినది.

[1]కళ్లాలు వి. స్త్రీ ఇల్లాలు (ఇది సమాసాంతముగానే యుండును.

ఉదా: ఆడకళ్లాలు ముండకళ్లాలు. 'బ్రా' బ్రా అనఁగా బ్రాహ్మణదొరవారి నిఘంటువు. ఈతఁడీ పదమునకు 'Slave Girl' అని అర్థము వ్రాసియున్నాఁడు.

ఇచట ఇల్లాలు అను అర్థము యౌగికముగా వచ్చును. కళ్లాలు శబ్దము, కడలు + ఆలు = కడలాలు అని మొదటనుండఁదగును. కడలాలు - కడర్లాలు రూపాంతరము. కళ్లాలు రూప నిష్పత్తియునర్థమును కాలక్రమమున నంతరించినవి (కడరాలు అనఁగా దుష్టురాలు) అను అర్థము 'కడరాలు' లోనేయున్న దన్నమాట మఱుగుపడిన మెనుక మెఱుగుం గడలాలు=మెఱుగుంగళ్లాలు అనఁగా చెడ్డదైన యిల్లాలు అను అర్థమున కవి ప్రయోగించియుండును. దీనికి ప్రయోగాంతరము కానరాదు.

ఉ గట్టువాలు. సైరంధ్రీ జాతిస్త్రీ. పరులయింట గంధపుష్పాదుల నలంకరించు స్త్రీ, గంధపుష్పాదు లమ్మెడిది. ఇందు "ఆలు" శబ్దముండుట చేతను, నిది స్త్రీ వాచకమే యగుటచేత నీ సందర్భమున చర్చింపఁ దగినది. గట్టువాలు శబ్దము, గట్టువాలు దాన, గట్టివాలు పడఁతులు, గట్టువాల్పతులు, అని స్త్రీ పర్యాయవాచకములతో కవులు ప్రయోగించుట చేత, గట్టువాలులో నిది 'ఆలు' శబ్దమే యగుట స్పష్టము అయితే "గట్టువాలు" అని స్వతంత్రప్రయోగముకూడ లేక పోలేదు.

నీ. గట్టివాలై లక్ష్మిగైనీసి యున్నది చేరి యంతఃపుర స్త్రీజనముల

అని శ్రీనాథుఁడు కాశీఖండము - ౭. ౫౭ లో ప్రయోగించియున్నాఁడు.

---

1. తమిళ కన్నడ మళయాళభాషలలో 'కళ్లన్' పదము గలదు. దానికి ఆలు చేర్చిన కళ్లాలు కావచ్చును. దీనికి దొంగయన అర్థము. తెనుఁగున 'కల్లరి' అను రూపము దీనికి సంబంధించినది గలదు.

కాని శ్రీనాథునికన్న ముందు నన్నెచోడ కవిప్రయోగ మీ శబ్ద మునకు గలదు. — (కుమార సంభవము.)

క. పాయక స్వరర్తుక పు
ష్పాయతగంధములు గొంచునప్పుర్ిం బగలున్
రేయును నింటింటికి మృదు
వాయువు ననుచుండు గట్టివాలును బోలెన్. (7.126.)

దీని వ్యుత్పత్తియుం బరిశీలింపఁ గగినది.

కొన్ని 'ఆలు' ప్రత్యయముతో గూడినవాని వ్యుత్పత్తియెఱుఁగ లేకున్నవి.

౭ ఏరాలు-ఏరాండ్రు అను బహువచన రూపముండుటవలన నిదియు నాలు శబ్ద సంబంధియగు పదమే యగుట నిశ్చితము.

సీ. మన్నించియత్తమామల బావమరదుల
నేరాండ్ర కనుకూలవృత్తిం దిరిగి (పె. శకుం. 3.190.)

ఏరాండ్రు - ప్రాసలోకూడ గలదు. ఏరాండ్రను దూరబోకు - మూనినీ శతకము.

ఏరాలి శబ్దమునకుం దొలిప్రయోగము - పోమనాథుని పండితారాధ్య చరిత్రమున గలదు.

మగువలేరాలికి మసలె గర్భంబు (మహిమ ప్రకరణము 287 పొరట)

'ఆలు' శబ్దము స్త్రీ వాచకముగా నుండుటచే, తెలుఁగు కవులు, తత్సమ పదములైన పురుష వాచక పదములకన్నింటికిని చేర్చి, వాడుకొని యున్నారు. వానిలోఁ గొన్నింటిని నేను క్రొత్తగ వెలయించిన శబ్ద రత్నాకరమున ననుబంధములోఁ జేర్చితిని. ఇంకను వందల కొలఁది గలవు.

వాని నన్నింటిని సేకరించిన "ఆలు నిఘంటువు" ప్రత్యేకముగ తయారు కాఁగలదు.

పెద్ద, చిన్న మొదలగు గుణ వాచకములకు 'ఆలు' చేర్చినప్పుడు- పెద్ద + ఆలు = పెద్ద యాలు – పెద్దాలు అని కూడ రూపములు గలుగును.

వీనిలో 'పెద్దాలు' అను దానికి ప్రయోగముగలదు. చూడుఁడు. విజ్ఞానేశ్వరీయము-ఆచార కాండ ౧౧౭-వ పద్యము. చిన్న + ఆలు=చిన్న యాలే యగును కాని చిన్నాలు కాదు. ఏలయనఁగా "చిన్నములు" లోని 'ము' లోపించి, "చిన్నాలు" అని వేఱొక పదమున్నది. రూప మొక్కటియే యైన అర్థము వేఱు.

మఱఁదలు, కోడలు అను శబ్దములలోని 'లు' ప్రత్యయము ఆలు ప్రత్యయములోని లుప్త భాగమని కొందఱందురు. 'ఆలు' శబ్ద బహు వచనము. ఆండ్రు అగునట్లు, మఱఁదలు - మఱఁదండ్రు, కోడలు - కోడండ్రు అను రూపము లందుటచేత నిది సమంజసమే. ఆండురు అను రూపము గూడఁ గన్పట్టుటచేత, 'ఆండు' అను శబ్దమురొక్క పూర్వవిభక్తిక రూపము 'ఆండి' యై, వగలాఁడి మున్నగు పదములేర్పడినవని మనము నిర్ణయింపవచ్చును. ఈ రీతిగా 'ఆలు' ప్రత్యయ చరిత్రమునుండి, భాషా శాస్త్ర సిద్ధాంతముల నెన్నో మనము గ్రహింపవచ్చును.

ఆంధ్ర నాటకజగత్తు

S. RAMAKRISHNA SASTRY. M. A., B. O. L.

భారతదేశమున సంస్కృతభాషా సారస్వతములు క్రీ. శ. 12-వ శతాబ్దమునుండి బాగుగ క్షీణింపసాగి యాధునిక దేశభాషా సారస్వతము లభివృద్ధి పొందుచుండుటచే, సంస్కృతమందలి భారత భాగవత రామాయణాది పురాణకావ్యములేకాక శాస్త్ర గ్రంథములన్నియుఁగూడ క్రమక్రమముగా ను త్తర దక్షిణ హిందూదేశభాషలన్నింటిలో ననువదింపఁబడుచుండెను. కాని నాటకములు మాత్ర మాయా దేశభాషలలో దేనియందుఁగూడ, ననువాదములుగాని స్వతంత్రరచనలుగాని, బయలుదేరకపోవుటయే కాక, యలంకార లక్షణశాస్త్రగ్రంథములు సంస్కృతమునుండి యనువదింపఁబడినపు డందలి నాటకప్రకరణములు మాత్రము వదలివేయఁబడినవి. ఈ విషయ మొక మహావిచిత్రముగాఁ గనఁబడుచున్నది. యథార్థమునకు సంస్కృతవాఙ్మయమున ను త్తమనాటకరచన క్రీ. శ. ఏడెనిమిదిశతాబ్దముల తోడనే ముగిసినది. తర్వాత వచ్చిన సంస్కృత నాటకములన్నియు ప్రాండిత్యమును ప్రకటించునవి మాత్రమేయై, నాటక కళావిహీనమై నీచస్థితికిఁ జెందినవై యున్నవి. క్రీ. శ. 12-వ శతాబ్దినుండి 19-వ శతాబ్దారంభము వఱకు ను త్తరహిందూదేశమున హిందీ మొదలైన భాషలలో 'రాసలీలలు, రామలీలలు'ను, బెంగాలీ మొదలైన భాషలలో 'యాత్రా, ఝూమర్' మొదలైన నవియు, దక్షిణహిందూదేశమున 'యక్షగానములు, కుర వంజులు, వీథినాటకములు'ను నాట్యసంగీతములతోఁగూడిన దేశీయ వీథినాటక ప్రదర్శనములు మాత్రమే యుండెను. కాని నేటికాలమునందు వలె రంగస్థలనాటకములు, సంస్కృతమందలి కాళిదాన భవభూతి హర్షాదులు రచించినటువంటివికాని, షేక్స్పియరు మొదలైన యాంగ్ల కవులు వ్రాసినటువంటివి కాని బయలుదేరలేదు. ఆ యా దేశప్రాంతీయ జనబహుళ్యమాయా దేశభాషలలో బయలువెడలిన యాత్రా

భారతదేశమున దేశభాషలలో నాటకాభావము

యక్షగానాది నృత్యసంగీతమయ దేశినాటకములతో సంతృప్తిపడు చుండిరి. అందలి నృత్యగానములు జనసామాన్యమును విశేషముగా నాకర్షించుటచే రంగస్థలనాటకములపై వారి బుద్ధిపోలేదు. యథార్థము నకు సూక్ష్మముగా నాలోచించినచో చమత్కారసంభాషణము, నుత్తమకవిత్వము, ప్రాత్రోన్మీలనము, రసభావాభినయము మొదలైన వానితోఁగూడిన రంగస్థలనాటకములు, జనబాహుళ్యమును నృత్య నాటకము లానందపెట్టినట్లుగాఁ సంతృప్తి పఱుపఁజేయఁజాలవు. విజ్ఞాన వంతులకు, చిత్తసంస్కార మొక్కువగాగల పండితులకు, నాగరికులకును మాత్రము కాళిదాసాదులు రచించిన రంగస్థలనాటకములు హృదయ రంజకములుగానుండి యానందపెట్టఁగలవు. మఱియు సంస్కృతపండితులు దేశభాషలపై నరభిమానముగలవారగుటచే సంస్కృతనాటకములను ప్రజాబాహుళ్యముగొఱ కనువాదము చేయ నిచ్చగిఁపక మూలమునే చదివి యానందించుచుండిరి. నాటకప్రదర్శనములు ప్రజాబాహుళ్యము కొఱకుద్దేశింపఁ బడినవి. ఉత్తమ సంస్కృతనాటకములు బయలుదేరిన కాలములో సంస్కృతభాష జనబాహుళ్యమున కందుబాటులో నుండెడిది కాబట్టియే యవి యభివృద్ధిలోనుండినవి. సంస్కృతభాషతోపాటు సంస్కృతవిజ్ఞానము క్షీణించిన వెంటనే దేశభాషలందు విజ్ఞానము శీఘ్ర ముగ ప్రజాబాహుళ్యమునఁ జెందలేదు.

ఈ మధ్యకాలమున తురుష్కప్రభుత్వము దేశములో వ్యాపించి శాంతిభద్రతలకే ముప్పుగల్గించినది. ఆంగ్లప్రభుత్వమువలె, తురుష్క రాజులు హిందూదేశప్రజలపై దమసారస్వత విజ్ఞానప్రభావములను ప్రసరింపఁ జేయలేక పోయిరి. ఇంచుచే క్రీ.శ. 12-19 మధ్య శతాబ్దముల కాలమున భారతదేశమందంతటను నృత్యసంగీత నాటకములే యాదరింపఁ బడినవి, కాని దేశకాల పరిస్థితులు రంగస్థలనాటకముల కవకాశము గల్గింపకపోయినవి. మఱియు ప్రాచ్యపాశ్చాత్యదేశములందలి నాటక పరిణామావస్థలను పరిశీలించినపుడు రంగస్థలనాటకములకంటె నృత్యసంగీత నాటకములే ముందుగా ప్రచారాదరములను బడసినట్లు మనము గ్రహింపఁ గలము. సంస్కృతమున కాళిదాసాదుల నాటకములు బయలుదేరక

పూర్వ ముపరూపకములను పేరుతో నృత్యనాటకములు వెలసినవి. పాశ్చాత్యదేశములలో ట్రాజిడీ కామెడీలు బయలుదేరుటకుఁ బూర్వమే ఆపెరాలు, బాలెటులు మొదలైన నృత్యసంగీత ప్రధాననాటకములు వెలసి జనసామాన్యాభిరుచిఁ జూరఁగొనినవి. తర్వాత క్రమముగా ప్రజా బాహుళ్యములో విజ్ఞానము పెరిగినపుడు నృత్యసంగీతములు లోపించిన నాటకములు బయలుదేరినవి. నృత్యసంగీతనాటకములు విజ్ఞానరహిత ప్రజలనుగూడ శీఘ్రముగ నాకర్షించి యానందపెట్టగల శక్తిగలవి.

ఆంధ్రమున సంస్కృతనాటకము లనువదింపఁబడకపోగా క్రీ. శ. 15-వ శతాబ్దమున పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి కాళిదాసుని యభిజ్ఞాన ఆంధ్రభాషలో శాకుంతలనాటకకథను, భారతమందలి శాకుంతలోపా నాటకాభావము ఖ్యాన కథను గలిపి శ్రవ్యకావ్యముగ రచించినాఁడే కాని నాటకరూపమున ననువదింపలేదు. అట్లే నండిమల్లన ఘంటసింగనలను కవిద్వయముగూడ సంస్కృతమున కృష్ణమిశ్రకవికృత ప్రబోధచంద్రోదయ నాటకమును శ్రవ్యకావ్యముగ నాంధ్రీకరించిరి. ఈ స్థితి 15-వ శతాబ్దము నసే కాక తర్వాతగూడ నట్లేయున్నది. క్రీ. శ. 1704-1730 మధ్యకాల మున నున్న వెలగపూడి కృష్ణకవి మాలతీమాధవమను కావ్యమును రచించి నట్లు తన భానుమద్విజయమున 'మహిలోన మాలతీమాధవీయ మనఁగ శృంగారకావ్య మెనంగఁజేసి' యని చెప్పుకొనినాఁడు. దీనిని బట్టి భవభూతికవికృత 'మాలతీమాధవ' మను సంస్కృతనాటకము నితఁడు శ్రవ్యకావ్యముగ నాంధ్రమున పై వారివలె వ్రాసెననుట స్పష్టము. మఱియు విద్యానాథుని ప్రతాపరుద్రీయమున కాంధ్రీకరణములనఁదగు విన్నకోట పెద్దనకృత కావ్యాలంకారచూడామణియందును, భట్టు మూర్తికృత కావ్యాలంకారసంగ్రహమునందునుగూడ నాటకప్రకరణము వదలివేయఁబడినది. క్రీ. శ. 1550 ప్రాంతమున చిత్రకవి పెద్దన మాత్రము దన 'లక్షణసార సంగ్రహము'న, దేశీయనాటకమగు యక్షగానమునకు మొట్టమొదట లక్షణము చెప్పినవాఁడై, తర్వాత బహుళ్ప్రచారముగ సంస్కృతనాటకలక్షణమ్మును దెలిపినాఁడు. 1915 సం. న మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు ధనంజయకృత దశరూపకము నాంధ్రీ

కరింపవఱకు నాంధ్రమున మార్గదర్శకములైన నాటకలక్షణగ్రంథములు లేవనియే చెప్పవచ్చును. పూర్వము తెలుఁగునాటక లక్ష్యగ్రంథములు లేమిచేతనే లక్షణగ్రంథములతో నవసరము లేక పోయినది. సంస్కృత నాటకము లాంధ్రీకరింపఁబడి కొన్ని సంస్కృత నాటకలక్షణానుగుణముగ నాంధ్రనాటకములు వ్రాయఁబడిన తర్వాతనే దశరూప కాంధ్రీకరణమున కవసరము పట్టినది. ఇక్లే విన్నకోట పెద్దన యక్షగానములకైనను లక్షణముల్రాయక పోవుటకు ముఖ్యకారణము తత్పూర్వ మవికూడ లేక పోవుటయే. యక్షగానములు విరివిగా బయలుదేర మొదలిడగనే చిత్ర కవి పెద్దనయు, నప్పకవియు యక్షగానలక్షణమును దమ లక్షణ గ్రంథములలో నిర్వచింప మొదలిడిరి. ఆంధ్రదేశమున కూచిపూడి భాగవతుల యక్షగానప్రదర్శనములలో భరతనాట్యము గూడఁగలిసి యుండుటచే జనసామాన్యము నెక్కువ యాకర్షించి, యానందపెట్టి రంగస్థలనాటకముల వైపు ప్రజలదృష్టిని మరల్పనీయలేదు.

అంగ్ల పరిపాలన, నాటకములరాక, ఉత్తరహిందూస్థానము

క్రీ.శ. 18-వ శతాబ్దమునుండి యాంగ్లభాషాప్రభావమున హిందూదేశమునందు నూత్నచైతన్యము గలిగి క్రమక్రమముగా నన్ని దిక్కులకు వ్యాపించి జనబాహుళ్యమున కుత్తేజము గల్గించినది. భారతదేశమున నాంగ్లేయుల రాజ్యపరిపాలనము స్థిరపడిన తర్వాత మెకాలేదొర రాజనీతి ఫలితముగా నాంగ్లేయ విద్యావిధానమును, నాంగ్లేయ భాషాబోధయు క్రమముగ భారతీయులకుఁగల్గి, వారి సారస్వతమందలి షేక్స్పియరు నాటకములతోఁ బరిచయమును, వాని నభినందించు శక్తియుఁగూడ చేకూరినది. క్రీ.శ. 1740 వ సం. ప్రాంతమున నింగ్లండునుండి యొక యాంగ్లేయ నాటకసమాజ మాస్ట్రేలియాకుఁ బోవుచు హిందూదేశమున బొంబాయిపట్టణములో నాగి యొక నాంగ్లనాటక ప్రదర్శము నిచ్చినది. తర్వాత 1770 సం. ప్రాంతమున గవర్నరుజనరలుకు స్థానమగు కలకత్తా నగరమునను, వర్తకకేంద్రస్థానమైన బొంబాయినగరమునందు నాంగ్లేయులు నాటకసమాజములను నెలకొల్పి ప్రదర్శనముల నొసఁగుచుండిరి. వీని ప్రభావమున వంగమహారాష్ట్రదేశములలో నాటికరంగములకు

నూత్న చైతన్యము గలిగినది. దీనికిఁదోడు బొంబాయినగరమున పార్శీనాటకసమాజముల రంగరచనారామణీయకము మహారాష్ట్ర నాటకసంఘమువారికి దోహదము చేసెను. బంగాళీభాషలో మొట్ట మొదట రచింపఁబడిన రంగస్థలనాటకము షేక్స్పియరుకృత జూలియస్ సీజరు నాటకానువాదము. ఇది 1831-వ సం.లో నాడఁబడినది. తర్వాతఁ గొన్ని సం. ల వఱకు షేక్స్పియరునాటకములే యనువదింపఁబడి యాడ బడుచుండెడివి. వీనితోఁబాటు 'నందకుమార్ రాయ్' యను నతఁడు అభిజ్ఞాన శాకుంతలనాటకమును, 'నీలమణిపాల'ను నాతఁడు 'రత్నావళి' నాటికను ననువదించినారు. తర్వాత 'భూతేంద్ర చంద్రుడు' 'కీర్తి విలాస'మను స్వతంత్రనాటకమును విషాదాంతముగ వ్రాసినాఁడు. తారాచరణ్ శిక్దారుని 'భద్రార్జున'మను నాటకరచనలో సంస్కృతాంగ్ల పద్ధతుల మిశ్రీకరణ మున్నది. హిందీభాషలోఁగూడ నిట్లే జరిగినది. హిందీభాషలో 1867-85 సం. ల మధ్యకాలమువాఁడగు భారతేందుకవి 'దుర్లభబంధు'ను పేరితో మర్చెంటాఫ్ వెన్నీసను నాంగ్లనాటకమునకు స్వతంత్రానువాదమును చేసినాఁడు. మఱియు నితఁడు హర్షకవికృత రత్నావళియు, విశాఖదత్తకృత ముద్రాక్షసము మొదలైన సంస్కృత నాటకములఁగూడ ననువదించెను. పిమ్మట నితఁడే 'నీలదేవి' యను విషాదాంత చారిత్రకనాటకము నాంగ్లనాటకపద్ధతిలో వ్రాసినాఁడు. రంగస్థల ప్రదర్శనయోగ్యమైన నాటకములు హిందీభాషాలో భారతేందుకవితో ప్రారంభమైనవి. 1861 వ సం. లో రాజాలక్ష్మణసింహుఁడు శాకుంతల నాటకము ననువదించినాఁడు. 1873-వ సం. లో బెంగాలులో 'నేషనల్ థియేటర'ను పేరితో నొక నాటకశాల స్థాపింపఁబడినది. తర్వాత 'నోరియంటల్ థియేటర్', 'బెంగాల్ థియేటర'ను మఱి రెండు నాటక శాలలుగూడ వెలసినవి. ఈ కాలములో బొంబాయిలో వ్యాపారదృష్టి గలిగిన నాటకసమాజములు బయలుదేరినవి. వీని యజమానులు పారసీలు. 'ఒరిజినల్ థియేట్రికల్ కంపెనీ', 'విక్టోరియా థియేట్రికల్ కంపెనీ', 'ఆల్ఫ్రెడ్ థియేట్రికల్ కంపెనీ' మొదలైనవి యిట్టివి. ఈ కంపెనీవారి

నాటకములన్నియు వ్యాపారదృష్టితో నాడుటకు వ్రాయఁబడినవే. వీనిలో పాటలెక్కువ గల్గి, కథతో సంబంధములేని హాస్యముండెడిది.

దక్షిణదేశమున రంగస్థలనాటక ప్రారంభము

1875-వ సం. ప్రాంతమున చెన్నపట్నములో Madras Dramatic Society యను నాటకసమాజము స్థాపింపఁబడి యందాంగ్లేయు లాంగ్ల నాటకములను ప్రదర్శించుచుండుటచే, నాంగ్లభాషా పరిచయ ప్రభావముగల భారతీయవిద్యార్థులు, నుద్యోగులు నా నాటకప్రదర్శనములను దిలకించుచుండి, తాము గూడ నట్టి నాటకము లాడవలయునని యుత్సాహపడుచుండిరి. 1880 సం.లో పూనానుండి 'సాంగ్లీ హిందూనాటకసమాజ' మను మహారాష్ట్ర నాటకసమాజ మొకటి మద్రాసునకు వచ్చి, వింతయైన నాటకరంగ పరికరములతోఁ, బైకి చుట్టుకొనిపోవు రంగురంగుల తెరలతోఁగొన్ని నాటకములను ప్రదర్శించి చెన్నపురిపౌరుల కాశ్చర్యము గల్గించినది. ఆ తర్వాతనే మద్రాసువాసియైన గోవిందరావను మహారాష్ట్రుఁ డొక నాటకశాలను నెలకొల్పి యందు తమిళనాటకములనాడించెను. 1882సం.లో మఱియొక విశేషము జరిగినది. 'ఓరియంటల్ డ్రామటిక్ క్లబ్' అను నాటకసమాజ మొకటి బయలువెడలి, దానిలో నింగ్లీషు హార్మోనియ ముపై హిందూస్థానీ (గజల్) మట్లు, నాంగ్లహాస్యగీర్తనలు పాడఁబడు చుండెను. వీరు మృదంగమునకు బదులుగా తపలానుగూడ ప్రవేశ పెట్టిరి. ఈ కాలముననే తమిళభాషలోఁగూడఁ గొన్ని నాటకము లాంగ్ల సంస్కృతభాషలనుండి యనువదింపఁబడి యాడఁబడినవి. S. V. కళ్లప్పిరావ్ పిళ్లైగారు షేక్స్పియరు కృత Merchant of venice నాటకమును తమిళములో ననువదించి తర్వాతవారికి మార్గదర్శకులైరి. పిమ్మట Cymbaline నాటకము గూడ తమిళములో ననువదింపఁబడినది. ఇట్లే సంస్కృతనాటకమగు మృచ్ఛకటికమును కదిరేశ శెట్టిగారను పండితుఁడు 'మణ్ణియల్ సిరు తేర్' అను పేరితో తమిళమున ననువదించెను. ఆంగ్లనాటకముల ననునరించి పి. సుందరంపిళ్లై M.A. గారు 'మనోన్మణీయ' మను పేరితో పద్యరూపమున నాటకమును వ్రాసిరి. మఱియు స్వామినాథపిళ్లైగారి రామనాటకమును, నాగేశఅయ్యరుగారి అభిమన్య

నాటకము మొదలుగాగల యనేకనాటకములు వెలసినవి. కన్నడభాషలో 1700 వ సం. ప్రాంతమున సింగరార్యుఁడనుకవి చిక్కదేవరాజను మైసూరు ప్రభువు నాస్థానములో హళ (ప్రాత) కన్నడములో రత్నావళిని భాషాంతరీకరించి 'మిత్రవిందగోవింద' యను నామమొనఁగి మూలపాత్రల నామములను మార్చెను. 19-వ శతాబ్దమున శాకుంతలమును 'బసవప్ప శాస్త్రి' కన్నడీకరించెను. ఆ శతాబ్దమధ్యమున Merchant of venice ను వాసుదేవాచార్యులు కన్నడీకరించి యాడించెను. 20-వ శతాబ్దమునసే స్వతంత్రనాటకము లీ భాషలో వెలసినవి. బళ్లారిలో ధర్మవరం కృష్ణమాచార్యులుగారు వామనచరిత్ర, ఉషాపరిణయనాటకములనుకన్నడభాషలో స్వతంత్రనాటకములుగా రచించిరి. మలయాళభాషలో మాత్రమాంగ్ల నాటకముల భాషాంతరీకరణము ప్రారంభములోనే జరగలేదు. 1883 సం.లో శేరలవర్మ నలియకోయర్ తంబురన్ యను నతడు శాకుంతలనాటకము భాషాంతరీకరింపగా టి. నారాయణపిళ్లై యను నటుఁడాడించెను. 1888 లో సి. చట్టుకుట్టిమన్న డియూర్ 'జానకీపరిణయము' ననువదించెను. అతఁడే 1892 వ సం.లోను త్తరరామచరిత్రమునుగూడ ననువదించినాఁడు. 1889 లో మొట్టమొదటి సాంఘిక స్వతంత్రనాటకమగు 'కళ్యాణీ నాటకమును', 'కొత్తుంగలూర్ కొచ్చిన్ని తంబురన్' అను నతఁడు రచించెను.

అంధ్రదేశము – నాటక ప్రారంభము, థార్వాడ కంపెని

1880 వ సం. లో సీతారాం జోషీ యాధ్వర్యమున 'థార్వాడ కంపెనీ' యను మహారాష్ట్ర నాటకసమాజమొకటి బయలుదేరి తెలుఁగు దేశమందలి ముఖ్యపట్టణములగు రాజమహేంద్రవరము, గుంటూరు, బందరు, విశాఖపట్నము మొదలైన ప్రదేశములందు హిందీనాటకములను ప్రదర్శించినది. వీరు వీథులలో భాగవతులవలె నాటకములాడక, పెద్దపాక వేసి యా పాకలో నాటకరంగము నేర్పరిచి, దానిలో వివిధమైన రంగులుగల తెరలనుగూర్చి చక్కగ నలంకరించి యాకర్షణీయముగ రంగస్థలమును నిర్మించి యందు నాటకములను ప్రదర్శించిరి. వీరు నాటకపాత్రలకు వీథి నాటకములలోవలె మోటుగ కిరీటములు, భుజకీర్తులు మొదలగు నలంకారములు వాడక, వారివారి స్థితుల ననుసరించి సహజముగ ప్రజలు ధరించు

దుస్తులనే వాడిరి. వీరి వాచకము , వచనశైలిలో నుండి సామాన్యముగ నొకరితో నొకరు మాట్లాడినట్లే యుండి శృంగార రౌద్రకరుణాది రసము లను మిగుల నిపుణముగను, సహజముగను ప్రదర్శించుచుండిరి. ధార్వాడ వారి నాటకప్రదర్శనములు ప్రౌఢమైన యభినయము, సుచితమైన యూహార్యము, మనోహరమైన పాటలు, రుచికరమైన వాచకము మొద లైన వానితో నసేకవిధముల నాకర్షణీయముగ నుండెను. వీరియందు చక్కని శిక్షణ, మంచి కట్టుబాటులు నున్నవి. ఇందలి నటులందఱు చక్కని విగ్రహముగల్గి పాత్రలకుఁదగిన వయోరూపములతో నుండిరి. ధార్వాడ నాటకసమాజమున నటులందఱు పురుషులే, స్త్రీ పాత్రలను గూడ పురుషులే ధరించుచుండిరి. అందఱు చక్కని శ్రావ్యమైన కంఠమును గూడ గల్గియుండిరి. వీరి నాటకపు తెరలు పైకిచుట్టుకొనిపోవుట యానాఁటి ప్రేక్షకుల కత్యాశ్చర్యకరముగా నుండెడిది. వీరి కొత్తరకము వేషములు, సీనరీలు, చెమికీదుస్తులు మొదలైనవి తెలుఁగువారికి ముచ్చట గొల్పి నవి. నాటకమునకు వీరు టిక్కెట్లనుపెట్టి విశేషధనము నాంధ్రదేశమునుండి యార్జింపఁగల్గిరి. 1885-వ సం. న ధార్వాడ కంపెనీ మఱియొకమారు తెలుఁగుదేశమునకు వచ్చి పార్సీ నాటకప్రదర్శనము లిచ్చినది. వీరి ప్రదర్శనములలో 'సీనరీ' బ్రహ్మాండముగా నున్నది.

మొదటిదశ (1880 - 1890)

ధార్వాడకంపెనీవారు తెలుఁగుదేశమున నాటకప్రదర్శనము లిచ్చి పోయినవెంటనే యాంధ్రులలో నొక నూత్నచైతన్యముగల్గి, వారి వలెనే తామునూడ తెలుఁగులో రంగస్థలనాటకము లాడవలెనని యుత్సాహపడిరి. ధార్వాడవారు దమయూరినుండి వెడలిపోయిన వెంటనే కొన్నిపట్టణములలో వారిపాశలలోనే కొందఱు తెలుఁగునాటకములను, మరికొన్ని చోట్ల హిందీనాటకములను నాడ మొదలుపెట్టకోరిరి. కాని నాటకములు సిద్ధముగా లేవి ? బందరులో కోరాడ రామచంద్రశాస్త్రి గారు వేణీసంహారము, శాకుంతలము, ముద్రారాక్షసము, నుత్తరరామ చరితము నాంధ్రీకరించినట్లు చెప్పుదురు. కాని వానిలో నొక్కటియు నిప్పుడు దొరకవు. ఒక్కటియు నచ్చుకాలేదు. వీరు వేణీసంహారనాటకము

నొక్కదానినిమాత్రము నాంధ్రీకరించినట్లుగా వావిలాల వాసుదేవ శాస్త్రిగారు 9-11-1888నాఁటివారి యుత్తరరామచరితాంధ్రీకరణపీఠికలో వ్రాసిరి. కాని, యది ధార్వాడకంపెనీవారు బందరుకు వచ్చివెళ్లిన తర్వాత రచింపఁబడినదో యంతకుఁ బూర్వమే వ్రాయఁబడినదో నిశ్చయముగా చెప్పుట కష్టము. వీరి యాంధ్రీకృతనాటకముల నచ్చువేయించుటకై వెలగపూడి సాంబశివరావుగారను వారిశిష్యుఁడు మద్రాసుకు గొనిపోయిన కొలఁదికాలములోనే సాంబశివరావుగారక్కడ మరణించుటచే నవి నష్టమై పోయినవఁట. పాపము! రెండవ ప్రతిని వ్రాయించి పంపక మూలమునే పంపిరి కాఁబోలు. అన్ని నాటకముల నొకేసారిగా వార్చిచిరి గాఁబోలు. రామచంద్రశాస్త్రిగారి 'మంజరీ మధుకరీయము' 1908 సం. లో బందరు C. M. S Dove press లో ముద్రితమైనది. దీని విషయమై వావిలాల వాసుదేవశాస్త్రి గారొక్కఁడను ముచ్చటించలేదు. రామచంద్రశాస్త్రి గారు 1900 సం. లో మరణించిరి. కాన నీ నాటకము, ధార్వాడవారు బందరుకు వచ్చిపోయిన పిమ్మటనా, పూర్వమా వ్రాయఁబడినది? ఎప్పుడైనది నిర్ణయింపలేము. వారి మనుమలైన రామకృష్ణయ్యగారు 1890 లో జన్మించినారు. కాన వారికావిషయము ప్రత్యక్షముగా తెలిసియుండదు. రామచంద్రశాస్త్రిగారి పుత్రులగు నాగేశ్వరశాస్త్రిగారు తండ్రిస్థానములో బందరు నోబిల్ కళాశాలలో నాంధ్రాధ్యాపకులుగా నుండియు, 1908 సం. లో ముద్రితమైన 'మంజరీ మధుకరీయ' నాటకమునకు పీఠికరూపమున యే విషయమును స్పష్టపఱచినట్లు లేదు. బందరులో నీ కాలమున ఈవెని లక్ష్మణస్వామిగారు, కాశీనాథుని నాగేశ్వరరావుగారు మొదలగు నటులుండి నాటకములాడుచుండఁగా రామచంద్రకవిగారి యాంధ్రీకరణ నాటకములేల ప్రదర్శింపఁబడలేదో! ఈ కాలమున నాదెళ్ల పురుషోత్తమ కవిగారి హిందీ యాంధ్రనాటకములే యేల చూడఁబడుచుండెడివో? విచిత్రముగానున్నది. విశాఖపట్నములో పరవస్తు రంగాచార్యులుగారు కూడా కాళిదాసకృత శాకుంతలనాటకము నాంధ్రీకరించిరని తెలియుచున్నది. కాని, యదికూడ ముద్రణముగాక పూర్వమే మల్లాది విశ్వనాథ

కవిరాజుగారు ప్రదర్శించుటకుగాను లిఖితప్రతిని తీసికొనిపోయి పారవేసిరట. దీని కథ యిది. దీనికిఁగూడ ప్రతినీయక వారు మూలమునే యిచ్చి వేసిరి కాఁబోలు. ఇటీవలి గ్రంథములగతియే యిట్లుండ, ప్రాచీనగ్రంథముల గతి యేమి? ఇఁక కుతుకుమల్లి నరసింహకవిగారు వ్రాసిన 'కృష్ణజలక్రీడా మహోత్సవము' ను, మాడభూషి వెంకటాచార్యులుగాను రచించిన 'వామన నాటకము' ను యక్షగానములో, రంగస్థలనాటకములో నిశ్చయముగాఁ దెలియరాదు. పోతే కొక్కొండ వెంకటరత్నంగారి యాంధ్రీకృత నరకాసురవిజయవ్యాయోగ నాటకము ప్రదర్శనయోగ్యము కాక పోయినది కాఁబోలు.

రాజమహేంద్రవరము – కం. వీరేశలింగము

ధార్వాడకంపెనీవారు రాజమహేంద్రవరములో నాటకములాడి వెళ్లిన వెంటనే, వారువేసిన పాకను తీసివేయక దానిలోనే నాటకము లాడుటకు కందుకూరి వీరేశలింగముగారు హర్షని సంస్కృతనాటకమగు 'రత్నావళి' ని గద్యపద్యాత్మకముగను, షేక్స్పియరు నాంగ్లనాటకమగు Comedy of Errors ను, Merchant of venice ను గద్యాత్మకముగ నాంధ్రీకరించి, తన విద్యార్థులగు సోమంచి భీమశంకరము, అడవికొల్లు కనక రాజు మొదలైన వారితో నొక విద్యార్థి నాటకసమాజమును స్థాపించి 1880 వ సం.లో నాడించిరి. తర్వాత 1883 వ సం. లో వీరేశలింగముగారు శాకుంతలనాటకమును నాంధ్రీకరించిరి. 1885-వ సం. లో మాళవికాగ్నిమిత్రమును, Sheriden కృత Duenna ను 'రాగమంజరి' గా నాంధ్రీకరించి, 1886 లో హరిశ్చంద్రనాటకమును స్వతంత్రముగ రచించిరి. ప్రహ్లాదను, దక్షిణగోగ్రహణకథను నేదో యొక నాటకసమాజమునకునాటకీకరించి యొసఁగిరి. తర్వాత కృష్ణమిశ్రకృత ప్రబోధచంద్రోదయమును Sheriden యొక్క 'రైవల్సు' నాటకముల నాంధ్రీకరించిరి. వీరేశలింగముగారి హరిశ్చంద్రనాటకము ప్రజారంజకముగ నుండెను. కాని బలిజేపల్లి లక్ష్మీకాంతముగారి హరిశ్చంద్రనాటకము రాఁగనే దాని ప్రభావము క్రమముగా క్షీణించెను. ఈ కాలమునసే వావిళ్ల వాని దేవశాస్త్రిగారు జూలియస్ సీజరను షేక్స్పియరు నాటకమును గీతపద్యమయముగా

నాంధ్రీకరించిరి. పిమ్మట నందకరాజ్యమను స్వతంత్రనాటకమును 1880 లో రచించి, 1883 లో నుత్తరరామచరిత్రమును తర్వాత మచ్ఛకటికము నాంధ్రీకరించిరి. వీరేశలింగంగారితోఁబాటు వడ్డాది సుబ్బారాయుఁడు గారు 1883 లో వేణీసంహారమును, తర్వాత శాకుంతల, విక్రమోర్వశీయ, ప్రబోధచంద్రోదయ, మల్లికామారుత, చండకౌశికనాటకముల క్రమముగ నాంధ్రీకరించిరి. కొన్ని నాటకములలో వీరు వేషమును గూడ వేసెడివారఁట.

గుంటూరు

గుంటూరులో ధార్వాడకంపెనీవారు నాటకములాడి వెళ్లిన తర్వాత 1881-వ సం.లో మిమను హైస్కూలులో తెలుఁగు పండితులుగా నుండిన కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కొందఱు విద్యార్థులను జేరదీసి హిందూనాటకసమాజమను పేరితోఁ దాను వ్రాసిన వచననాటకముల నాడించెను. వీరు మొత్తము ముప్పదియొక్క నాటకములను 1880-1884 మధ్యలో నా నాటకసమాజమునకు వ్రాసి యిచ్చిరఁట. అవికేవలము వారికొఱకై వ్రాయఁబడుటచే నవి ప్రచురింపఁబడలేదు. కొంతకాలము తర్వాత శాస్త్రిగారి దత్తపుత్రులగు గోపాలకృష్ణయ్యగారు రెండు బొండుపుస్తకములలో ప్రతులను వ్రాయించగ, వారి బంధువులైన చల్లా జగన్నాథముగా రాంధ్రపత్రిక కార్యాలయమున ప్రచురించుటకై వానినిగొనిపోయి యట యకస్మాత్తుగా మరణించుటచే నా నాటకములన్నియు నేమైనవోకూడ తెలియరాక నష్టమైపోయినవి. ఆ నాటకములలోఁ గొన్నింటి పేర్లు మాత్రము దెలియుచున్నవి. 1. గయోపాఖ్యానము. 2. హరిశ్చంద్రోపాఖ్యానము. 3. ప్రహ్లాద. 4. ద్రౌపదీవస్త్రాపహరణము. 5. శ్రీరామ జననము. 6. సీతాకల్యాణము. 7. సీతాపహరణము. 8. సీతాన్వేషణము. 9. సుగ్రీవ పట్టాభిషేకము. 10. కీచకవధ. 11. సుభద్రాపరిణయము 12. శశిరేఖాపరిణయము. 13. శుకరంభాసంవాదము. 14. వజ్రదంష్ట్రోపాఖ్యానము. 15. శ్రీయాళచరిత్ర. 16. యుగంధరవిజయము. 17. శివాజీనాటకము. వీనిలో ద్రౌపదీవస్త్రాపహరణము గద్యపద్యరూపముగా తిరిగి 1896సం.లో దీనపోషకసభవారి కొఱకు వారిచే వ్రాయఁబడి ప్రచురింపఁబడినది. పై

నాటకనామములను బట్టి తర్వాత వ్రాయఁబడిన యాంధ్రనాటకములలో ననేకముల కివి మార్గదర్శకములై యుండునని యూహింపవచ్చును. వీరి గయోపాఖ్యానమును జూచియే చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు తన గయోపాఖ్యాననాటకమును వ్రాసిరఁట. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు గుంటూరులో స్థాపించిన హిందూనాటకసమాజములో విద్యార్థిదశలో నున్న కొండా వెంకటప్పయ్యగారు నాయికవేషమును, కలపటపు నరసింహముగారు నాయకవేషమును, నితరపురుషవేషములు మంగళంపల్లి శాస్త్రి, మల్లాది సోమయాజులు, ఇవటూరి వియ్యన్న మొదలైన వారును, నితర స్త్రీ వేషములు చెన్నూరి సూర్యప్రకాశరావు, భువనగిరి సూర్యనారాయణయు ధరించెడివారు. వీరినాటకముల నతిరననంతముగను జయప్రథముగను గుంటూరునందే కాక రాజమహేంద్రవరము మొదలగు నితర పట్టణములలోఁగూడ ప్రదర్శించెడివారని చిలకమర్తి లక్ష్మీనరసింహం, వెంకటప్పయ్యగార్ల స్వీయచరిత్రలనుబట్టి స్పష్టముగాఁ దెలియుచున్నది. వీరి హిందూనాటకసమాజమే తర్వాత ఫస్టు కంపెనీగా గుంటూరులో పేరుగాంచినది. వీరు నాటకములను కేవలము వినోదముకొఱకే యాడించిరి కాని ద్రవ్యార్జన కొఱకెంతమాత్రమును కాదు.

బందరు

ధార్వాడ కంపెనీ వారు బందరులోఁగూడ నాటకయాత్రచేసి వెళ్లిన కొలఁది కాలములోనే దేవరసు వెంకటశివరావు, బాలకృష్ణయ్యగార్ల యాజమాన్యము క్రింద నేషనల్ థియేటరు, లేక, జూబినల్ హిందూ థియేటరను పేరితో నొక నాటకసమాజము స్థాపింపఁబడినది. ఇది క్రమముగా బుట్టయ్యపేటకంపెనీయను పేరితో సామాన్యముగా వ్యవహరింపఁబడుచుండెను. దీనికి దేశికులుగా నాదెళ్ల పురుషోత్తమకవిగారును మల్లావి యచ్యుతరామశాస్త్రిగారునుండి నాటకములను గద్య కీర్తన సంస్కృత శ్లోకమయముగా వ్రాసియిచ్చుచుండిరి. నాదెళ్ల పురుషోత్తమకవిగారు హిందీభాషలో ననేక నాటకములను వ్రాసియిచ్చుటే కాక, తెలుఁగున 1. హరిశ్చంద్ర 2. పారిజాతాపహరణము 3. అహల్యా సంక్రందనము 4. సారఁగధర మొదలైన నాటకములను వ్రాసిరి. ఈ నాటకసమాజమున నిసుషమానాభినయ

దక్షుఁడైన ఈవని లక్ష్మణస్వామిగారను నటుఁడుండి హిందీ నాటకములను మహాప్రతిభతో నభినయించెడి వాఁడు. వీరితోఁబాటు మొగలిగిద్దల రామానుజరావు, జోస్యుల వెంకటశేషయ్య, పెంపటి వెంకటేశ్వరులు, వంగల ఆంజనేయులను గొప్పగొప్ప నటులుండి ప్రజారంజకముగా నాటకము లాడెడివారు. వీరు ముఖ్యముగా 1. పీష్వానారాయణరావు వధ, 2. శివాజి, 3. రాణాప్రతాప్, 4. ప్రతాపరుద్రీయము, 5. రామరాజను పేరుగల విజయ నగర రాజ్యపతనము మొదలైన నాటకముల నాడెడివారు. ఆంధ్రనాటక రంగ చరిత్రలోని ప్రథమదశలో ననఁగా 1880-1890 మధ్యకాలమున, నాటకరచనకు రాజమహేంద్రవరము ప్రథమస్థానము వహింపఁగ, నాటకాభినయమునకు బందరున కట్టి కీర్తి గల్గినది ఈమెన లక్ష్మణస్వామిగారి వలన. లక్ష్మణస్వామిగారి యనన్యసామాన్యాభినయ ప్రతిభనుగూర్చి ప్రత్యేకముగా వివరింపఁదగినది. కాన నిప్పుడదె వదలితిని. వీరు ప్రతినాటకమునందు ప్రధానపురుషపాత్రను వహించెడివారు. సంగీతము వీరికి రాకపోవుటచే వచనముననే వీరి గంభీరాభినయ మొప్పెడిది. నేషనల్ థియేటరే కాక బందరులో త్వరలోనే 'హిందూ థియేటర'ను వేరితో రామానాయుడుపేటలో దేవరసు సుబ్బారావు, తురగా పురుషోత్తముగారు మొదలైనవారి యాజమాన్యముతో మఱియొకటి స్థాపింపఁబడినది. వీరు కేవలము తెలుఁగు నాటకములనే యాడెడివారు. వీరికి దేశికులుగా భేత పూడి ప్రకాశము, చల్లా రామనాథశాస్త్రి, రంగాచార్యులుగార్లుండెడి వారు. ఈసమాజముననే కాశీనాథుని నాగేశ్వరరావుగారు స్త్రీపాత్ర నభినయించెడివారఁట. వీరితోఁబాటు గండికోట నరసింగరావుగారుగూడ స్త్రీపాత్రను, ఇవటూరి నాగభూషణముగారు పురుషపాత్ర నభినయించెడి వారు. నరసింగరావుగారు శ్రావ్యముగ పద్యములను పాడగల సంగీతజ్ఞాన ముతోఁబాటు సాహిత్యప్రవేశముగూడ గలవారు. ఇవికాక ఛత్రపూర్ జగన్మోహన్ థియేటరను వేరితో గొడుగుపేటలో వడ్లపూడి నాగభూషణము, వేమవరపు రాస్తాదాను, భట్రాజు వెంకట్రాయుఁడుగార్ల యాజమాన్యమున బయలుదేరినది. దీనిలో మాగంటి సుబ్బారావు హరిశ్చం

ద్రుఁడు మొదలైన నాయకపాత్రలను చాలగొప్పగా నభినయించెడివాఁడు. వీరితో కారుపర్తి నాగలింగము, లింగమూర్తి మొదలైన సమర్థులైన నటులుగూడ నుండి యీ నాటకసమాజమునకు పేరు ప్రతిష్టలను దెచ్చిరి.

ధార్వాడకంపెనీవారు విశాఖపటణములో నాటకముఁజూడి పోయిన తర్వాత రాజా అంకితం జగ్గారావు, మొసలకంటి సూర్యనారాయణ రావుగార్లు 1883-85 మధ్య విశాఖపట్నములో జగన్మిత్ర సమాజమును నెలకొల్పి కాళిదాసు నాటకములను, షేక్స్పియరు నాటకముల నాడుచుండి, తర్వాత 1889-90 నుండి పాదుకాపట్టాభిషేకము మొదలైన యాంధ్రనాటకముల నాడిరి. ఈ సమాజమునకు శెట్టి లక్ష్మీనరసింహము, మూరేపల్లి రామచంద్రశాస్త్రి, ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగార్లు కవులుగా దేశికులుగా నుండిరి. శెట్టిమాస్టరను నాయన యీ సమాజమున బహునైపుణ్యముతో నభినయించెడివాఁడు. ఈయన రాముఁడు మొదలైన నాయకపాత్రలను, బి. నారాయణస్వామినాయుడనే యతఁడు స్త్రీపాత్రను, మూరేపల్లి రామచంద్రశాస్త్రి. యర్జునుఁడు మొదలైన పాత్రలను ధరించెడివారు.

విశాఖపట్నము

1874 వ సం. లోనే విజయరామ గజపతిగారు విజయనగరములో 'జగన్మోహవిలాస సభ' యను పేరితో నొక నాటకసమాజమును స్థాపించి సంస్కృతనాటకములను మాత్రమే యాడించుచుండిరి. 1879 సం.లో విజయరామ గజపతిగారు మరణించుటచే, వారి కుమారు లానందగజపతిగా రా సమాజమును స్వీయపరివేక్షణక్రిందకుఁ దీసికొని నాటకప్రదర్శనములను యథాప్రకారముగా సాగించుచుండిరి. ఈకంపెనీవారు శాకుంతలము, విక్రమోర్వశీయము మొదలైన నాటకము లాడెడివారు. ఇందులో గంటి బుచ్చిశాస్త్రిగారు దుష్యంత పురూరవపాత్రలను, చొప్పల్లి నరసింహంగారు శకుంతల భూమికను, కష్ట్రా వేరయ్యశాస్త్రిగారు కణ్వవిదూషక పాత్రలను ధరించి మహాసమర్థతతో నాడెడివారట. తర్వాత తెలుఁగు నాటకములాడుటకు

విజయనగరము

'విజయరాయ డ్రామెటికి ఎకాడమి' యనునది తాతా యుమా మాహేశ్వరంగారి యాధ్వర్యమున నెలకొల్పఁబడెను. ఇందు రామా యణం సర్వేశ్వరశాస్త్రి మొదలైనవారు నటించెడివారు.

1. ధార్వాడ కంపెనీవారు నాటకములాడి వెళ్లిన యూళ్లలో నాటకసమాజములు వెలసినవి. 2. హిందీ, బఁగాళీభాషలలోవలె మొదట నాటక ప్రథమ నాంగ్లనాటకములును తర్వాత సంస్కృతనాటకములు దశాలక్షణములు నాంధ్రీకరింపఁబడినవి. 3. ఈ కాలములో స్వతంత్ర నాటక ములు గద్యలోను కీర్తనలతోను, సంస్కృతశ్లోకములతోడ వెలసినవి. పద్యము లక్కడనున్నను విశేషము సంగీతముగాని హొయ్నిమ్రోఁతగాని లేక శ్రావ్యముగఁ జదువఁబడెడివి. 4. నటులు విద్యావంతులై ధనాపేక్ష లేక నాటకములను ప్రదర్శించెడివారు. 5. వలసినచో నాటకకర్తలుగూడ ప్రదర్శనమునఁ బాల్గొనెడివారు. 6. బందరులో మాత్రము హిందీనాటక ములుగూడ ప్రదర్శింపఁబడెడివి. 7. విజయనగరములో మాత్రము కేవ లము సంస్కృతనాటకములే ఆనందగజపతిగారి యాధ్వర్యము నాడఁబడె డివి. ఈ కాలములో బయలుదేరి నిలిచియున్న కోరాడ రామచంద్ర శాస్త్రిగారి మంజరీమధుకరీయ మను నాటకమును, వాసుదేవశాస్త్రిగారి నందకరాజ్యము, జూలియస్ సీజరునాటకములును రచనలో చాలా చాందసముగా నున్నవి. భాషగూడ సరళముగగాని ధారాళముగ గాని లేకున్నవి. అందుచేతనే యీ నాటకములు నెవ్వరు ప్రదర్శింపకపోవు టలో నాశ్చర్యములేదు. ఈ నాటకరచనకంకె కొండుభోట్ల సుబ్రహ్మణ్య శాస్త్రిగారి రచన కొంత మేలు. వీరందరి నాటకములకంకె వీరేశలింగము గారి స్వతంత్ర నాటకములే చాలశ్రేష్ఠములుగా నున్నవి. వీరి యాంగ్లాను వాదములుగూడ పై జూలియస్ సీజరు అనువాదముకంకె మేలుగా నున్నవి. ఇఁక వీరేశలింగముగారి సంస్కృతనాటకాంధ్రీకరణము విషయమై వేరుగ చెప్పనక్కరలేదు. వారి శాకుంతలము నేటికిని త్తమ ముగా పరిగణింపఁబడుచున్నది. ఇందుచేత నీ దశలో నాటకరచనకు రాజమహేంద్రవర మగ్రస్థానము చెందినదని మెనుక లెల్పఁబడినది.

రెండవ దశ (1890 - 1910)

ఇతరాంధ్రప్రదేశములలో ధార్వాడకంపెనీవారు నాటకములు ప్రదర్శించినట్లుగ 1884 వ సం. లో జంఖండికంపెనీయను పార్శి నాటకసమాజము పూనానుండి వచ్చి బళ్లారిలో నాటకములను ప్రదర్శించినది. ఇందుచే బళ్లారిలోఁగూడ నూత్నచైతన్యముగల్గి తాముగూడ నట్టినాటకము లాడవలెనను నుత్సాహము రేకెత్తినది. తత్ఫలితముగ బళ్లారిలో న్యాయవాదివృత్తిలోనున్న ధర్మవరం రామకృష్ణమాచార్యులగారు సంగీతశాస్త్రపండితులుగూడ నగుటచే పార్శిమట్లు, పద్యములతోసహా నాటకములు వ్రాయ మొదలిడి కృష్ణమాచార్యులు 1887 సం. లో చిత్రనళీయనాటకమును మొట్టమొదట వ్రాసి స్వీయ మిత్రులతోడను బంధువర్గముతోడఁగూడి యభినయించిరి. ఇది యాంధ్రనాటకరంగచరిత్రలో రెండవ దశ. వీరు చక్కని నటులుగూడ నగుటచే వీరు రచించిన నాటకములన్నియు ప్రదర్శనయోగ్యములగునట్లు గూర్పఁబడినవి. సరసవినోదినిసభ యను నాటకసమాజమును వీరు స్థాపించి తమ నాటకముల నందాడిరి. వీరు రచించిన యితర నాటకములు 1. సారంగధర, 2. చంద్రహాస, 3. పాదుకాపట్టాభిషేకము, 4. ప్రహ్లాద, 5. సావిత్రి, 6. ప్రమీలార్జునీయము, 7. పాంచాలీస్వయంవరము, 8. వరూధిని, 9. చిరకారి, 10. మోహినీరుక్మాంగద, 11. బృహన్నల 12. రోషనార, 13. ముక్తావళి: ఇవి వీరి ముద్రితనాటకములు. ఇఁక వీరి యముద్రితనాటకము లీక్రిందివి. 1. ఉషాపరిణయము, 2. యుధిష్ఠిరయాదవరాజ్యము, 3. సీతాస్వయంవరము, 4. భీమయాత్ర, 5. మదనవిలాసము, 6. ఉన్మాదకామ ప్రేక్షణీకము, 7. ఉషాకళ్యాణము, 8. రాజ్యాభిషేకము, 9. సుగ్రీవపట్టాభిషేకము, 10. విభీషణపట్టాభిషేకము, 11. గిరిజాకల్యాణము, 12. హరిశ్చంద్ర, 13. అజామిళము (కేవలవచనము). ఇవి కాక కన్నడభాషలో వామనచరిత్రయు, ఉషాపరిణము, నింగ్లీషుభాషలో హరిశ్చంద్రనాటకమును గూడ వారు రచించిరి.

బళ్లారి

ధర్మవరం

నాటకమున వీరు ముందు వచనభాగమంతయు రచించి తరువాత పద్యములను వలయుచోట వ్రాసి కలుపు నలవాటుగల వారగుటచే పద్యములలోని భావములు గద్యములలోఁ బునరుక్తిగానుండుట సంభవించినది. వీరు నాటకములను వ్రాయుటలో సంస్కృతాంగ్ల పద్ధతులను రెండును వినియోగించుకొని, స్వేచ్ఛగా నమకూర్చిరి. ఇందుచే భారతీయ నాటక సంప్రదాయవిరుద్ధముగాను, నాంగ్లనాటక సంప్రదాయాను సారముగను విషాదాంతనాటకములగు సారంగధర మొదలైన వానిని రచించిరి. ఇంతియేకాక, నాటకాంకములను రంగములుగా విభజించుట, ప్రొలోగు, నెపిలోగులను పూర్వోత్తరరంగములను వేరితోఁగూర్చుట మొదలైనవి మఱికొన్నిగలవు. కాని యీ యాంగ్ల నాటక లక్షణములు గూడ యథాతథముగ లేక కొంత స్వాతంత్ర్యముతోఁగూడినవి. వీరు తమ నాటకములలో వాడిన పార్శ్వమట్లు మాత్రము పార్శ్వనాటక సంప్రదాయప్రభావమువలననే యని చెప్పవచ్చును. వీనిని ప్రజారంజకముగా వ్రాసినట్లుగా చిత్రనళీయనాటక పీఠికలో వీరు చెప్పుకొనినారు. కాని వానిని వీరనుబంధములో వేరుగా మాత్రమే చేర్చిరి. వీరి నాటకములలో చిత్రనళీయమును, సారంగధయును బహుప్రజామోదమును బొంది యనేక నాటకసమాజముల వారిచే ప్రదర్శింపఁబడినవి. సరసవినోదిసీనభ తరపున వీరు దమ నాటకములను మద్రాసు మొదలైన చోట్లకుఁగూడ పోయి ప్రదర్శించిరి. ఆచార్యులవారికి 'నాటకపితామహ' యను బిరుదమును గద్వాలరాజాగారొసంగి సన్మానించిరి. వీరి నాటకములలో పౌరాణికములే యధికములుగా నున్నవి. ఆచార్యులవారు బాహుక, దశరథ, రాజనరేంద్రాది వేషములను నిరుపమానముగ నభినయించెడివారు నాటకరంగమున.

బళ్లారిలో వీరికి పోటిగా కోలాచలము శ్రీనివాసరావుగారు సుమనోరమనభ యను నాటకసమాజమును స్థాపించి యనేక నాటకములను రచించి ప్రదర్శింపఁ జేయుచుండిరి. వీరి యీ సమాజము లోనే ధర్మవరము రామకృష్ణమాచార్యులవారి మేనల్లుఁడును, సుప్రసిద్ధనటుఁడునైన తాడిపత్రి రామువాచార్యులుగారు నాట్య

సాధననుగాంచి ప్రఖ్యాతి వహించిరి. శ్రీనివాసరావుగారుకూడ నాచార్యులవారివలెఁ దమ నాటకములలో పాటలను ప్రవేశ పెట్టుటయే కాక, యూంగ్లనాటక సంప్రయానుగుణముగ నాటక రచన గావించుచు విషాదాంతముగా నాటకములను రచించిరి. వీరి రచనలలో నాచార్యులవారి రచనలందుకంటె చరిత్రాత్మకము లధికము. వారి నాటకము లివి. 1. హరిశ్చంద్ర 2. పాదుకా పట్టాభిషేకము, 3. చంద్రహాస, 4. ప్రహ్లాద, 5. కీచక వధ 6. లంకాదహనము, 7. ద్రౌపదీవస్త్రాపహరణము, 8. శ్రీరామజననము, 9. మదాలస, 10. రుక్మాంగద, 11. గిరిజాకల్యాణము, 12. బభ్రువాహన, 13. సీతాకల్యాణము. ఇవి పౌరాణికములు. ఇఁక చారిత్రకములు 1. రామరాజ్యపతనము, 2. సుల్తానాచాందుబీ, 3. కాళిదాసు-భోజరాజు, 4. ప్రతాపాగ్బరీయము, 5. చంద్రగిర్యభ్యుదయము 6. సైనూరురాజ్యము, 7. శిలాదిత్య, 8. రోమనార. తర్వాత నివి సాంఘికములు 1. మూనావమానము, 2. సీమంతిని, 3. శిరోమణి, 4. యువతీవివాహము 5. మూనసికపిశాచము. వీరి నాటకములలో రామరాజ్యపతనము ప్రజారంజకమై యనేక సమాజములవారిచే నాడఁబడెను. ఇది విషాదాంతము. ఇందులో పతాణివేషమును ధరించి తాడిపత్రి రాఘవాచార్యులుగారు దమ నాట్యకౌశలమును ప్రదర్శించుచుండెడివారు. శ్రీనివాసరావుగారు దమ నాటకములలో హాస్యరసమును సముచితముగా ప్రతిపాదించినారు. బళ్లారివారి నాటకములలో ధర్మవరము గోపాలాచార్యులవారు వ్రాసిన రామదాసు నాటకము, సుభద్రాపహరణమును, శోలాచలము సుబ్రహ్మణ్యశాస్త్రిగారు రచించిన లవకుశ, కృష్ణలీలలు ననునాటకములుకూడ ప్రజారంజకములైనవి. రామదాసు నాటకములో రాఘవాచార్యులవారి రామదాస పాత్రాభినయ స్తవనీయముగ నుండెడిది. కొన్ని నాటకములు నటుల యభినయ కౌశల విశేషముచేత ప్రజారంజకములగుచున్నవి.

ఆంధ్రనాటకములలో పార్శీమట్లను విశేషముగా ప్రవేశపెట్టి ప్రజారంజనము చేసినవారు బళ్లారివారు. ఇవి క్రమముగా రాజమహేంద్ర వరమునకును తర్వాత బెజవాడ మైలవరము కడపెసీ, యేలూరు మోతే వారి కంపెనీలకే కాక యాంధ్రదేశమంతటను వ్యాపించినవి. వీనివలన నాంధ్రభాష భ్రష్టమగుటయే కాక, నాటకప్రదర్శనమున హార్మోనీ తబలా మోతలధికమై, ప్రశాంత నాటకాభినయ ప్రదర్శమునకుఁగూడ భంగము గలిగించి, జనసామాన్యములో నొక యనుచిత దుష్టాభిరుచిని మొలకెత్తించి నాటకకళకు వేరుపురుగుగా పరిణమించినది. ఇట్లనుటచే నాటకమున పాటలుండఁ గూడదని నాభావము గాదు. పద్యములుగాని పాటలుగాని మితముగానుండుట చాలమంచిది. 'అతి సర్వత్ర వర్జయేత్'. బళ్లారివారి నాటకములలో కూర్చుండిన పాట, నిలుచుండిన పాట మాదిరై పోయినది. అందులో పార్శీమట్ల ధోరణిలో తెలుఁగున పాటలను రచించుటచే, తెలుఁగు మాటలు తునకలు తునకలుగా మారి యర్థభంజకములై భాషనే పాడుచేసినవి. బళ్లారివారి నాటకములలో పాట లధికమైనట్లే, తిరుపతి వెంకటేశ్వరకవుల నాటకములలో పద్యము లధికమై మితిమీరిపోయినవి. కాన నాటకములలో పాటలు పద్యములును సందర్భోచిత్యములను పాటించి నాటకకర్తలు వాడకపోవుటచే నసమర్థులగు నటుల చేతులలోఁబడి, యవి యవక తవకలై పోవుటయే కాక, నాటకాభినయమునకు భంగకరములగుటయు, ముందు ముందు నాటకములలోఁ బద్యములు, పాటలునుండరాదనియు, నాటకప్రదర్శనమున నటులు సంగీతముతో పద్యములు పాడరాదనియెడు నిర్బంధముగూడఁ జేయవలసిన గతికి కారణమైనది. తత్ఫలితముగా నద్యతనకాలమున వచననాటకముల నాదరించుట జరుగుచున్నది. అందుచే నాటకములు నీరసములై చప్పిడిగా తయారైనవి. ఆ నాటకప్రదర్శనములుగూడ వానికిఁ దగినట్లే నిత్యము వీధిలోఁజరుగు ముచ్చట్లవలెఁ గావలసివచ్చినవి. నాటకము ప్రజాభిరుచులను దిద్దగల సామర్థ్యముగలవగుచున్నది; కాన, నాటకకర్తలు నటులుగూడ కేవలము తాత్కాలిక ప్రజారంజకత్వమే కాక, రాఁబోవు దుష్కలితఫలుల వైపుఁగూడ దృష్టినుంచుకొనవలయును.

ధార్వాడకంపెనీ వారు నెల్లూరునకుఁ బోయి నాటకములాడినట్లు గనఁబడదు. కాని బళ్లారివారు మద్రాసునకుఁ బోయి నాటకము లాడుట వలనను, నితరాంధ్రపట్టణములలో నాటకప్రదర్శన ములు ప్రబలుటవలనను నాటకాభిరుచి రేకెత్తి 1890-95 సం. మధ్యకాలమున వేదం వెంకట్రాయశాస్త్రిగారు ఆంధ్రభాషాభిమాని సమాజమను నాటకసంఘము నొకదాని నట, నెలకొల్పి నాటకముల నాడింప మొదలుపెట్టిరి. వారు 1891 సం.లో నాగానందనాటకమును, 1896వ సం.లో కాళిదాసుని శాకుంతలనాటకము నాంధ్రీకరించియు, 1897వ సం.లో ప్రతాపరుద్రీయమను స్వతంత్రనాటకమును రచించియు నాడింప మొదలుపెట్టిరి. ఆ సమాజములో కందాడై శ్రీనివాసన్‌గారను నటుఁడు బహుసమర్థతతో దుష్యంత ప్రతాపరుద్రుల వేషములను ధరించెడి వారఁట. నందగిరి హనుమంతరావుగారు శకుంతలవేషమును, బంగారయ్య గారు కణ్వవేషమును, సరస్వతి రంగస్వామిఅయ్యంగారు యుగంధరుఁడును, డా. కే. గోపాలస్వామి అయ్యంగారు విద్యానాథునిపాత్రమును బహునైపుణ్యముతో నభినయించెడివారఁట. వెంకట్రాయశాస్త్రిగారు క్రమముగా, 1919వ సం.లో మాళవికాగ్నిమిత్రమును, 1920వ సం.లో నుత్తరరామచరిత్రమును, 1921వ సం.లో రత్నావళీ విక్రమోర్వశీయ నాటకముల నాంధ్రీకరించిరి. మఱియు స్వతంత్ర నాటకములగు ఉషాపరిణయమును 1901వ సం.లోను, బొబ్బిలియుద్ధమును 1916వ సం లోను రచించిరి. శాస్త్రిగారికి ప్రతాపరుద్రీయ నాటకమునందభిమానముమెండై స్వంత పర్యవేక్షణము క్రింద ప్రదర్శనమును దయారు చేయించెడివారఁట.

నెల్లూరు

వేదం వెంకట్రాయశాస్త్రి

ఇంతవరకు నాటకకర్తలు దమ నాటకములలో గ్రాంథికేతర భాషను ప్రవేశపెట్టుకు భయపడుచుండిరి. అభిజ్ఞానశాకుంతలాంధ్రీకరణములో క. వీరేశలింగముగారు చేపలుపట్టు పల్లెవానికిఁగూడ గ్రాంథికభాషనే వాడిరి. ఇందుచే నీపల్లెవాఁడు బాలవ్యాకరణ మెక్కఁడ చదివెనురా యని యనిపించును. వెంకట్రాయశాస్త్రిగారు మాత్రము దన ప్రతాపరుద్రీయ నాటకములో తురకవారికి తురకతెనుఁగును, చాకలివేరి

గానికి చాకలీ యాసతోడి తెలుఁగును, పడవలాగు పల్లెవారికి వారి యాసతోడి తెలుఁగు పాటలను పాత్రోచితముగ తెలుఁగు భాషనువాడి నాటకమును హృదయరంజకముగా రచించిరి. దీనితోఁబాటు ప్రతాప రుద్రీయకథ యుదాత్తమై కల్పనాచమత్కారముతోఁగూడి, యుగంధరుని యుదాత్తత, పిచ్చివాని యున్మత్తత, చాకలివాని చపలతలతో పాత్ర పోషణము చక్కగ నిర్వహింపఁబడుటచే నాంధ్రనాటకములలో నిది యుత్తమస్థానము నొందినది. వీరి నాటకసమాజమువారు శాస్త్రిగారి నాటకములను దప్ప యితర నాటకములను ప్రవర్తించెడివారు గారు.

నెల్లూరిలోనే తూములూరి శివరామయ్యగారు, ముత్తరాజు సుబ్బరావుగారు మొదలైనవారి యాధ్వర్యమున నాంధ్రనభయను పేరితో మఱియొక నాటకసమాజము వెలసి బళ్లారివారి నాటకముల నాడ మొదలు పెట్టిరి. ఈ సమాజమున సుప్రసిద్ధ నటులగు నెల్లూరి నాగరాజా రావుగారు రామరాజునాటకములో పఠానువేషమును, పాదుకాపట్టాభి షేకములో దశరథుఁడు, ప్రహ్లాదలో హిరణ్యకశ్యపుఁడు, చిత్రనళీయములో నలుఁడు మొదలైన పాత్రముల నిరుపమానముగ నటించెడివారు. ఈ సమాజమునసే కె. శ్రీనివాసాచార్యులుగారు స్త్రీ పాత్రములను నైపు ణ్యముతో నిర్వహించెడివారు. నేలనూతుల రామకృష్ణయ్యగారు సారంగధరుఁడు, భరతుఁడు మొదలైన వేషములను వేసెడివారు. నాగ రాజారావుగారు నిరుపమాన నటుఁడై బళ్లారి రాఘవాచార్యులగారితో సమానముగా భావాభినయమున గ్రొత్తదారులలో నాడుచుండిరి. వీరిని గూర్చి ప్రత్యేకముగా చెప్పఁదగినది. ముత్తరాజు సుబ్బారావుగారు శ్రీకృష్ణతులాభారము మొదలైన నాటకములనుగూడ రచించిరి.

కొంతకాలమునకు కందాడై శ్రీనివాసన్‌గారు వెంకట్రాయశాస్త్రి గారి నాటకసమాజమునుండి విడివడి సుగుణవిలాసనభ యను దానిని స్థాపించి నాటకము లాడఁజొచ్చిరి. దీనిలో రాధాకృష్ణయ్యగారు కబీరు,

జి. రామచంద్రయ్యగారు స్త్రీవేషము నింక చెంచురామయ్యగా రితరవేషముల నభినయించుండిరి.

1898 వ సం.లో పూనాసాంగ్లీ కంపెనీని యనునది మఱియొకటి బలవంతరావు ఆధ్వర్యమున నాంధ్రదేశ నాటకసంచారమునకై బయలుదేరి నాటక ప్రదర్శనముల నీయసాగినది. తర్వాత 1897 ప్రాంతమున బాలీవాలా థియేటరను పార్శీకంపెని యాంధ్రదేశములో సంచారముచేసి హిందీ నాటకములను ప్రదర్శించినది. వీరు వైరువర్కు, చమ్కా-పూసల దుస్తులు, పార్శీమట్లు, తబల, హార్మోనియములను నాటకప్రదర్శనమున ప్రవేశ పెట్టిరి. వైరువర్కు అనగా నారదుఁడు స్వర్గలోకమునుండి వచ్చినట్లు చూపుట కినుపతీగెల కుయ్యాలవేసి, యూయలమీఁద నారదుని నిలువఁ బెట్టి తీగెలయాధారమున నాకాశమునుండి భూలోకమునకు వచ్చునట్లు చూపఁబడెడిది. ఆంజనేయులు సముద్రమును దాటుట కతని నడుమున కొక పట్టాను గట్టి, దాని కినుపరింగుల నమర్చి, వాని కినుపతీగెలు తగిలించి తీగెనాధారముగ లాగెడివారు. ఇట్టి విచిత్రములైన పనులను వైరువర్కు లనెడివారు. ఇవి నాటకమున విన్నయము గొల్పుచుండెను.

ఈ కాలమున రాజమహేంద్రవరములో నిమ్మగేని హనుమంత రావునాయుఁడుగారి సాయమున చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు రాజమహేంద్ర 1890 వ సం. ప్రాంతమున హిందూనాటకోజ్జీవక సమాజ వరము మును స్థాపించిరి. అప్పుడు లక్ష్మీనరసింహముగారు 1. గయోపాఖ్యానము 2. ప్రసన్నయాదవము, 3. పారిజాతాపహరణము, 4. చంద్రహాస 5. ప్రహ్లాద, 6. తిలోత్తమ, 7. ప్రచ్ఛన్నపాండవము మొదలైన స్వతంత్రనాటకములను రచించిరి. తర్వాత భాసనాటకముల నన్నింటి నాంధ్రీకరించిరి. ఈ నాటకసమాజములో నిమ్మగేని హనుమంత రావుగారు నాయకపాత్రను, టంగుటూరి ప్రకాశముగారు నాయికపాత్రను వహించెడివారు. తాళ్లూరి నరసింగరావుగారు కూడ నిందులో నటులై యుండిరి.

గుంటూరులో కొండుబొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు 1880 సం. లో స్థాపించిన విద్యార్థుల హిందూనాటకసమాజములో క్రమముగా పెద్ద పెద్ద నటులు చేరిరి. దీనితోఁబాటు షేక్ కనకరత్నము గారు మఱియొక నాటకసమాజమును స్థాపించిరి. ఇందుచే హిందూనాటక సమాజము 'ఫస్టు కంపెనీ' యనియు షేక్ కనకరత్నంగారి సమాజము 'సెకండు కంపెనీ' యని పేరు వహించెను. ఫస్టు కంపెనీలో సుప్రసిద్ధ నటులైన హరి ప్రసాదరావు, కోవెల్లి హనుమంతరావు, పత్రి గోపాలరావు, బొడ్డుపల్లి శాస్త్రులు మొదలైనవారు నటులై బళ్లారివారి చిత్రనళీయము, సారంగధర, కందుకూరివారి శాకుంతలము, వడ్డాదివారి వేణీసంహారనాటకముల సతిసమర్థతతో నాడుచుండిరి. వీరిలో హరి ప్రసాదరావుగారు సహజసైపుణ్యముతో నలుఁడు, సారంగధరుఁడు, దుష్యంతుఁడు మొదలైన పాత్రములను నిరుపమానముగ నభినయించెడివారు. వీరు రంగస్థలమున పద్యమును చక్కని సంగీతముతో, శ్రావ్యమైన కంఠస్వరముతో నెంతటి క్లిష్టపద్యమైన నర్థమగునట్లుగ రసవంతముగ పాడి సామాజికుల నానంద పెట్టెడి వారు. వీరు బళ్లారివారి పార్శ్వమట్లును గూడ గడుమనోహరముగ పాడెడివారు. ఈతని విగ్రహముగూడ రాజువేషమున కన్నివిధముల తగియుండి రక్తిగట్టించెడిది. శృంగార రసప్రధానమైన నాటకములలో రాజువేషము నీయనవలె రక్తికట్టింపఁగల సమర్థుడఁగు నటుఁడా కాలమునసే కాక తర్వాతఁగూడ నెక్కడ నాంధ్రులలో లేఁడని యందఱు సంగీకరించిరి. ఇందుచే 'ఆంధ్రనట పితామహుఁడ'ని యీయనకు బిరుదీయఁబడినది. ఈ బిరుదున కీతఁడు సర్వవిధముల తగినవాఁడే. ఈయన గుంటూరు మునసబుకోర్టులో కాపీయిస్టుగానుండి నాటకకళాసేవ చేసెడివాడు. గొప్పవిద్యావంతుఁడు గాక పోయినను నీతఁడు కళాభినివేశము విశేషముగాఁ గలవాఁడు. వీరు వేణీసంహారములో దుర్యోధనుఁడును, చంద్రహాస హరిశ్చంద్రలలో నాయకపాత్రలనుగూడ ధరించి మెప్పించెడి వాఁడు. వీరి ప్రక్కన కోవెల్లి హనుమంతరావుగారు దమయంతి, చంద్రమతి, శకుంతల మొదలైన స్త్రీ పాత్రల నభినయించెడివారఁట. ఫస్టుకంపెనీ

హరిప్రసాదరావు

వారు దమ నాటకప్రదర్శనములను గుంటూరునందే కాక బందరు, రాజమహేంద్రవరము మొదలైన పట్టణములలోఁగూడ ప్రదర్శించి పేరు గాంచిరి. 1896 వ సం. నకే వీరు దమ నాటకప్రదర్శనములలో సీనరీ, చెమికీ దుస్తులను ప్రవేశపెట్టిరి.

గుంటూరు సెకండుకంపెనీలో మల్లాది గోవిందశాస్త్రి, ఎనమండ్ర శీనయ్య, బలిజేపల్లి పెదచిన లక్ష్మీకాంతములు, గోవిందరావునాయుడు, పత్రి సీతాపతి, ఎడవల్లి సూర్యనారాయణ మొదలైనవారు నటించెడి వారు. వీరుగూడ చిత్రనళీయము, సారంగధర, వేణీసంహారనాటకము లాడుచు, తిరుపతి వేంకటకవుల పాండవవిజయోద్యోగ నాటకములను గూడ బహుసైపుణ్యముతో నాడెడివారు. ఈ సమాజములో మల్లాది గోవిందశాస్త్రిగారు సారంగధరుడును, పాండవ నాటకములలో శ్రీకృష్ణ పాత్రను ధరించి యాదర్శప్రాయముగ నభినయించెడివాఁడు. ఎనమండ్ర శీనయ్యగారు చిత్రనళీయములో నలుడుఁను, పాండవనాటకములలో కర్ణుఁడుపాత్రను బహుసామర్థ్యముతో నభినయించెడివారు. గోవిందరావు నాయుడు భీమునిపాత్రయు, బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు దన హరిశ్చంద్రనాటకములో నక్షత్రకపాత్రను ధరించి బాగుగ నొప్పించెడివారట. అప్పటికి ఎడవల్లి సూర్యనారాయణ చిన్నవాఁడై చిన్నచిన్న పాత్రములను ధరించుండెను. ఈ విధముగ రెండవదశలో నాటకప్రదర్శనమున గుంటూరును, నాటకరచనమున బళ్లారియు ప్రాధాన్యము వహించినవి. తిరుపతి వేంకటేశ్వరకవుల పాండవోద్యోగవిజయములను మొట్టమొదట ప్రదర్శింప మొదలుపెట్టినది గుంటూరు సెకండుకంపెనీవారనియే తోఁచుచున్నది.

1896 వ సం.మున గుంటూరు ఫస్టుకంపెనీ బందరుకు వచ్చి వడ్డాది వారి వేణీసంహారనాటకమును, వీరేశలింగముగారి శాకుంతలమును, కృష్ణా మాచారులవారి సారంగధర చిత్రనళీయనాటకములను బందరు ప్రదర్శించి బందరువారికి పద్యము, పార్శీమట్లు పాడు విధానముతో నూతనాభినయరీతుల నలవడఁజేసిరి. రాజమహేంద్రవరము

నుండి దినవహీ కృష్ణమూర్తి యనునతఁడు బందరుకు వచ్చి గొడుగుపేట కంపెనీయగు ఛత్రపూర్ జగన్మోహన్ థియేటరువారికి వేణీసంహార నాటకప్రదర్శన విధానమును నేర్పెను. బందరులో ప్రాఁత నాటకకంపెనీలే కాక, రాయల్ థియేటరు, బాలభరత సంఘము మొదలైనవి బయలు దేరినవి. తిరుపతి వెంకటేశ్వరకవులు పాండవవిజయ నాటకమును వ్రాసిరి. ఈ కాలములో బుట్టయ్యపేట కంపెనీవారుగూడ చిత్ర నళీయము, శాకుంతలాది నాటకములాడుచుండిరి. ఈ సమాజమున వెంపటి వెంకటేశ్వరులుగారు నలవేషమును, జోస్యుల శేషయ్యగారు దమయంతీ మొదలైన స్త్రీపాత్ర ధారణమును జేసి కడు సామర్థ్యముతో నటించెడివారు. ఇందు వంగల ఆంజనేయులు, లింగమూర్తిగార్లుగూడ నలుఁడు మొదలైన రాజపాత్రలను గొప్ప చాతుర్యముతో రంగస్థలమున నొప్పించెడివారు. వీరితోఁబాటు సుసర్ల రామచంద్రరావుగారు స్త్రీ పాత్రను ధరించెడివారు. గుంటూరు, బళ్లారి, నెల్లూరు నాటకసమాజముల వారాడు నాటకముల నన్నింటిని బందరు నేషనల్ థియేటరువారు ప్రదర్శించుచు నీయూరినసమాజములలో నిది పుగోగామియై యున్నది. వీరికి స్వంతముగా నొక నాటకప్రదర్శనశాలగూడ కలదు.

కాకినాడ

కాకినాడలో సంగీతం వెంకట్రావుగారు నాటకకళను పోషించుటకుఁ బూనికొనినారు. వీరు చాలా పరపతియు నార్థిక స్థోమతయు నున్న వారు. వీరికి దినవహీ హనుమంతరావుగారు సాయముగ నుండిరి. వీరి నాటకసమాజములో వెదురుమూడి శేషగిరిరావుగారు ప్రధాన పురుషపాత్ర వహించి పేరు గణించిపెట్టినారు. వీరు తెలుగులోనే కాక హిందీభాషలోఁగూడ నాటకములాడెడివారఁట. హిందీలో వీష్ణు నారాయణరావు, శివాజీ నాటకములను ప్రదర్శించెడి వారు. శేషగిరిరావుగారు కేవలము సమర్థులైన నటుఁడే కాక, కవియుఁ గూడనై యనేక నాటకములను నాంధ్ర హిందీ భాషలలో వ్రాసి, వాని నాడెడివారఁట. వీరు హిందీలో శివాజీ, వీష్ణునారాయణరావువఱ నాటకములను, తెలుఁగులో సుభద్రాపరిణయము, కన్యకావిజయము, నుద్యోధన ఘోషయాత్ర యను రూపకములను రచించిరఁట. వీరు పై

నాటకములనే కాక, కాళ్లకూరి సాంబశివరావుగారి రంగరాయకదన సమవకారమను బొబ్బిలి నాటకమును, వీరేశలింగముగారి శాకుంతలాది నాటకములను, నడ్డాదివారి వేణీసంహారమును, సుసర్ల యనంతరావుగారి పాండవాజ్ఞాతవాస నాటకములనుగూడ నాడెడివారఁట. వీరితోపాటు నటులలో వల్లూరి జగన్నాథరావుగారు, ముప్పిడి జగ్గరాజుగారు గలరు.

ముప్పిడి జగ్గరాజు

జగ్గరాజుగారి స్త్రీ పాత్రా విశేషము నిరుపమానము. వీరు తర్వాత విశాఖపట్నములోని ఆంధ్రా ఎమెచ్యూర్సు నాటకసమాజములో పార్వీ నారాయణరావుగారి ప్రక్కను, రాజమహేంద్రవరములో మానేపల్లి కంపెనీయను నేషనల్ థియేటరులో నంబడపూడి కోటయ్యగారి ప్రక్కను, స్త్రీపాత్రలగు దమయంతీ, చంద్రమతి మొదలైన పతివ్రతపాత్రలను ధరించి యావదాంధ్రదేశమునకు కీర్తి దెచ్చినారు. వీరి స్త్రీ పాత్రలో లావణ్యము, నాగరికత, పాతివ్రత్య లక్షణములు నొప్పి, చక్కని పాట, యభినయములతో రంగస్థలమునకు వన్నె పెట్టినారు. మహారాణి లక్షణములను వీరు చక్కగ ప్రదర్శింపఁ గలిగెడివారు. రంగస్థలమున నున్నంతవఱకు వీరు పురుషులని సామాజికు లెవ్వరును నెంతమాత్రముఁ దలంచెడివారు గారు. అట్లు విగళితవేద్యాంతరత్వమును గల్గింపఁగల్గిన స్త్రీ పాత్రధారణ మపూర్వము. ప్రస్తుత కాలములో స్త్రీలు స్త్రీ పాత్రను ధరించి చేయు నభినయములోఁగూడ జగ్గరాజుగారి స్త్రీ పాత్రాభినయమందలి యౌచిత్యముగాని, స్వాభావికతగాని, హృదయరంజకత్వముగాని యేమాత్రము లేకపోవుటయే కాక, వారి ననుకరింప నెంచుటకుఁగూడ సాధ్యముగా నట్లున్నది.

1902వ సం.లో సాంస్కీ హిందూ నాటకసమాజమును వీరితో నొకటి పునహానుండి వచ్చి నర్సాపురములో హిందీ నాటకములాడినది.

నర్సాపురము

దీనితోనీ యూరిలోఁగూడ నాటకప్రదర్శనాభిలాష గలిగినది. బుద్ధిరాజు బ్రహ్మానందము, బొమ్మకంటి కృష్ణమూర్తి మొదలైనవారు 'ఆర్యానంద హిందూ నాటకసమాజము'ను స్థాపించి పునహావారి పాకలోనే హిందీనాటకముల నాడినారు. తర్వాత బందరు నేషనల్ థియేటరుకుఁ జెందిన మొగిలిగిద్దల రామానుజరావుగారి నాటక

సమాజమువారికి నాట్యశిక్ష నిచ్చినారు. పిమ్మట కృష్ణమూర్తిగారు నాయకవేషము వేయుచు వీరు శాకుంతల, హరిశ్చంద్ర, వేణీసంహారము మొదలైన తెలుఁగు నాటకాలనుగూడ సమర్థతతో ప్రదర్శించెడివారు.

1885 - 90ప్రాంతములలో వామనభట్ట జోషి యనునతఁడు పూనా నుండి వచ్చి యేలూరులో హిందీనాటకముల నాడినాఁడు. కంపెనీవారిలో గొన్ని యవాంతర కలహాముల కారణముచే వామన భట్టు తనవారినుండి చీలిపోయి కొందఱి తెలుఁగువారిని కలుపుకొని నాటకములాడింప ప్రారంభించినాఁడు.

ఏలూరు

1900 సం.లో 'విక్టోరియా మెమోరియల్ థియేట్రికల్ కంపెనీ' యను పేరితో నర్సారావుపేటలో నొక నాటకసమాజము నెలకొల్పఁబడి తర్వాత రిజిస్టరీకూడ చేసికొనఁబడినది. బందరు నేషనల్ థియేటరుకు చెందిన వంగల యాంజనేయులుగారి సమాజములో ప్రధాన పురుషపాత్రను ధరించెడివారు. వీరు స్ఫురద్రూపులు. మనోహరముగా పాడి యభినయించెడివారు. వీరు బొబ్బిలి నాటకములలో వెంగళరావుపాత్రను గొప్పగా నభినయించెడిడివారు. ఈ కంపెనీలోనే తర్వాత బెల్లకొండ సుబ్బారావుగారు చేరి కృష్ణతులాభారము, పాండవోద్యోగ విజయములలో శ్రీకృష్ణ పాత్రను ధరించెడివారు. వీరు విగ్రహపుష్టిలేక నీరసముగా నున్నను పద్యములనేకము హాయిగా చదివెడివారు.

నర్సారావు పేట

ఈ బెజవాడలో కాశీనాథుని వీరమల్లయ్యగారు కవులై లవకుశాది నాటకములను వ్రాసి వానినభినయించుటకు 'హిందూ థియేటర'ను దానిని స్థాపించి హరిశ్చంద్ర, బొబ్బిలి, తారాశశాంకవిజయము మొదలైన నాటకాల నాడెడివారు. ఈ నాటకసమాజములో కారుపర్తి నాగలింగం, సుబ్బయనాయుఁడుగారలుండి సముచిత రీతిగా నాటకములు ప్రదర్శించెడివారు. సుబ్బయనాయుఁడుగారు హరిశ్చంద్రవేషమునకు మంచి పేరు సంపాదించిరి. ఈ కాలములో దాసు శ్రీరాములుగారు 1898వ సం.లో శాకుంతల నచ్చ తెలుఁగులో నాంధ్రీకరించి, తర్వాత మాళవికాగ్నిమిత్రము, నుత్తరరామచరిత, మహావీరచరిత,

బెజవాడ

మాలతీమాధవము, రత్నావళి, ముద్రారాక్షసము, జానకీపరిణయ నాటకములనుగూడ నాంధ్రీకరించినారు.

గురజాడ యప్పారావుగారు 1897 వ సం.లో కన్యాశుల్కనాటక మును చిన్నదిగా వ్రాసి తర్వాత 1909 వ సం.లో పెంపకము చేసి ప్రచురించినారు. ఇది చక్కని సాంఘిక వచననాటకము. విశాఖపట్టణం దీనిని నాటకమనిచెప్పుటకు వీలులేదుగాని ప్రహసనసంపుటి యని చెప్పవలెను. ఇందు వృద్ధవివాహాములు, బాల్య స్త్రీ వివాహాములు, కన్యాశుల్కములు మొదలైన సాంఘిక దురాచారములు ఖండింపబడి నవి. ఇందలి పాత్రలగు లుబ్ధావధానులు, అగ్నిహోత్రావధానులు, మొదలైన వారా కాలపు సాంఘికవ్యక్తులు. దీనియందలి భాష యింగ్లీషు తెలుఁగు మిశ్రమై కొంత, శ్రోత్రియుల తూర్పుయాసతో గొంతయు నుండి హాస్యరసజనముగా నున్నది. ఇందు పాత్రోన్మీలనము బహు స్వాభావికముగ చేయఁబడినది. గిరీశము నంటి గడుగ్గాయి, కొంత యతిశయోక్తిగనున్నను నాటకము ప్రజారంజకముగా నుండినది. మహారీకాల ప్రాంతమునసే యీ ధోరణిలోనే ఆచంట సాంఖ్యాయనశర్మగారు 1895 వ సం.లో 'మనోరమ' యను నాటకమును, 1897 వ సం.లో వల్లూరి బాపిరాజుగారు 'సాగరిక' యను నాటకమును వ్రాసిరి. బాపి రాజుగారు సుగుణమణియను నాటకమునుగూడ రచించిరి. సాంఘికవిషయ ములను గూర్చి కందుకూరి వీరేశలింగముగా రనేక ప్రహసనములు వ్రాసి రనుట యందఱకు విశదమే. రెంటాల నుబ్బారావుగారు వరశుల్కమను నాటకమును వ్రాసిరి. ఇవి పానుగంటి లక్ష్మీనరసింహాగారి రాఁబోవు సాంఘికనాటకములకు దారితీసినవి. ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణగారు రసపుత్ర విజయమను చారిత్రాత్మక నాటకమును రచించినాఁడు.

